

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
గురువారం 3 ఆగస్టు 2017



16



ఈ ఎస్సారెస్పీ కాలువల మరమ్మతుల అనంతరం పాలేరు, మధిర నియోజకవర్గాల్లోని భూములకు గోదావరి జలాలను అందించనున్నారు...

పాలేరు, మధిరకు
ఎస్సారెస్పీ నీరు

- 75,262ఎకరాలకు అందించేలా సర్కారు కసరత్తు
- మంత్రి తుమ్మల కృషితో గోదావరి గలగలలు
- 2018మార్చి నాటికి శ్రీరాంసాగర్ కాల్వల రెండోదశ పనుల పూర్తికి ఆదేశాలు
- అన్నదాతల్లో చిగురిస్తున్న ఆశలు

ఎస్సారెస్పీ రెండోదశ పనులను పూర్తి చేసి... వచ్చే ఏడాది మార్చి నాటికి జిల్లాలోని పాలేరు, మధిర నియోజకవర్గాలకు గోదావరి జలాలను అందించి.. సుమారు 75,262ఎకరాలు సస్యశ్యామలం చేసేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావుతో పాటు రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టి సారించారు.

- ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఖమ్మం

7

భద్రాద్రిలో పవిత్రోత్సవాలకు
అంకురార్పణ



రామాలయంలో తీర్థ బిందెను తీసుకొస్తున్న దృశ్యం

16

జమలాపురంలోనూ ప్రారంభం



అధికారులు గుర్తించిన నకిలీ పైళ్లలో కొన్ని

సత్తుపల్లి బ్యాంకుల్లో బయటపడిన అక్రమ రుణాల వ్యవహారాన్ని నిశితంగా గమనిస్తున్న ప్రభుత్వం.. అక్రమార్కులపై కఠినంగా వ్యవహరించేందుకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. సంచలనం రేపిన ఈ 'రుణమాయ' ఉదంతంలో ప్రధాననిందితులపై పీడీ యాక్టు నమోదు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు అధికారులకు అంతర్గత ఆదేశాలు కూడా వెలువడ్డాయన్న ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఈ కేసు దర్యాప్తునకు నియమించిన ప్రత్యేక బృందాలు సత్తుపల్లి పరిధిలోని పలు బ్యాంకుల శాఖలను జల్లెడ పడుతున్నాయి. ఈ క్రమంలో అధికారులే విస్తుపోయేలా అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. బుధవారం మూడు బ్యాంకుల్లో జరిపిన తనిఖీల్లో సుమారు 757 నకిలీపుస్తకాలు లభ్యమవడం తీవ్ర చర్చనీయాంశమైంది.

- సత్తుపల్లి/సత్తుపల్లి రూరల్

6

రుణ అక్రమార్కులపై
ఉక్కుపాదం!




బ్యాంకులో తనిఖీ చేస్తున్న సీఐ అంజనేయులు, సత్తుపల్లి తహసీల్దార్ పుల్లయ్య

- కఠినంగా వ్యవహరించాలంటూ ప్రభుత్వ ఆదేశం
- ప్రధాన నిందితులపై పీడీ యాక్టుకు నిర్ణయం?
- అక్రమార్కుల్లో భయం పుట్టేలా తదుపరి చర్యలు
- బ్యాంకుల్లో కొనసాగుతున్న తనిఖీలు...
- వెలుగులోకి మరిన్ని అక్రమాలు...
- మూడు బ్యాంకుల్లో 757 నకిలీ పాస్‌పుస్తకాల గుర్తింపు

పరుగో పరుగు..

- రుణాలు చెల్లించేందుకు అక్రమార్కుల ప్రయత్నాలు...
- ఇప్పటికే 100 మందికిపైగా చెల్లింపు...
- డాక్యుమెంట్లు తీసుకెళ్లిన రుణగ్రహీతలు...
- రుణం చెల్లించినా ఇవ్వొద్దంటూ పోలీసుల నోటీసులు

6



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

వెబ్‌ల్యాండ్ ఆధారంగా
రుణాలివ్వాలి

బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ లోకేష్‌కుమార్

11

ఐసీడీఎస్‌లో
'ఆన్‌లైన్' లొల్లి..

- పని తప్పించుకుంటున్న కొందరు అధికారులు
- భారాన్ని అంగన్‌వాడీలపై వేస్తున్న వైనం
- వచ్చిన నిధులనూ మింగేస్తున్నారని ఆరోపణలు
- అదనపు బాధ్యతలతో కార్యకర్తల విలవిల
- కేంద్రాల నిర్వహణపై ప్రభావం
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం



ఇప్పటికే ఎన్నో ఆరోపణలతో సతమతమవుతున్న ఐసీడీఎస్‌లో 'ఆన్‌లైన్' లొల్లి మొదలైంది. కొందరు అధికారులు తాము చేయాల్సిన పనులను.. క్షేత్రస్థాయి సిబ్బందితో చేయిస్తూ.. వారిపై పనిభారాన్ని పెంచుతున్నారని.. పైగా వచ్చిన నిధులను స్వాహా చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో అదనపు బాధ్యతలతో 'కార్యకర్తలు' సతమతమవడంతో పాటు.. సమయమంతా 'ఆన్‌లైన్'కే సరిపోతోందని.. ఫలితంగా ఆ ప్రభావం కేంద్రాల నిర్వహణపై పడుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

- ఖమ్మం కమాన్‌బజార్

11

ఆమె.. ఆరోగ్యం ప్రధానం



- కుటుంబ, ఉద్యోగ బాధ్యతల్లో అలసిపోతున్న మగువలు
- అవగాహన రాహిత్యమే రుగ్మతలకు కారణం

ఏ కుటుంబానికైనా మహిళా మార్గదర్శి. నిరంతర శ్రమతో ఇంటిని తీర్చిదిద్దే ఆమె ఆరోగ్యంగా ఉంటేనే ఇంటిల్లిపాది సుఖసంతోషాలతో ఉంటారు. ఆమెకు అనారోగ్యం సంభవిస్తే ఆ కుటుంబానికి కష్టాలే. అందరికి పోషణ గురించి ఆలోచించే మహిళలు తమ ఆరోగ్యం గురించి శ్రద్ధ చూపించరు. ఫలితంగా ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలు వారిని చుట్టుముడతాయి. పౌష్టికాహారం లోపం నుంచి బ్రెస్ట్ కేన్సర్ వరకు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారు.

- ఖమ్మం బైపాస్‌రోడ్డు

నిత్యం ఇంటి పనులు, కుటుంబపోషణలో తలమునకలవుతూ పిల్లలను స్కూలుకు పంపడం, భర్తకు అన్ని పనులు చేసి మహిళలు అలిసిపోతుంటారు. సరైన అవగాహన లేకపోవడం, నిర్లక్ష్యాన్ని వహిస్తుండటం, ఆర్థికపరమైన కారణాల వల్ల నేటి మహిళల్లో ఆరోగ్యపరమైన సమస్యలెన్నో తలెత్తుతున్నాయి. వాటిని ఎలా అధిగమించాలో తెలియక అనారోగ్యాల పాలవుతున్నారు. మహిళలు పుట్టింది మొదలు వృద్ధాప్యం వరకు ఎదురవుతున్న సమస్యలు ఎన్నో రకాలున్నాయి. వాటిలో గ్రాస్టిక్ ట్రబుల్, కడుపులో నొప్పి, మంట, అధిక బరువు, ఊబకాయం, మెటిమలు, గర్భాశయ ముఖద్వారా కేన్సర్ వంటి సమస్యలు ఎదురవుతుంటాయి.

కాల్షియం లేమితో కీళ్ల నొప్పులు

మహిళలల్లో 40 సంవత్సరాలు దాటితే కాల్షియం లేమి ఏర్పాడుతుంది. అధికంగా కాల్షియం లభించే ఆహారం తీసుకోవాల్సి ఉంటుంది. కుటుంబ పోషణ, ఉద్యోగ బాధ్యతల్లో బిజీగా గడిపే మహిళలు తమ ఆరోగ్యం పట్ల అంతగా ఆసక్తి చూపరు. ఏమవుతుందిలే అని నిర్లిప్తంగా ఉంటారు. దీంతో కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పు వెంటాడుతుంటాయి.

ముఖంపై రోమాలు రావడం

చాలా మంది మగువలు వారి ముఖం మీద రోమాలు అతిగా పెరగడం ద్వారా ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ సమస్య ప్రధాన హర్మోన్ల పెచ్చుతగ్గుల వల్ల వస్తుంది. వంశపార పర్యంగా ఈ సమస్య రావచ్చు.

ఇవి తింటే ఆరోగ్యమే

మహిళల్లో వచ్చే చాలా ఆరోగ్య సమస్యలకు సరైన ఆహారం ద్వారా చెక్ పెట్టవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. పసుపు, ఎరుపు రంగుల్లో ఉండే పండ్లు, కూరగాయాల్లో కేరోట్ పుష్కలంగా ఉండటం, ప్రతి ఒక్క మహిళ వీటిని ప్రతిరోజు తప్పనిసరిగా తీసుకోవా లి. వీటిని తీసుకుంటే రమ్ము, గర్భాయ కేన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. విటమిన్ బీ క్యాలిఫ్లవర్ ద్వారా తగినంత లభిస్తుంది. దీని వల్ల కాల్షియం కూడా లభిస్తుంది. గుడ్లు, చేపలు, మాంసాహారం ఆయా సీజన్లకు అనుగుణంగా మహిళలు అధికంగా తీసుకోవడం చాలా అవసరం.

ప్రశాంతంగా ఉండటం, పౌష్టికాహారం తీసుకోవడం, వ్యాకులతలకు దూరంగా ఉండడంతో హార్మోన్లను సాధారణ స్థితికి తీసుకురావచ్చని వైద్యులంటున్నారు.

మూత్రాశయ కండరాల సమస్య

ఒక వయస్సు దాటాక మహిళల్లో మూత్రాశయ కండరాల్లో సమస్య ఏర్పడుతుంది. దీని వల్ల మూత్రాశయం నియంత్రణ కోల్పోతుంది. దీని గురించి వారు చాలా ఇబ్బందికి గురవుతారు. దాదాపు 73 శాతం స్త్రీలలో సంభవిస్తుందని ఒక వైద్య సర్వేలో తేలింది.

హార్మోన్ల హెచ్చు తగ్గులు..

ఆరోగ్యపరమైన అంశాల్లో సరైన అవగాహన లేకపోవడంతో చాలా మంది మహిళలు వైద్యాన్ని ఆశ్రయించడం లేదు. యుక్త వయస్సు, గర్భధారణ, మోనోపాజ్, హార్మోన్ స్థాయిల్లో మార్పులతో పలు సమస్యలు వచ్చే అవకాశముంది.

గర్భాశయ సమస్యలు..

మహిళలు ప్రసవానికి ముందు, ప్రసవం తర్వాత పలు ఇన్ఫెక్షన్లతో వ్యాధుల బారిన పడుతున్నారు. ముత్యాల గర్భం, బలహీన గర్భాశయ ముఖ ద్వార నాళాలు, గర్భసంచి వాపు తదితర రుగ్మతలు వారిని వెంటాడుతున్నాయి.

లక్ష్యంతో పేదరికాన్ని జయించా..

పెండెం వెంకటరామయ్య, ఎంఈవో, కొత్తగూడెం



ఇంటర్వ్యూ Interview

బుడ్డిదీపాల వెలుగులో చదివిన పాఠాలు బాధ్యతను వెన్నుతట్టాయి. పేదరికం ఆనవాళ్లున్నా ఆత్మవిశ్వాసం ధైర్యాన్నిచ్చింది. అన్ని సంపదలకన్నా అక్షర ఖజానే మిన్నగా భావించారు పెండెం వెంకటరామయ్య. ఆయన ప్రస్తుతం కొత్తగూడెం మండల విద్యా శాఖ అధికారిగా బాధ్యతల్లో ఉన్నారు. 'ఆంధ్రజ్యోతి' పలుకరింపుతో ఆత్మీయంగా మాట్లాడారు. ఆముచ్చట ఆయన మాటల్లోనే..

- కొత్తగూడెం టౌన్

పెద్దచదువుకు అడ్డంకాని పేదరికం

పేదరికంలో ఉన్న పెద్ద కుటుంబం మాది. నాన్న గోవిందరావు, అమ్మ కమలమ్మలతోపాటు ఎనిమిది మంది సంతానం మాది. పేదరంలో ఉన్నా చదువంటే ఇష్టం. సొంత ఊరిలో పదో తరగతి వరకు చదివి.. డిగ్రీ పూర్తి చేశా. అన్నామలై వర్సిటీలో ఎంఈడీ, కాంప్రోఇన్సివ్ కాలేజీ ఆఫ్ ఎడ్యూకేషన్ రాజమండ్రిలో బీఈడీ. మద్రాస్ వర్సిటీలో ఎమ్మెస్సీ సైకాలజీ చదివా. 1982లో ఉపాధ్యాయ ఉద్యోగంలో చేరా.

కష్టమైనా ఇష్టంగా చదివాను..

కిష్టారం నుంచి సత్తుపల్లి కళాశాలకు రోజు రానుపోను 12కిలోమీటర్లు సైకిల్‌పై వెళ్లేవాడిని. రాత్రి సమయాల్లో విద్యుత్ లేకపోవడంతో బుడ్డిదీపాల వెలుగులో చ దివా. చదువు భారమైనప్పటికి బాధ్యతగా చదువుకుని పట్టభద్రుడిని అయ్యాను. ఇష్టంగా భావిస్తే కష్టమైన ఏ పని అయిన చిన్నదిగా ఉంటుందని నా నమ్మకం.

గురువులే ఆదర్శం అయ్యారు..

ఆనాడు బడిపంతులంటే ఎంతో భయంతోపాటు భక్తి ఉండేది. వారి ప్రోత్సాహంతో నేడు కీలకమైన ఉద్యోగంలో ఉన్నా. ప్రాథమికస్థాయిలో కిష్టారం పాఠశాల గురువు వెంకటరెడ్డి ఎంతో ప్రోత్సహించారు. నాన్న బడికి పంపకుంటే గురువు వెంకటరెడ్డి నాన్నను ఒప్పించి రెండు నెలలపాటు తన ఇంటివద్దనే ఉంచుకుని చదివంచారు.

సంతృప్తినిస్తున్న ఉపాధ్యాయ వృత్తి

ఉద్యోగంలో ఎప్పటికప్పుడు బాధ్యతను గుర్తుచేసుకోవాలి. వృత్తిలో నిబద్ధతతోపాటు అందరితో సమన్వయంగా వ్యవహరించాలి. బాధ్యతగా ఉద్యోగం చేసినప్పుడే గుర్తింపు లభిస్తుంది. చేస్తున్న ఉద్యోగానికి అర్థాన్ని ఇచ్చేలా పని చేయాలి. 10మందికి ఉపయోగపడితే రేపటి తరానికి భావిభారత పౌరుల్ని అందించగలుగుతాం.

మరణశాసనం.. వీలునామా



ఖమ్మం కలెక్టరేట్: జీవనగమనంలో వ్యక్తులు అలుపెరగ శ్రమించి ఆస్తిపాస్తులు సంపాదిస్తారు. అయితే అతని మరణానంతరం వారసుల మధ్య పంపకాల విషయంలో పలుచోట్ల వివాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇక జీవితకాలంలోనే ఆస్తిపంపకాలు జరిపితే బతికుండగానే నరకాన్ని చూచినవారూ మనకు అక్కడక్కడా కనిపిస్తుంటారు. ఇటువంటి వాటికి తావులేకుండా ఒక వ్యక్తి తాను సంపాదించిన ఆస్థిని తన మరణానంతరం అనుకున్న విధంగా పంపకం జరపాలన్న శాసనమే వీలునామా

ఏ ఆస్తులపై వీలునామా రాయెచ్చు

ప్రతీ వ్యక్తీ తన జీవితకాలంలో స్వార్జితంగా సంపాదించింది, తనకు వివాదరహితంగా సంక్రమించిన ఆస్థిని వీలునామా రాయెచ్చు

ఎవరు అర్హులు?

మైనరు కానివారు, స్థిరచిత్తం గలవారు మానసిక రుగ్మతలు లేనివారు తాను చేస్తున్న పని పర్యవసానం తెలిసున్న వారు వీలునామా రాయెచ్చు.

ఎలా రాస్తారు?

వీలునామా లిఖితపూర్వకంగా ఉండాలి. అది రాసిన వారి సంతకం/వేలిముద్ర సాక్షుల సంతకాలు/వేలిముద్రలు ఉండాలి. సాదా కాగితంపై రాసినది కూడా చెల్లుబాటు అవుతుంది. వీలునామా రిజిస్టర్ చేయించాలన్న నిబంధన ఏమీ లేదు

ఎప్పుడు చెల్లుబాటు కాదు?

వీలునామా వ్యక్తి ఇష్టానికి వ్యతిరేఖంగా చేయించినా మోసం, వంచన పద్ధతులు అవలంభించినా ఒత్తిడి చేసి రాయించినా , రాసే సంతకం చేయించినా చెల్లుబాటు కాదు.

వీలునామాలోని అంశాలు

తనకు తెలిసిన బాషలోనే చేయించాలి. ఆస్థి వివరాలు ఏదీ ఎవరికి చెందాలో స్పష్టంగా పేర్కొనాలి. అనుభశించే హక్కు ఇస్తున్నామో సర్వాధికారాలు కలుగచేస్తున్నామో తెలపాలి.

రద్దు , మార్పిడి హక్కు

వీలునామా రాసిన వ్యక్తి దానిని తన జీవితకాలంలో రద్దుపరుచుకోవచ్చు. లేదా మార్పులు చేసుకోవచ్చు. రద్దు చేసి కొత్తవీలునామా రాయిస్తే పాతది రద్దు అయిన విషయం అందులో పేర్కొనాలి. వీలునామాపై కూడా వారసులపై కూడా వారసులు న్యాయస్థానాలకు వెళ్లడం మనం చూస్తూంటాం. స్పష్టమైన మనోభావాన్ని కచ్చితమైన బాషలో నిపుణులైన లేఖరితో రాయించిన వీలునామాలు న్యాయస్థానంలో వీగిపోవు.

లీన్ హక్కు నిర్వర్తించే ఉద్యోగంపైనే ఉంటుంది



బోనకల్: ఎఫ్ఆర్-14(9) ప్రకారం ఉద్యోగికి లీన్(డిప్యుటేషన్‌పై వెళ్లినా శాశ్వత ఉద్యోగంపై ఉండే హక్కు) హక్కు తాను నిర్వహించే ఉద్యోగంపైనే ఉంటుంది. కాని పనిచేసే స్థానంపై ఉండదు. లీన్ సస్పెన్షన్ అమలులో ఉన్న కాలంలో ఆ పోస్టులోని ప్రయోజనాలు లభించవు. ఉద్యోగి రాత పూర్వకంగా కోరితే మాత్రమే తన లీన్ టర్మినేట్ చేయొచ్చు. ప్రభుత్వ ఉద్యోగి ఆ ఉద్యోగంపై ధారణాధికారంతో క్రమశిక్షణ చర్యల పర్యవసానంగా ఉద్యోగం నుంచి తొలగింపు, బర్తరఫ్, నిర్భంద పదవీ విరమణ వంటి శిక్షలు విధించినపుడు తప్ప ప్రభుత్వ ఉద్యోగులు పదవీ విరమణ వయస్సు చేరే వరకు ఆ ఉద్యోగంలో కొనసాగే హక్కు ఉంటుంది. ఈ హక్కునే ఎఫ్ఆర్-9(13)లో లీన్‌గా నిర్వచించారు. లీవుకు సంబంధించిన విషయాలను కూలంకశంగా ఎఫ్ఆర్-13,14ఏ, 14బీ, ప్రభుత్వ ఉత్తర్వు నెం.144ఎఫ్ తేదీ. 19-05-2009 ద్వారా వివరంచారు. మాతృ శాఖకు తిరిగి వెళ్లడానికి కల్పించిన గడువు లీన్ రద్దు అయ్యేంత వరకు ఉద్యోగి తనకు ఖాయమయిన ఉద్యోగంలో కొనసాగుతాడు. సస్పెన్షన్ కాలంలో కూడా లీన్ కలిగి ఉంటాడు. జీవో ఎంఎస్.నెం.12 తేదీ. 7-02-1995 ప్రకారం శాశ్వత పదవి కలిగి నియామక కాలపరిమితి గల పదవికి నియమించినపుడు లీన్ కలిగిఉంటారు.

పరోపకారమే పరమధర్మం



కొత్తగూడెం అర్బన్: ఎవర్నీ బాధించకుం డా ఆపదల్లో ఉన్న వారిని, రోగాలతో బాధపడే వారిని అసహాయులను ఆదుకోవడం కన్నాగొప్ప ధర్మం మరోకటి లేదు. వెనుకటికి ఒక రోజు పరమధార్మికుణ్ని కనిపెట్టమని తన ముగ్గురు కొడుకులకు పోటీ పెట్టాడొక తండ్రి. అలా పట్టుకొచ్చిన వాడికి తన రాజ్యాన్ని ఇస్తానని ప్రకటించా డు. పెద్ద కొడుకు ప్రయత్నించి ఒక చెట్టును పట్టు కొచ్చాడు. ఆయన పెద్దఎత్తున దానాలు చేశాడని, గుడులు, గోపురాలు, సత్రాలు కట్టించాడని, చలివేంద్రాలు పెట్టించాడని చెప్పాడు. మంచి పనులు కొనసాగిం చండంటూ రాజు ఆయనను సన్మానించి పంపించేశాడు. రెండో కొడుకు ఒక బ్రాహ్మణుడిని పట్టుకొచ్చాడు. నోము లు, వ్రతాలు చేయడం, తీర్థయాత్రలు తిరగడం, పురాణాలు చదువుకోవడం, ఎవరికి అపకారం చేయ కుండా ఉండటం వంటి పనులు చేస్తున్నాడని చెప్పాడు. రాజు ఆయనను కూడా యధోచితంగ సన్మానించి పంపించేశాడు. మూడో కొడుకు ఒక బక్కచిక్కిన రైతును పట్టుకొచ్చాడు. చదువు సంధ్యాలేని ఆ రైతు ఎవరైనా జబ్బు వస్తే చికిత్స చేస్తుంటాడని, ఎవరైన అడిగితే లేదనకుండ పట్టెడన్నం పెడతాడని చెప్పాడు. రాజు రైతు చేస్తున్న పనికి ఎంతగానో సంతోషించి సన్మానించాడు.

కల్యాణలక్ష్మితో పేదలకు బాసట

194మంది లబ్ధిదారులకు రూ.1.08 కోట్లు ..

చెక్కుల పంపిణీలో ఖమ్మం ఎమ్మెల్యే అజయ్




లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే పువ్వాడ

ఖమ్మం టౌన్: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పేదల బాసట లభిస్తోందని.. ఆడపిల్లల వివాహం కోసం చేసే ఆర్థికసాయాన్ని రూ.51వేల నుంచి రూ.75,116కు పెంచి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద కుటుంబాల భారాన్ని పంచుకుంటున్నారని ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాల కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే అజయ్‌కుమార్, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మేయర్ పాపాలాల్‌తో కలిసి తన క్యాంపు కార్యాలయంలో బుధవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు 144 మంది, షాదీముబారక్ లబ్ధిదారులు 50మంది.. మొత్తం 194మందికి రూ.1.08 కోట్లు విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టీఆర్ఎస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమన్నారు. పేదింటి ఆడపిల్లల వివాహానికి ప్రభుత్వం తరఫున ఆర్థికసాయం చేస్తున్న సీఎం కేసీఆర్.. మాటనిలబెట్టుకోవడమే కాకుండా ఆర్థికసాయానికి కూడా రూ.51వేలనుంచి రూ.75,116కు పెంచారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బత్తుల మురళీప్రసాద్, అర్బన్ తహసీల్దార్ జి.శ్రీలత, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు

మినీ లోకం



ద్విచక్రవాహనం ఢీకొని.. జిల్లా యువకుడి మృతి



శ్రీహర్ష

కూకట్‌పల్లి: అతివేగంగా వచ్చిన ద్విచక్రవాహనం మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టగా ఓ యువకుడు కూకట్‌పల్లిలో మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఈ ఘటన కూకట్‌పల్లిలో జరిగింది. ఖమ్మం జిల్లా పెనుబల్లి గ్రామానికి చెందిన డి.శ్రీహర్ష(30) కేపీహెచ్‌బీకాలనీ మూడో రోడ్డులో హాస్టల్‌లో ఉంటూ.. ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. మంగళవారంరాత్రి ఒంటిగంట సమయంలో ద్విచక్రవాహనం (టీఎస్08ఈఏ 7598)పై కూకట్‌పల్లినుంచి కేపీహెచ్‌బీకాలనీ వైపు వెళ్తున్నాడు. జాతీయ రహదారిపై ఆకార్ ఆషా ఆసుపత్రివద్దకు వెళ్లగానే అతివేగంగా వచ్చిన మరో ద్విచక్రవాహనం (ఏపీ28 టీ 0522).. శ్రీహర్ష ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. రోడ్డుపై పడి తలకు బలమైన గాయమైన అతణ్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే శ్రీహర్ష మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

తప్పిపోయిన వృద్ధురాలు కుటుంబం చెంతకు

న్యాయసేవాసంస్థ చొరవ

ఖమ్మం లీగల్: కుటుంబంతో రైలులో ప్రయాణిస్తూ.. వరంగల్ రైల్వేస్టేషన్‌లో తప్పిపోయిన వృద్ధురాలు(75)ఖమ్మం న్యాయసేవాసంస్థ చొరవతో కుటుంబం చెంతకుచేరింది. వివరాల ప్రకారం.. గుంటూరుజిల్లాకు చెందిన చెరుకూరి రాములమ్మ గతనెల 30న జీటీ రైల్లో ప్రయాణిస్తూ వరంగల్‌స్టేషన్‌లో దిగింది. సమయానికి రైలు ఎక్కకపోవడంతో రైలు వెళ్లిపోయింది. వృద్ధాప్యం, తెలియనితనంతో వేరేరైల్లో ఖమ్మం చేరింది. ఈలోపు ఆమె కుటుంబసభ్యులు వరంగల్ రైల్వే పోలీసులకు ఫిర్యాదుచేయడంతో మిస్సింగ్‌కేసు (ఎఫ్ఐఆర్ 123/17) నమోదైంది. తప్పిపోయిన రాములమ బుధవారం తెల్లవారుజామున ఖమ్మంశ్రీనివాసనగర్‌లో న్యాయసేవా సంస్థ సభ్యుడు డాక్టర్ అన్నం శ్రీనివాసరావుకు కన్పించింది. ఆయన వృద్ధురాలిని చేరదీసి, న్యాయసేవాసంస్థ ద్వారా ఆమె వివరాలను సేకరించారు. ఈలోగా ఆమె కుటుంబ సభ్యులు ఆధారాలతో రైల్వేపోలీసులద్వారా ఖమ్మం న్యాయసేవాసంస్థను సంప్రదించగా, ఆధారాలను పరిశీలించిన న్యాయమూర్తి వినోద్‌కుమార్ వృద్ధురాలిని ఆమె కుమారుడు వెంకటరావుకు అప్పగించారు.

‘సీడ్‌ప్రాసెసింగ్’.. గోదాంల నిర్మాణానికి రూ.16కోట్లు

విత్తనాల నిల్వకోసం ఖమ్మంలో కోల్డ్‌స్టోరేజీ

రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు



కొండబాల కోటేశ్వరరావు

మధిర టౌన్: రాష్ట్రంలో విత్తన తయారీకేంద్రాలు, గోదాంల నిర్మాణానికి రూ.16కోట్లు మంజూరైనట్టు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు అన్నారు. బుధవారం ‘ఆంధ్రజ్యోతి’తో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సౌజన్యంతో ‘రాష్ట్రీయ కృషి వికాస యోజన’ పథకం కింద కేంద్ర ప్రభుత్వం వాటాగా 60శాతం, రాష్ట్రప్రభుత్వం వాటాగా 40శాతం నిధులతో రాష్ట్ర విత్తనాభివృద్ధిసంస్థకు రూ.16కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో ఖమ్మం, రఘునాథపాలెం సమీపంలో విత్తన నిల్వకోసం మూడువేల మెట్రిక్‌టన్నుల సామర్థ్యం గల ఏసీగోదాం, సీడ్‌టెస్టింగ్ ల్యాబ్, పరిపాలన భవనంకోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. రఘునాథపాలెంలో స్థలాన్ని కేటాయించేందుకు కలెక్టర్ అంగీకరించారని, స్థలాన్ని రాష్ట్ర విత్తనాభివృద్ధిసంస్థకు కేటాయించినవెంటనే టెండర్లుపిలిచి పనులు చేపడతారన్నారు. ఖమ్మంలో నిర్మించే ఏసీ గోదాంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థద్వారా తయారైన విత్తనాలతోపాటు రైతులు తయారుచేసుకొనే విత్తనాలు, పప్పు ధాన్యాలు కూడా నిల్వ చేసుకోవచ్చన్నారు. కామారెడ్డి, కరీంనగర్, సంగారెడ్డి, నిర్మల్‌జిల్లాల్లో రూ.8.38కోట్లతో సీడ్‌ప్రాసెసింగ్ కేంద్రం, గోదాంలు నిర్మించనున్నట్టు కొండబాల పేర్కొన్నారు. తాను విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఢిల్లీవెళ్లి నిధులు మంజూరుచేయాలని కోరినవెంటనే కేంద్రప్రభుత్వం 60శాతం నిధులు మంజూరు చేసిందని, దానికి మ్యాచింగ్ గ్రాంటుగా సీఎం కేసీఆర్ మంజూరుచేసిన 40శాతం నిధులతో ఈ నిర్మాణాలు చేపడుతున్నట్టు తెలిపారు. మరో రూ.50కోట్లు మంజూరుకు కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు.

ప్రశ్నపత్రాల తయారీలో నాణ్యత ఉండాలి : డీఈవో





మొక్క నాటుతున్న డీఈవో విజయలక్ష్మీబాయి .. వర్క్‌షాప్‌లో ప్రసంగిస్తున్న దృశ్యం

ఖమ్మం ఎడ్యుకేషన్: సంగ్రహణాత్మక మూల్యాంకనం-1 (ఎస్ఏ-1) తయారీలో నాణ్యత ఉండాలని డీఈవో విజయలక్ష్మీబాయి అన్నారు. ఖమ్మం నగరంలోని రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఎస్ఏ-1 వర్క్‌షాప్‌లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. ఎస్ఏ-1 ప్రశ్నపత్రం తయారుచేయడంలో విద్యార్థులు స్వతహాగా ఆలోచించి రాసేవిధంగా ఉండాలన్నారు. ప్రశ్నపత్రాలను గోప్యంగా ఉంచాలని ఆమె సూచించారు. సెప్టెంబరు 2017 సిలబస్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రశ్నపత్రాలను తయారుచేయాలని, ఈ తయారీ విధానం రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా ఉండాలన్నారు. ఎలాంటి అవరోధాలు లేకుండా ఈ నెల 10వ తేదీలోపు డీసీఈబీకి అందజేసి రాష్ట్రంలో జరిగే వర్క్‌షాపునకు సిద్ధంగా ఉండాలని డీఈవో సూచించారు. ప్రశ్నపత్రం తయారీలో గైడ్స్, ప్రశ్నల విధాలు, ఉపయోగించరాదని పేర్కొన్నారు. డీసీఈబీ ఫీజులు గతంకంటే తగ్గించినట్టు తెలిపారు. తగ్గించిన ఫీజులను ఈ నెల 15లోపు డీసీఈబీ కార్యదర్శి, ఖమ్మంపేర డీడీతీసి అందజేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 9, 10తరగతులకు రూ.60ల చొప్పున చెల్లించాలన్నారు. ప్రైవేటుపాఠశాలలు రూ.80లుచెల్లించాలన్నారు. ఆరునుంచి ఎనిమిదోతరగతివరకు అన్ని యాజమాన్యాలు రూ.60చొప్పున చెల్లించాలని డీఈవో సూచించారు. వర్క్‌షాప్‌లో ఏసీ శ్రీనివాసరావు, డీసీఈబీ కార్యదర్శి కనపర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభయ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంచీ బహూకరణ

పెనుబల్లి: అభయ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పోలీస్‌స్టేషన్ సమీపంలో సిమెంట్ బెంచీని ఏర్పాటుచేశారు. ఈబెంచీని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముక్కర భూపాల్‌రెడ్డి ఆర్థిక సహాయంతో వితరణ చేశారు. ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు అన్నపురెడ్డి సుంక య్య, కార్యదర్శి చలమాల నరసింహారావు, కోశాధికారి హరిబాబు, డీసీ సభ్యులు వేముల నరసింహారావు, వర్రెబోయిన నాగేశ్వరరావు, రాఘవరెడ్డి, రామారావు పాల్గొన్నారు.

ఫుల్‌వీల్స్‌తో ధ్వంసమవుతున్న రహదారులు

• పట్టించుకోని అధికారులు


ఫుల్‌వీల్స్‌తో దెబ్బతిన్న రోడ్డు

కల్లూరు: మండలంలోని పలు గ్రామాల్లో ప్రధాన రహదారులపై ట్రాక్టర్ల యజమానులు ఇష్టారాజ్యంగా ఫుల్‌వీల్స్‌తో ట్రాక్టర్లను తిప్పుతున్నారు. నియంత్రించాల్సిన పోలీస్, రెవెన్యూ, స్థానిక గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోని పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి బీటీ రహదారులు నిర్మిస్తున్నప్పటికీ వాటి కాలపరిమితి దాటకుండానే ఫుల్‌వీల్స్ ట్రాక్టర్ల కారణంగా శిథిలమవుతున్నాయి. కల్లూరు మండలంలోని పాయకూరు నుంచి లింగాల, పెద్దకోరుకొండి, వెన్నవెల్లి, చంద్రుపట్ల నుంచి రఘునాథబంజరు, పుల్లయ్య బంజరునుంచి లోకవరం, కప్పలబందం నుంచి బత్తులపల్లి వరకు గల ప్రధాన రహదారులపై విచ్చలవిడిగా ఫుల్‌వీల్ ట్రాక్టర్లు తిరుగుతున్నాయి. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన తరుణంలో ట్రాక్టర్ యజమానులు రహదారుల పక్కన గల వరి పొలాల్లో దుక్కులు దున్ని దమ్ముచేసేందుకు వరి పొలాల సమీపాన గల ప్రదేశాల్లో తమ ట్రాక్టర్లకు ఫుల్‌వీల్స్ తగిలించి వ్యవసాయ పనులు కొనసాగించాల్సివుంది. అందుకు భిన్నంగా వారు తమ గృహాల వద్దనే ట్రాక్టర్లకు ఫుల్‌వీల్స్ తగిలించుకొని రహదారులపై ట్రాక్టర్లను తిప్పడంతో రోడ్లు ధ్వంసమవుతున్నాయి. కల్లూరు మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానం చేస్తూ 114కిలోమీటర్ల వరకు ఆర్‌ఎండ్‌బీ శాఖ పరిధిలో బీటీ రహదారులను నిర్మించారు. భవిష్యత్తులో రహదారులు బాగుండే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరంఉంది.


ఫుల్‌వీల్స్‌తో వెళుతున్న ట్రాక్టర్

తొమ్మిది ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

పెనుబల్లి: మండలపరిధిలోని కట్టలేరు వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న తొమ్మిది ట్రాక్టర్లను వీఎం బంజర్ ఎస్సై నరేష్ బుధవారం స్వాధీనం చేసుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. మండల పరిధిలోని కొండ్రుపాడు, గణేష్‌పాడు, కేవీం బంజరు తదితర గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు కట్టలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. బుధవారం ఎస్సై నరేష్ కొండ్రుపాడు సమీపంలోని కట్టలేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం తెలుసుకొని తన సిబ్బందితో దాడిచేశారు. వాగులో పూర్తిగా ఇసుక లోడుతో నిండి ఉన్న మూడు ట్రాక్టర్లు అలాగే లోడు చేసేందుకు సిద్ధంగా ఉన్న మరో ఆరు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయానికి తరలించినట్టు ఎస్సై నరేష్ తెలిపారు.

మధ్యాహ్న భోజన పథకం పునఃప్రారంభం

తల్లాడ: మండలంలోని మిట్టపల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం బుధవారం మళ్లీ ప్రారంభమైంది. మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ నిర్వాహకులతో మండల విద్యాశాఖాధికారి నిమ్మకంటి దామోదరప్రసాద్, సర్పంచి పోట్రు శరత్‌బాబు జరిపిన చర్చలు సఫలమయ్యాయి. మంగళవారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వాహకులు వంట తయారీని ఆకస్మికంగా నిలిపివేయడంతో మధ్యాహ్న భోజనం బంద్ అయింది. ఈవిషయం తెలుసుకొన్న ఎంఈవో, సర్పంచి పాఠశాలలను సందర్శించి భోజన నిర్వాహకులను తిరిగి మధ్యాహ్న భోజనపథకం నిర్వహించేలా ఒప్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోట్రు చినదర్గయ్య, ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ పాల్గొన్నారు.

బ్యాంకుల్లో నేటినుంచి పాస్‌పుస్తకాలపై విచారణ

కల్లూరు: కల్లూరులోని పలు బ్యాంకుల్లో రుణాలకు సంబంధించిన డాక్యుమెంట్లు, పాస్ పుస్తకాలపై సమగ్రమైన విచారణ నిర్వహించనున్నట్టు తహసీల్దార్ డి.నాగుబాయి తెలిపారు. తన కార్యాలయంలో బుధవారం విలేకరులతో ఆమె మాట్లాడారు. సత్తుపల్లి ప్రాంతంలోని పలు బ్యాంకుల్లో నకిలీ పాస్ పుస్తకాలు, డాక్యుమెంట్లుతో అక్రమంగా పంట రుణాలు పొందిన విషయం వెలుగులోకి వస్తున్న విషయం విదితమే. దీంతో కల్లూరు మండలంలోని పలు బ్యాంకుల్లో పంట రుణాలు పొందుతున్న తీరుపై బాధితులు ఒరిజినల్ పాస్ పుస్తకాలు, పహణీ నకళ్ల అసలువా, నకిలీవా అనే కోణంపై సమగ్రమైన దర్యాప్తు జరపమని కలెక్టర్ తమను ఆదేశించారని వివరించారు. కల్లూరు మండలంలోని ఎనిమిది బ్యాంకుల్లో అధికారులు పంట రుణాలు వేటిని ఆధారం చేసుకొని మంజూరుచేస్తున్నారనే విషయంపై విచారణ జరిపి నివేదిక అందించమని రెవెన్యూశాఖను కలెక్టర్ కోరినట్టు తహసీల్దార్ తెలిపారు. గురువారం నుంచి రెవెన్యూ శాఖ అధికారులు అయిదు బృందాలుగా ఏర్పడి విచారణ జరపనున్నట్టు వివరించారు.


తహసీల్దార్ నాగుబాయి

పాస్ పుస్తకాలు, పహణీ ఇవ్వాలి

తల్లాడ: మండలంలోని ముద్దునూరు గ్రామంలో తాను సాగుచేసుకొంటున్న భూమి సంబంధించి పాస్‌పుస్తకాలు, పహణీ ఇవ్వాలని కోరుతూ తల్లాడ మండలం ముద్దునూరు గ్రామానికి చెందిన దళిత రైతు కొరకొప్పు రామారావు తహసీల్దార్ జి.శిరీష వినతిపత్రం ఇచ్చారు. సర్వే నెంబరు 67/78లోని ఎకరం 20 కుంటల భూమికి ఆన్‌లైన్ పహణీ, పాస్ పుస్తకాలు ఇప్పించాలని వినతిపత్రంలో కోరారు.

గుట్కా ప్యాకెట్ల స్వాధీనం: ఇద్దరు వ్యాపారులపై కేసు

తల్లాడ: మండల కేంద్రమైన తల్లాడలోని ఆర్టీసీ బస్టాండ్ కొత్త కాంప్లెక్స్ ఆవరణలోని కిరాణ షాపుపై బుధవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి గుట్కాప్యాకెట్లను, సిగరెట్ పెట్టెలను స్వాధీనంచేసుకొన్నారు. ఇద్దరు వ్యాపారులపై కేసు నమోదుచేశారు. ఖమ్మం టాస్క్‌ఫోర్స్ సీఐ కె.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్‌లోని ఎన్‌బి.ప్రసాద్ కిరాణా షాపుపై దాడిచేసి నాలుగు బస్తాల్లో నిల్వచేసిన 4830 గుట్కా ప్యాకెట్లతోపాటు 500 సిగరెట్ పెట్టెలను స్వాధీనం చేసుకొన్నారు. వీటి విలువ రూ.37.540 ఉంటుంది. వ్యాపారులు జలంధర్, నాగబత్తిని సతీష్‌పై కేసునమోదు చేసి అదుపులోకి తీసుకొన్నారు. దాడిలో తల్లాడ ఎస్సై మేడ ప్రసాద్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఫయాజ్, రాకేష్, సుధీర్ పాల్గొన్నారు.


పోలీసులు స్వాధీనం చేసుకొన్న ప్యాకెట్లు

108 సిబ్బందికి అవార్డు


అవార్డు అందజేస్తున్న రీజియన్ మేనేజర్

తల్లాడ: అత్యవసర సమయాల్లో ఉత్తమ సేవలందించడం తల్లాడ 108 సిబ్బందికి వరంగల్ రీజియన్ స్థాయి పరిధిలో(7 జిల్లాలు) ఉత్తమ అవార్డు లభించింది. మంగళవారం రాత్రి వరంగల్‌లో జరిగిన కార్యక్రమంలో తల్లాడ 108 సిబ్బందికి అవార్డును వరంగల్ రీజినల్ మేనేజర్ ఖలీల్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ నరేందర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నజీర్ తల్లాడ 108 పైలెట్లు మోహన్‌కృష్ణ, ఆంథోని, కృష్ణ, టెక్నీషియన్లు అప్పారావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్లవరంలో మొక్కల పంపిణీ


మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచి

తల్లాడ: మండలంలోని మల్లవరం గ్రామంలో బుధవారం ఇంటింటా మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈజీఎస్ ద్వారా గ్రామపంచాయతీకి టేకు మొక్కలు సరఫరాచేశారు. మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచి మేడి సీతారాములు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యుడు బెల్లకొండ శ్రీనివాసరావు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ పుల్లయ్య పాల్గొన్నారు.

బిడ్డపుట్టగానే తల్లిపాలు తాగించాలి

• కల్లూరులో ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు

కల్లూరు: బిడ్డ పుట్టగానే తల్లిపాలు తాగించాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరక్టర్ ఆర్.వరలక్ష్మి సూచించారు. కల్లూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ప్రాజెక్ట్ డైరక్టర్ ఆర్.వరలక్ష్మి ప్రసంగిస్తూ అమ్మపాలు అమృతం వంటివి అన్నారు. తల్లిపాలు తాగిన శిశువులు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. గ్రామస్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో 7, 8తేదీల్లో అవగాహన కల్పిస్తామని, 4, 5 తేదీల్లో ప్రభుత్వాసుపత్రిలో తల్లిపాలు ఎలా తాగిస్తున్నారు. గృహ సందర్శనలు నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి అస్రాలంజుమ్, ఎంపీపీ వలపాల జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు జర్పుల లీలావతి, సర్పంచి భరోతు సుజాత, సూపర్‌వైజర్లు సౌజన్య మధులత, డి.వరలక్ష్మి, కల్లూరు, పెనుబల్లి, తల్లాడ మండలాల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరక్టర్ వరలక్ష్మి

సత్తుపల్లిలో: సత్తుపల్లిలో జరిగిన కార్యక్రమంలో సత్తుపల్లి ప్రాజెక్టు పరిధిలోని సత్తుపల్లి, వేంసూరు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లకు తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఇందిర, రాజ్యలక్ష్మి, మల్లీశ్వరి, యశోద, శారద పాల్గొన్నారు.

సినిమాలు

సత్తుపల్లి

• శ్రీనివాస	గౌతమ్‌నంద
• శ్రీబాలాజీ	ఫిదా
• సాయి బాలాజీ	దండుపాళ్యం-2
శ్రీకృష్ణ	మహావంశం

అభయ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంచీ బహూకరణ

పెనుబల్లి: అభయ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం పోలీస్‌స్టేషన్ సమీపంలో సిమెంట్ బెంచీని ఏర్పాటుచేశారు. ఈబెంచీని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముక్కర భూపాల్‌రెడ్డి ఆర్థిక సహాయంతో వితరణ చేశారు. ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు అన్నపురెడ్డి సుంక య్య, కార్యదర్శి చలమాల నరసింహారావు, కోశాధికారి హరిబాబు, డీసీ సభ్యులు వేముల నరసింహారావు, వర్దెబోయిన నాగేశ్వరరావు, రాఘవరెడ్డి, రామారావు పాల్గొన్నారు.

ఫుల్‌వీల్స్‌తో ధ్వంసమవుతున్న రహదారులు

• పట్టించుకోని అధికారులు


ఫుల్‌వీల్స్‌తో దెబ్బతిన్న రోడ్డు

కల్లూరు: మండలంలోని పలు గ్రామాల్లో ప్రధాన రహదారులపై ట్రాక్టర్ల యజమానులు ఇష్టారాజ్యంగా ఫుల్‌వీల్స్‌తో ట్రాక్టర్లను తిప్పుతున్నారు. నియంత్రించాల్సిన పోలీస్, రెవెన్యూ, స్థానిక గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోని పరిస్థితి నెలకొంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి బీటీ రహదారులు నిర్మిస్తున్నప్పటికీ వాటి కాలపరిమితి దాటకుండానే ఫుల్‌వీల్స్ ట్రాక్టర్ల కారణంగా శిథిలమవుతున్నాయి. కల్లూరు మండలంలోని పాయకూరు నుంచి లింగాల, పెద్దకోరుకొండి, వెన్నవెల్లి, చంద్రుపట్ల నుంచి రఘునాథబంజరు, పుల్లయ్య బంజరునుంచి లోకవరం, కప్పలబంధం నుంచి బత్తులపల్లి వరకు గల ప్రధాన రహదారులపై విచ్చలవిడిగా ఫుల్‌వీల్ ట్రాక్టర్లు తిరుగుతున్నాయి. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన తరుణంలో ట్రాక్టర్ యజమానులు రహదారుల పక్కన గల వరి పొలాల్లో దుక్కులు దున్ని దమ్ముచేసేందుకు వరి పొలాల సమీపాన గల ప్రదేశాల్లో తమ ట్రాక్టర్లుకు ఫుల్‌వీల్స్ తగిలించి వ్యవసాయ పనులు కొనసాగించాల్సివుంది. అందుకు భిన్నంగా వారు తమ గృహాల వద్దనే ట్రాక్టర్లకు ఫుల్‌వీల్స్ తగిలించుకొని


ఫుల్‌వీల్స్‌తో వెళుతున్న ట్రాక్టర్

రహదారులపై ట్రాక్టర్లను తిప్పడంతో రోడ్లు ధ్వంసమవుతున్నాయి. కల్లూరు మండలంలోని గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానం చేస్తూ 114కిలోమీటర్ల వరకు ఆర్‌ఎండ్‌బీ శాఖ పరిధిలో బీటీ రహదారులును నిర్మించారు. భవిష్యత్తులో రహదారులు బాగుండే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరంఉంది.

తొమ్మిది ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

పెనుబల్లి: మండలపరిధిలోని కట్టలేరు వాగు నుంచి ఇసుకను తరలిస్తున్న తొమ్మిది ట్రాక్టర్లను వీఎం బంజర్ ఎస్సై నరేష్ బుధవారం స్వాధీనం చేసుకొని తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. మండల పరిధిలోని కోంద్రుపాడు, గణేష్‌పాడు, కేఎం బంజరు తదితర గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు కట్టలేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. బుధవారం ఎస్సై నరేష్ కోంద్రుపాడు సమీపంలోని కట్టలేరు వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం తెలుసుకొని తన సిబ్బందితో దాడిచేశారు. వాగులో పూర్తిగా ఇసుక లోడుతో నిండి ఉన్న మూడు ట్రాక్టర్లు అలాగే లోడు చేసేందుకు సిద్ధంగా ఉన్న మరో ఆరు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయానికి తరలించినట్టు ఎస్సై నరేష్ తెలిపారు.

మధ్యాహ్న భోజన పథకం పునఃప్రారంభం

తల్లాడ: మండలంలోని మిట్టపల్లి గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం బుధవారం మళ్లీ ప్రారంభమైంది. మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ నిర్వాహకులతో మండల విద్యాశాఖాధికారి నిమ్మకంటి దామోదరప్రసాద్, సర్పంచి పోట్రు శరత్‌బాబు జరిపిన చర్చలు సఫలమయ్యాయి. మంగళవారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వాహకులు వంట తయారీని ఆకస్మికంగా నిలిపివేయడంతో మధ్యాహ్న భోజనం బంద్ అయింది. ఈవిషయం తెలుసుకొన్న ఎంఈవో, సర్పంచి పాఠశాలలను సందర్శించి భోజన నిర్వాహకులను తిరిగి మధ్యాహ్న భోజనపథకం నిర్వహించేలా ఒప్పించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోట్రు చినదర్గయ్య, ప్రధానోపాధ్యాయుడు రాధాకృష్ణ పాల్గొన్నారు.

బ్యాంకుల్లో నేటినుంచి పాస్‌పుస్తకాలపై విచారణ

కల్లూరు: కల్లూరులోని పలు బ్యాంకుల్లో రుణాలకు సంబధించిన డాక్యుమెంట్లు, పాస్ పుస్తకాలపై సమగ్రమైన విచారణ నిర్వహించనున్నట్టు తహసీల్దార్ డి.నాగుబాయి తెలిపారు. తన కార్యాలయంలో బుధవారం విలేకరులతో ఆమె మాట్లాడారు. సత్తుపల్లి ప్రాంతంలోని పలు బ్యాంకుల్లో నకిలీ పాస్ పుస్తకాలు, డాక్యుమెంట్లుతో అక్రమంగా పంట రుణాలు పొందిన విషయం వెలుగులోకి వస్తున్న విషయం విదితమే. దీంతో కల్లూరు మండలంలోని పలు బ్యాంకుల్లో పంట రుణాలు పొందుతున్న తీరుపై బాధితులు ఒరిజినల్ పాస్ పుస్తకాలు, పహాణీ నకళ్లు అసలువా, నకిలీవా అనే కోణంపై సమగ్రమైన దర్యాప్తు జరపమని కలెక్టర్ తమను ఆదేశించారని వివరించారు. కల్లూరు మండలంలోని ఎనిమిది బ్యాంకుల్లో అధికారులు పంట రుణాలు వేటిని ఆధారం చేసుకొని మంజూరుచేస్తున్నారనే విషయంపై విచరాణ జరిపి నివేదిక అందించమని రెవెన్యూశాఖను కలెక్టర్ కోరినట్టు తహసీల్దార్ తెలిపారు. గురువారం నుంచి రెవెన్యూ శాఖ అధికారులు అయిదు బృందాలుగా ఏర్పడి విచారణ జరపనున్నట్టు వివరించారు.


తహసీల్దార్ నాగుబాయి

పాస్ పుస్తకాలు, పహాణీ ఇవ్వాలి

తల్లాడ: మండలంలోని ముద్దునూరు గ్రామంలో తాను సాగుచేసుకొంటున్న భూమి సంబంధించి పాస్‌పుస్తకాలు, పహాణీ ఇవ్వాలని కోరుతూ తల్లాడ మండలం ముద్దునూరు గ్రామానికి చెందిన దళిత రైతు కొరకొప్పు రామారావు తహసీల్దార్ జి.శిరీష వినతిపత్రం ఇచ్చారు. సర్వే నెంబరు 67/78లోని ఎకరం 20 కుంటల భూమికి ఆన్‌లైన్ పహాణీ, పాస్ పుస్తకాలు ఇప్పించాలని వినతిపత్రంలో కోరారు.

గుట్కా ప్యాకెట్ల స్వాధీనం: ఇద్దరు వ్యాపారులపై కేసు

తల్లాడ: మండల కేంద్రమైన తల్లాడలోని ఆర్టీసీ బస్టాండ్ కొత్త కాంప్లెక్స్ ఆవరణలోని కిరాణ షాపుపై బుధవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి గుట్కాప్యాకెట్లను, సిగరెట్ పెట్టలను స్వాధీనంచేసుకొన్నారు. ఇద్దరు వ్యాపారులపై కేసు నమోదుచేశారు. ఖమ్మం టాస్క్‌ఫోర్స్ సీఐ కె.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్‌లోని ఎస్‌బి.ప్రసాద్ కిరాణా షాపుపై దాడిచేసి నాలుగు బస్తాల్లో నిల్వచేసిన 4830 గుట్కా ప్యాకెట్లతోపాటు 500 సిగరెట్ పెట్టెలను స్వాధీనం చేసుకొన్నారు. వీటి విలువ రూ.37.540 ఉంటుంది. వ్యాపారులు జలంధర్, నాగబత్తిని సతీష్‌పై కేసునమోదు చేసి అదుపులోకి తీసుకొన్నారు. దాడిలో తల్లాడ ఎస్సై మేడ ప్రసాద్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది ఫయాజ్, రాకేష్, సుధీర్ పాల్గొన్నారు.


పోలీసులు స్వాధీనం చేసుకొన్న ప్యాకెట్లు

108 సిబ్బందికి అవార్డు


అవార్డు అందజేస్తున్న రీజియన్ మేనేజర్

తల్లాడ: అత్యవసర సమయాల్లో ఉత్తమ సేవలందించడం తల్లాడ 108 సిబ్బందికి వరంగల్ రీజియన్ స్థాయి పరిధిలో(7 జిల్లాలు) ఉత్తమ అవార్డు లభించింది. మంగళవారం రాత్రి వరంగల్‌లో జరిగిన కార్యక్రమంలో తల్లాడ 108 సిబ్బందికి అవార్డును వరంగల్ రీజినల్ మేనేజర్ ఖలీల్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ నరేందర్, ఎగ్జిగ్యూటివ్ ఆఫీసర్ నజీర్ తల్లాడ 108 పైలెట్లు మోహన్‌కృష్ణ, ఆంథోని, కృష్ణ, టెక్నీషియన్లు అప్పారావు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మల్లవరంలో మొక్కల పంపిణీ


మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచి

తల్లాడ: మండలంలోని మల్లవరం గ్రామంలో బుధవారం ఇంటింటా మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. హరిత హారం కార్యక్రమంలో భాగంగా ఈజీఎస్ ద్వారా గ్రామపంచాయతీకి టేకు మొక్కలు సరఫరాచేశారు. మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచి మేడి సీతారాములు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యుడు బెల్లకొండ శ్రీనివాసరావు. ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ పుల్లయ్య పాల్గొన్నారు.

బిడ్డపుట్టగానే తల్లిపాలు తాగించాలి

• కల్లూరులో ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు

కల్లూరు: బిడ్డ పుట్టగానే తల్లిపాలు తాగించాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరక్టర్ ఆర్.వరలక్ష్మి సూచించారు. కల్లూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ప్రాజెక్ట్ డైరక్టర్ ఆర్.వరలక్ష్మి ప్రసంగిస్తూ అమ్మపాలు అమృతం వంటివి అన్నారు. తల్లిపాలు తాగిన శిశువులు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. గ్రామస్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో 7, 8తేదీల్లో అవగాహన కల్పిస్తామని, 4, 5 తేదీల్లో ప్రభుత్వాసుపత్రిలో తల్లిపాలు ఎలా తాగిస్తున్నారు. గృహ సందర్శనలు నిర్వహించి తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి అస్రాఅంజుమ్, ఎంపీపీ వలపాల జయలక్ష్మి, జడ్పీటీసీ సభ్యురాలు జర్కుల లీలావతి, సర్పంచి భరోతు సుజాత, సూపర్‌వైజర్లు సౌజన్య


ప్రసంగిస్తున్న ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరక్టర్ వరలక్ష్మి

మధులత, డి.వరలక్ష్మి, కల్లూరు, పెనుబల్లి, తల్లాడ మండలాల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సత్తుపల్లిలో: సత్తుపల్లిలో జరిగిన కార్యక్రమంలో సత్తుపల్లి ప్రాజెక్టు పరిధిలోని సత్తుపల్లి, వేంసూరు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లకు తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు ఇందిర, రాజ్యలక్ష్మి, మల్లీశ్వరి, యశోద, శారద పాల్గొన్నారు.

సినిమాలు

సత్తుపల్లి

• శ్రీనివాస	గౌతమ్‌నంద
• శ్రీబాలాజీ	ఫిదా
• సాయి బాలాజీ	దండుపాళ్యం-2
శ్రీకృష్ణ	మహావంశం

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

సత్తుపల్లి	9985411343
సత్తుపల్లి రూరల్	8501943215
వేంసూరు	9966944799
పెనుబల్లి	9949931415
కల్లూరు	9491541765
తల్లాడ	9866673481

అక్రమార్కులపై ఉక్కుపాదం

● కఠినంగా వ్యవహరించాలంటూ ఆదేశించిన ప్రభుత్వం
● ప్రధాన నిందితులపై పీడీ యాక్టు అమలుకు నిర్ణయం?
● అక్రమార్కుల్లో భయం పుట్టేలా చర్యలు

సత్తుపల్లి/సత్తుపల్లి రూరల్: సత్తుపల్లిలోని పలు బ్యాంకుల్లో నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లతో వందల మంది రుణాలు పొందిన కేసులో ప్రధాన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలిస్తోంది. ఈ క్రమంలో నకిలీ పాస్‌పుస్తకాలు, మీ సేవా పహణీలు తయారు చేయటం, ఫోర్జరీ, అధికారులకు సంబంధించిన స్టాంపులు తయారు చేయటం, పాస్‌పుస్తకాలు ఏకంగా ముద్రించటం లాంటి సంఘటనల్లో చేతి వాటాన్ని ప్రదర్శించిన నిందితుల పట్ల చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. అక్రమ రుణాల వ్యవహారాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తోంది.

పీడీ యాక్టు పెట్టేందుకు వెనుకాడొద్దు...

నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేయటం నుంచి ప్రతీ చోట అక్రమాలకు పాల్పడిన నిందితులను పట్టుకొని వారిపై అవసరమైతే పీడీ యాక్టు పెట్టాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు కూడా వెలువడే అవకాశాలున్నాయి. నిందితులను అరెస్టు చేసిన వెంటనే వారిపై పీడీ యాక్టు కూడా పెట్టేందుకు కూడా అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. భవిష్యత్తులో ఈ తరహా అక్రమాలకు పాల్పడేందుకు ఏ ఒక్కరూ సాహసం చేయకూడదని ఆ మేరకు చట్టపరమైన చర్యలు ఉండాలనేది ప్రభుత్వ యోచనలా ఉంది. నిందితులు ఏ స్థాయిలో ఉన్నా ఎంత పలుకుబడి ఉన్నా వదలొద్దని ఆదేశిస్తోంది. దీంతో నిందితులను అరెస్టు చేస్తే వారిపై పీడీ యాక్టు తప్పదనే ప్రచారంలోకి వచ్చింది. కేసు కూడా దాదాపు ఒక కొలిక్కి రావటంతో అరెస్టు చేసే విషయంపై దృష్టి సారించినట్లు తెలిసింది. రెండు,మూడు రోజుల్లో ఈ కేసులో అరెస్టుల అంకం ప్రారంభం కానుందని తెలిసింది.

కొనసాగుతున్న తనిఖీలు

● మూడు బ్యాంకుల్లో 757 నకిలీ పాస్‌పుస్తకాలు

పంటరుణాలకు సంబంధించి సత్తుపల్లి బ్యాంకుల్లో వెలుగు చూస్తున్న రుణాల దందాకు సంబంధించి ప్రత్యేక అధికారుల బృందం తనిఖీలు కొనసాగుతున్నాయి. తాజాగా సత్తుపల్లిలోని యూనియన్ బ్యాంకులో నకిలీ, ఫోర్జరీ డాక్యుమెంట్లు బయటపడ్డాయి. ఐవోబీలో నకిలీ డాక్యుమెంట్లతో రుణాలు పొందిన కేసు గత నెల 27న వెలుగులోకి రావడంతో అప్పటి నుంచి సిండికేట్ బ్యాంకు, డీసీసీబీ, ఏపీజీవీబీ, ఐడీబీఐలలో బుధవారం వరకూ తనిఖీలు నిర్వహించిన అధికారులకు పెద్దసంఖ్యలో నకిలీ పాస్‌పుస్తకాలు లభ్యమైనట్లు తెలుస్తోంది. బుధవారం కూడా సత్తుపల్లిలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా, సత్తుపల్లి మండలం గంగారంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో పంట రుణాలకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. వీటిలో యూనియన్ బ్యాంకులో పెద్ద సంఖ్యలో నకిలీ, ఫోర్జరీ పాస్‌పుస్తకాలు బయటపడ్డాయి. ఐవోబీ, సిండికేట్ బ్యాంకులలో మాదిరిగానే అక్రమార్కులు సొంతంగా పాస్‌పుస్తకాలు తయారు చేసుకొని వాటి ఆధారంగా రుణాలు పొందారు.

ఒకే వ్యక్తి పలు బ్యాంకుల్లో రుణాలు

కొందరు అక్రమార్కులు వారి ఫొటోలతో పలు బ్యాంకుల్లో నకిలీ పాస్‌పుస్తకాలు అందజేసి రుణాలు పొందినట్లు అధికారుల పరిశీలనలో బయటపడింది. పాస్‌పుస్తకాలు తయారు చేసిన విధానంలో చేసిన తప్పులతో అధికారులు సులభంగా నకిలీలను గుర్తిస్తున్నారు. కొందరు సామాజిక వర్గాన్ని కూడా వేరేగా పాస్‌పుస్తకాల్లో నమోదు చేయటాన్ని బట్టి దళారులు పాస్‌పుస్తకాలు తయారు చేసినట్లు స్పష్టమవుతోంది. మరి కొందరు అతి తెలివి ప్రదర్శించి పాస్‌పుస్తకాలు పురాతకాలంవి అని భ్రమింపజేసేందుకు పుస్తకాలకు మట్టి బురద పూసినట్లు గుర్తించారు. అసలును పోలిన పాస్‌పుస్తకాలు కూడా ముద్రించారని గమనించారు. సత్తుపల్లిలోని ప్రధానంగా మూడు బ్యాంకుల్లో జరిగిన అక్రమాలను పరిశీలిస్తే రూ.9.50కోట్లకుపైగా రుణాలు పొందినట్లు స్పష్టమవుతోంది.నకిలీమీసేవా పహణీలు కూడావెలుగులోకి వచ్చాయి. సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట, మండలాలకి చెందిన వారు యూనియన్ బ్యాంకుల్లో పెద్దసంఖ్యలో రుణాలు పొందారు.



సత్తుపల్లిలోని యూనియన్ బ్యాంకు(ఇన్‌సెట్) అధికారులు గుర్తించిన నకిలీపాస్‌బుక్

యూనియన్ బ్యాంకులో 87 నకిలీ పాస్‌పుస్తకాలు

బుధవారం యూనియన్ బ్యాంకులో అధికారులు చేసిన తనిఖీల్లో 87నకిలీ పాస్‌పుస్తకాలు బయటపడినట్లు తెలిసింది. ఈ బ్యాంకులో 2016-17 ఆర్థిక సంవత్సరం నుంచి ఇచ్చిన రుణాలకు సంబంధించి మొత్తం 233 ఫైళ్లు ఉండగా వీటిలో బుధవారం రాత్రి వరకూ 207 ఫైళ్లను అధికారులు పరిశీలించారు. రుణం చెల్లిండంతో మరో 26 ఫైళ్లు వాటిని మూసివేశారు. 207ఫైళ్లలో సత్తుపల్లి మండలం నుంచి 67ఫైళ్లకు 9 నకిలీ పాస్‌పుస్తకాలు, దమ్మపేట మండలానికి చెందినవి 65ఫైళ్లకు గాను 62 నకిలీ పాస్‌పుస్తకాలు గుర్తించారు. వేంసూరు మండలం ఫైళ్ల 51 కి గాను పది నకిలీ పాస్‌పుస్తకాలు కనుగొన్నారు. ఒక పాస్‌పుస్తకాన్ని పెండింగ్‌లో ఉంచారు. పెనుబల్లి మండలానికి 11 పుస్తకాలు పరిశీలించి 3 నకిలీ పాస్‌పుస్తకాలు గుర్తించారు. చింతలపూడికి చెందిన రెండు ఫైళ్లు చూడగా వీటిలో రెండు నకిలీ, ఫోర్జరీ పాస్‌పుస్తకాలుగా గుర్తించారు.

మొత్తం 757 నకిలీ పాస్‌పుస్తకాలు....

సత్తుపల్లిలో గతనెల 27 నుంచి ఇప్పటి వరకూ బ్యాంకుల్లో జరిగిన డాక్యుమెంట్ల పరిశీలనలో మొత్తం 757 నకిలీ, ఫోర్జరీ పాస్‌పుస్తకాలను గుర్తించారు.ఐవోబీలో మొత్తం 543 పాస్‌పుస్తకాలు, సిండికేట్ బ్యాంకులో 127, యూనియన్ బ్యాంకులో 87నకిలీ పాస్తకాలు కలిపి మొత్తం 757 నకిలీపుస్తకాలను అధికారులు గుర్తించారు.

తనిఖీల్లో అధికారులు

స్థానిక యూనియన్ బ్యాంకులో బుధవారం సత్తుపల్లి, వేంసూరు తహసీల్దార్‌లు దొడ్డే పుల్లయ్య, ప్రకాశ్, ప్రత్యేక దర్యాప్తు సీఐ ఆంజనేయులు, వేంసూరు ఎస్సై వెంకన్న రికార్డులు పరిశీలించారు. గంగారం సొసైటీలో ఎస్సై కరుణాకర్, సత్తుపల్లి నాయబ్ తహసీల్దార్ సంపత్ రికార్డులు పరిశీలించారు. గంగారం సొసైటీలో ఫైళ్లు సక్రమంగా ఉన్నాయని అధికారులు గుర్తించారు.

భద్రాద్రి జిల్లాలోనూ తనిఖీలు

ఆంధ్రజ్యోతి,కొత్తగూడెం/దమ్మపేట: సత్తుపల్లి ఐడీబీఐ, యూనియన్, సిండికేట్ బ్యాంకుల్లో నకిలీ రుణాల మంజూరు వెలుగుచూడటంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులూ అప్రమత్తమయ్యారు. కలెక్టర్ ఆదేశాలతో బుధవారం ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. దమ్మపేట, అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, ఇల్లెందు, టేకులపల్లి తహసీల్దార్ కార్యాలయాల్లో తనిఖీలు నిర్వహించాయి. ఈ మండలాల్లోని నకిలీ పాస్ పుస్తకాలు జారీ చేసినట్లు అధికారులు ఓ అంచనాకు వచ్చినట్లు సమాచారం.

ఎస్‌బీఐలో ఫైళ్ల తనిఖీ

ఎస్‌బీఐ దమ్మపేట శాఖలో బుధవారం నకిలీ పాస్ పుస్తకాలపై తనిఖీలు ప్రారంభం మ య్యాయి. తనిఖీలకు నియమించిన పినపాక డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్, తహసీల్దార్ భద్రకాళి సమక్షంలో ఆర్‌ఐ, వీఆర్‌ఓలు ఫైళ్లను పరిశీలిస్తున్నారు. సత్తుపల్లి ఐడీబీఐ శాఖలో పెద్ద సంఖ్యలో బయటపడిన దమ్మపేట మండలంలోని ముష్టిబండలోని నకిలీ పాస్ పుస్తకాలు విషయమై కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఆగ్రహంతో ఉన్నారు. ఐడీబీఐలో రుణం పొందిన వారందరూ నకిలీ పాస్ పుస్తకాలతోనే ఉపయోగించారు.

ఖాళీ మీసేవ దరఖాస్తుల విక్రయం

ఖాళీ మీసేవ దరఖాస్తులు దమ్మపేట మండలంలోని ఒక గ్రామం నుంచి అధిక ధరకు విక్రయించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ విచారణలో బాగోగా కొం దరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. దమ్మపేట మండలంలోని అన్నిబ్యాంకుల్లోని అన్ని ఫైళ్లను తని ఖీ చేసి రోజువారి నివేదిక ఇవ్వాల్సిందిగా కలెక్టర్ ఆదేశించినట్లు సమాచారం. తనిఖీ చేసిన ఫైళ్ల సంఖ్య, బయటపడిన ఈ-పహణీలు, కంప్యూటర్ 1-బీలు పయడిన దరఖాస్తులపై ఉన్న సీరియల్ నంబర్లు పరిశీలించి నివేదికలో పొందుపర్చాల్సిందిగా ఆదేశించినట్లు సమాచారం. బుధవారం ఎస్‌బీఐలో 50 ఫైళ్లను తనిఖీ చేయగా నకిలీలు బయటపడలేదని తహసీల్దార్ భద్రకాళి, విచారణ అధికారి అనీల్ కుమార్ తెలిపారు.

బ్యాంకుల వద్దకు పరుగో పరుగు

● ఇప్పటికే 100 మందికిపైగా రుణాల చెల్లింపు
● డబ్బులు కట్టినా.. డాక్యుమెంట్లు ఇవ్వొద్దంటూ పోలీసుల నోటీసులు

సంచలనం రేపిన అక్రమ డాక్యుమెంట్లతో రుణాలు పొందిన విషయంలో కొందరు దిద్దుబాటు చర్యలకు దిగారు. అక్రమ పాస్‌పుస్తకాలతో రుణాలు పొందిన వారిలో కొందరు కేసుల నుంచి తప్పించుకునేందుకు బ్యాంకుల వద్దకు పరుగులు పెడుతున్నారు. రుణాలు పొందిన వారు బ్యాంకుల్లో హడావుడిగా రుణాలు తిరిగి చెల్లించి, వారు బ్యాంకులో పెట్టిన పాస్‌పుస్తకాలు, ఇతర డాక్యుమెంట్లను తీసికెళ్లే పనిలో ఉన్నారు. రెండు, మూడు రోజులుగా సత్తుపల్లిలోని పలు బ్యాంకుల్లో 100మంది వరకూ హడావుడిగా రుణాలు చెల్లించి తమ డాక్యుమెంట్లను తీసికెళ్లినట్లు తెలిసింది. గత నెల 27న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో అక్రమాలు బయటపడటం, ఈ కేసు అక్కడితో ఆగకుండా ఇతర బ్యాంకుల్లో కూడా అధికారులు రికార్డులుపరిశీలిస్తుండటంతో రుణగ్రహీతలు కొందరు హడావుడిగా రుణాలు తిరిగి చెల్లించారు. సిండికేట్ బ్యాంకులో 19మంది రుణాలు తిరిగి చెల్లించగా ఆయా రుణాల ఫైళ్లను అధికారులు మంగళవారం పరిశీలించారు. యూనియన్ బ్యాంకులో 11మంది రెండు రోజుల క్రితం రుణాలు చెల్లించినట్లు తెలిసింది. వీటితో పాటు మరి కొన్ని బ్యాంకుల్లో కూడా కొందరు రుణ విముక్తి పొందినట్లు ప్రచారం జరుగుతోంది. దీనిని గమనించిన దర్యాప్తు అధికారులు రుణాలు చెల్లించినా డాక్యుమెంట్లు ఇవ్వొద్దంటూ ఆదేశాలు జారీ చేశారు.

బ్యాంకులకు పోలీసుల నోటీసులు

అక్రమరుణాల దందాకు సంబంధించిన కేసు దర్యాప్తు చేస్తున్న కారణంగా రుణగ్రహీతలు రుణాలు తిరిగి చెల్లించినా వారికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు తిరిగి ఇవ్వొద్దని కోరుతూ బ్యాంకర్లకు పోలీసులు లిఖితపూర్వకంగా నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. పోలీసు అధికారులు ఇచ్చిన నోటీసుతో కొన్ని బ్యాంకుల్లో రుణాలు తిరిగి కట్టించుకున్నప్పటికీ బుధవారం నుంచి రికార్డులు వెనక్కి ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

● నలుగురికి గాయాలు
● కల్లూరు సమీపంలో ఘటన

కల్లూరు: రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందగా, లారీలోని మరో ముగ్గురు గాయాలపాలయ్యారు. కల్లూరు సమీపాన హనుమాన్‌తండా వద్ద రాష్ట్రీయ రహదారిపై బుధవారం ఈ ఘటన జరిగింది. షోలాపూర్ నుంచి నిమ్మ కాయాల లోడుతో ఖమ్మం వైపు నుంచి రాజమండ్రి వైపుకు లారీ వెళుతోంది. ఈక్రమంలో సత్తుపల్లి వైపు నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న మరో లారీ ఢీకొన్నాయి. ప్రమాదంలో షోలాపూర్‌కు చెందిన లారీ డ్రైవర్ విక్రమ్‌సింగ్(32) అక్కడికక్కడే మృతి చెందాడు. అదే లారీలో ఉన్న క్లీనర్ బేగ రాజ్ కుషన్‌సింగ్, సచిన్‌భట్‌తోపాటు ఎదురుగా ఢీకొన్న లారీ డ్రైవర్ పి.వెంకన్న గాయపడ్డారు. ఘటనతో గంటకు పైగా ట్రాఫిక్ అంతరాయం కలిగింది. పోలీసుల సహకారంతో జేసీబీలతో రెండు లారీలను పక్కకు తప్పించారు. క్షతగాత్రులను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృతుడిది కర్ణాటక రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. కల్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు.


విక్రమ్‌సింగ్ మృతదేహం

తల్లిని చంపిన తనయుడు

● తిరుమలాయపాలెం మండలంలో దారుణం

తిరుమలాయపాలెం: కొడుకుని ప్రాణపదంగా పెంచింది. భవిష్యత్‌లో ఏలోటూ రాకుండా చూసుకుంటాడని కలలు కన్నది. అలాంటోడు చివరకు తల్లిని కర్కశంగా హత్య చేశాడు. ఈ సంఘటన బుధవారం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని తెల్దారుపాడు గ్రామానికి చెందిన జాల చంద్రమ్మ (66), మల్లయ్య(లేటు) దంపతులకు ముగ్గురు కుమార్తెలు, కుమారుడున్నారు. కుమారుడు వీరన్న కూలి పనిచేస్తూ జీవిస్తున్నాడు. ఆయనకు పదేళ్లక్రితం వివాహం అయింది. భార్యను నిత్యం వేధిస్తుండటంతో పుట్టింటికి వెళ్లింది. ఆరు నెలల నుంచి వీరన్న మానసిక పరిస్థితి బాగాలేదు. నిత్యం వెకిలిచేష్టలతో కేకలు వేస్తూ వింతగా ప్రవర్తించేవాడు. మంగళవారంరాత్రి చంద్రమ్మను వీరన్న తీవ్రంగా కొట్టాడు. భయంతో ఆమె కుమార్తె సోమనబోయిన వెంకమ్మ ఇంటిలో నిద్రిస్తోంది. తెల్లవారుజామున అక్కడకు వెళ్లి గొంతు నులిమి గొడ్డలితో తీవ్రంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడిన ఆమెను వైద్య చికిత్స కోసం 108ద్వారా ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

ఘటనాస్థలాన్ని సందర్శించిన ఏసీపీ

వృద్ధురాలి హత్యఘటనపై బుధవారం రూరల్ ఏసీపీ సురేష్‌కుమార్, కూసుమంచి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.కిరణ్‌కుమార్ సందర్శించారు. స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిందితుడు వీరన్నను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కుమార్తె వెంకమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



చంద్రమ్మ(ఫైల్), నిందితుడు వీరన్న

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవరసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్ఎన్ఎన్	10	06


సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.
- 5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.
- 6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.
- ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.
- 7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.
- 10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.
- సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.

భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	19
వందగదుల సదనం	62	23
శ్రీరామ సదనం	18	11
టీటీడీ సదనం	26	05
సౌమిత్రి సదనం	30	09

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

నిత్య సేవలు ఇలా..

- తెల్లవారుజామున 4.30కి సుప్రభాతసేవ.
- 5.30 నుంచి 7గంటల వరకు బాలభోగం, నివేదన సేవాకాలం.
- ఉదయం 8.30 గంటల నుంచి 9.30 గంటల వరకు సహస్రనామార్చన.
- 8.30 నుంచి 11.30 వరకు, 12.30 నుంచి 1గంట వరకు, 3 నుంచి 8 గంటల వరకు మూల వరుల వద్ద అర్చన.
- 9.30 నుంచి మధ్యాహ్నం 11.30 వరకు నిత్య కల్యాణం.
- 11.30 నుంచి 12గంటల వరకు రాజభోగం.
- మధ్యాహ్నం 1 గంట నుంచి 3 గంటల వరకు ఆలయ తలుపులు మూస్తారు.
- రాత్రి 7గంటల నుంచి 8 వరకు దర్బారు సేవ.
- 8.30 నుంచి 9 గంటల వరకు నివేద బోగం అనంతరం పవళింపు సేవ. ఆ తర్వాత ఆలయం తలుపులు మూస్తారు.

ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో పంటల ధరలు (క్వింటాలుకు రూపాయల్లో)

పంట	కనిష్ఠం	నమూనా	గరిష్ఠం
పత్తి	3,200	4,300	5,000
మిర్చి	2,000	3,400	5,001
మిర్చి (తాలు)	1,000	1,200	1,500
కందులు	3,350	3,400	3,560
పెసలు	3,050	3,700	3,860
మొక్కజొన్న	1,490	1,490	1,490
బొబ్బర్లు	-	-	-
మినుములు	4025	4025	4025
వేరుశనగ	-	-	-






- ఖమ్మం స్పోర్ట్స్

ఉష్ణోగ్రత వివరాలు సెల్సియస్ డిగ్రీల్లో..

	కనిష్ఠం	గరిష్ఠం
ఖమ్మం	26	34
కొత్తగూడెం	27	33

పాలేరు, మధిరకు శ్రీరాంసాగర్ నీరు

- **ఆ నియోజకవర్గాల్లోని 75,262ఎకరాలకు అందించేలా సర్కారు కసరత్తు**
- **మంత్రి తుమ్మల కృషితో గోదావరి గలగలలు**
- **ఎస్సారెస్పీ రెండోదశకు మహర్దశతో చిగురిస్తున్న ఆశలు**
- **2018మార్చి నాటికి పనుల పూర్తికి ఆదేశాలు**



కూసుమంచి, తిరుమలాయపాలెం మండలాల్లోని ఎస్సారెస్పీ కాలువలు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి- ఖమ్మం)

ఖమ్మం జిల్లాలోని పాలేరు, మధిర నియోజకవర్గాల్లోని బీడు భూముల్లో గోదావరి గలగలలు వినిపించనున్నాయి. శ్రీరాంసాగర్ కాలువల ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరందించేందుకు సర్కారు చర్యలు చేపట్టింది. శ్రీరాంసాగర్ రెండో దశ ద్వారా పూర్వపు ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాలోని నాలుగులక్షల ఎకరాలకు సాగునీరందించే ఎస్సారెస్పీ రెండో దశ కింద మొత్తం రూ.1321 కోట్లతో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. 2018 మార్చి వరకు ఎస్సారెస్పీ రెండో దశ పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో యుద్ధ ప్రాతిపాదికన పనులు జరుగుతున్నాయి. కాకతీయ ప్రధాన కాలువ లైనింగ్ దెబ్బతినడం, పూడిక మూలంగా వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లోని కరువు పీడిత ప్రాంతాల్లో భూములకు సాగు నీరందడం లేదు. ఆయా ప్రాంతాల్లో సాగునీటిని అందించేందుకు ఈ మరమ్మతు పనులు ఉపయోప గడనున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష మేరకు నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు, జిల్లాకు చెందిన రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరారావు కృషితో 2018 నాటికి జిల్లాలో శ్రీరాంసాగర్ కాలువల ద్వారా గోదావరి నీరు జిల్లాలోని బీడు భూముల్లో పారనుంది. వచ్చే ఏడాది కాళేశ్వరం ప్రాజెక్టుతో ఎస్ఆర్ఎస్పీని అనుసంధానం చేయనున్నారు. ఎస్ఆర్ఎస్పీ ప్రధాన కాలువ సామర్థ్యం ఎనిమిదివేల క్యూసెక్కులు కాగా ప్రస్తుతం ఆరువేల క్యూసెక్కుల మించి పారలేదు. పూర్తి సామర్థ్యంతో నీటిని పారించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అలాగే ఎస్సారెస్పీ రెండో దశ కింద మిగిలిన కొద్ది పాటి కాలువల నిర్మాణాలను సైతం త్వరలో పూర్తి చేయనున్నారు.

ఖమ్మం జిల్లాలో 75,262 ఎకరాలకు...

దీంతో ఎస్ఆర్ఎస్పీ కాలువల ద్వారా జిల్లాలోని పాలేరు, మధిర నియోజకవర్గాలలో 75,262 ఎకరాలకు సాగునీరు అందనుంది. గత మూడేళ్లగా ఎస్ఆర్ఎస్పీ ఆయకట్టు చివరి భూములకు నీరందించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఎస్ఆర్ఎస్పీ పూర్తి ఆయకట్టైన 9.68 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని గతంలోనే సీఎం కేసీఆర్ ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. చివరి ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు ఇటీవల సమీక్ష సమవేశంలో ఆదేశించారు. శ్రీరాంసాగర్ దిగువ ప్రాంతంలో కాల్వల స్ట్రక్చర్ల లీకేజీని అరికట్టడం, డిస్ట్రిబ్యూటరీలు, మైనర్, సబ్‌మైనర్ కాలవలలోని శిథిలాలు పూడిక తీత లాంటి పనులు చేపడుతున్నారు. ఉపాధిహామీ పనులు కింద ఈ పనులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఎస్సారెస్పీ చివరి ఆయకట్టు అయిన ఖమ్మం జిల్లాలోని పాలేరు, మధిర నియోజకవర్గాలకు సాగునీరందనుంది.

ఎన్నెస్పీ ఎస్ఈగా సాయిబాబా బాధ్యతల స్వీకరణ



ఖమ్మం కలెక్టరేట్: ఎన్నెస్పీ ఎస్ఈగా సాయిబాబా బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటి వరకు అదనపు బాధ్యతలను నిర్వహించిన మంగలపూడి వెంకటేశ్వర్లు నుంచి ఆయన బాధ్యతలను తీసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వపు ఎస్ఈ వెంకటేశ్వర్లు, కల్లూరు ఈఈ నర్సింహారావు, కార్యాలయం సిబ్బంది నూతన ఎస్ఈ సాయిబాబాకు పుష్పగుచ్ఛాల్చి అభినందించారు. మానిటరింగ్ ఈఈగా నియమితులైన ఆర్ పుల్ల య్య కూడా బుధవారం బా. ధ్యత లను స్వీకరించారు.ఇప్పటి వరకు ఆయన డిప్యూటీ ఎస్ఈ గా పనిచేశారు. ఆయన ఆ పదవి నుంచి మా నిటరింగ్ ఈఈగా బాధ్యతలను చేపట్టారు.

కరువు తీరా..


నీటితో జలకళను సంతరించుకున్న జీళ్లచెరువు కొండాలమ్మ చెరువు

- ‘భక్తరామదాసు’తో తీరిన దశాబ్దాల నాటి నీటి వ్యధ
- పాలేరు ఆయకట్టులో ముమ్మరంగా సాగు పనులు..
- అన్నదాతల్లో ఆనందం..


కూసుమంచి సమీపంలో ట్రాక్టర్‌తో దమ్ము చేస్తున్న రైతు


నాట్లు వేస్తున్న దృశ్యం

కూసుమంచి: ఖమ్మం జిల్లాలో కరవు అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది పాలేరు నియోజకవర్గం. తలాపునే పాలేరు జలాశయం ఉన్నా.. తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాలు నిత్యం సాగునీటిసమస్యతో విలవిల్లాడేవి. ఆశించిన స్థాయిలో వానలు పడక.. దుర్భిక్ష పరిస్థితులు ఎదుర్కొనేవారు స్థానికులు. కానీ ఈ ఏడు ఆ పరిస్థితి మారింది. భక్తరామదాసు ప్రాజెక్టు నిర్మాణంతో నడి ఎండాకాలంలోనూ చెరువులు, కుంటలు నిండుకుండలను తలపించాయి. భూగర్భజలాలు మెరుగయ్యాయి. పాలేరు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న రోడ్లుభవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి, పట్టుదలతో అతి తక్కువ కాలంలో భక్తరామదాసును పూర్తిచేయించి... నియోజకవర్గాన్ని నీటి కరువు నుంచి గట్టెక్కించారు. దీంతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఫిబ్రవరిలో ప్రారంభించిన ఈప్రాజెక్టుతో పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం, కూసుమంచి, ఖమ్మం రూరల్ మండలాల్లోని చెరువులను, కుంటలను నింపారు. దానికి తోడు ఇటీవల వర్షాలు సమృద్ధిగా కురవడంతో అవి జలకళను సంతరించుకున్నాయి. దీంతో ఆయకట్టులోని అన్నదాతలు సాగుపనుల్లో నిమగ్నమయ్యారు. అయితే ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 58వేల ఎకరాలకు నీరందించాలని నిర్ణయించినా.. కాల్వల నిర్మాణం పూర్తికాకపోవడంతో ఆ విస్తీర్ణం కాస్త తగ్గే అవకాశం ఉంది.

63చెరువులకు భక్తరామదాసు నీరు

పాలేరు జలాశయం ద్వారా 1.256 టీఎంసీల నీటిని తరలించి పాలేరు నియోజకవర్గంలోని 63చెరువులను భక్తరామదాసు నీటితో నింపారు. జనవరి 23నుంచి ఏప్రిల్ 11 వరకు ఆన్ అండ్ ఆఫ్ విధానంలో 52 రోజులపాటు భక్తరామదాసు జలాలను చెరువులకు తరలించారు. తిరుమలాయపాలెం మండలంలో అత్యధికంగా 40చెరువులు, కూసుమంచి మండలంలో 18, ఖమ్మంరూరల్ మండలంలో 5 చెరువులను నింపారు.

సంతృప్తి కలిగింది : మంత్రి తుమ్మల



భక్తరామదాసు ప్రాజెక్టును నిర్మించి.. పాలేరు జలాలను ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నియోజకవర్గ రైతులకు అందించడం సంతృప్తి కలిగించింది. కరవునేలపై సాగర్ నీటి పరవళ్లతో పంటలు పండటంతో ఇక్కడి రైతుల ఆర్థిక పరిస్థితి ఎంతో మెరగవుతుంది. ఈ ఏడాది రెండుపంటలు పండుతాయి. భూగర్భజలాలు పెరగటంతో ఆరుతడి పంటలసాగుకు కూడా ఇబ్బందులుండవు. ప్రాజెక్టు ద్వారా కాల్వల్లో నీరు ప్రవహిస్తున్నప్పుడు రైతుల కళ్లలో చెప్పలేని ఆనందాన్ని చూశా.

చరిత్రలో నిలిపారు...
ఐతగాని రామకోటి, జీళ్లచెరువు



ఏడాదిలో భక్తరామదాసును పూర్తిచేయించి చరిత్రలో నిలిపారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఆ నీటితో చెరువులన్నీ నింపారు. వేసవిలో కొంతనీరు తగ్గినా ఇటీవలి వర్షాలకు అలుగులు పడ్డాయి. దీంతో చెరువులకింద పూర్తిస్థాయిలో భూములు సాగులోకి వస్తాయి. తుమ్మల చిత్తశుద్ధి వల్లే నీళ్లు చూడగలిగాం.

రెండు పంటలకు భరోసా
బాలబోయిన సీతారాములు, జీళ్లచెరువు



నాకు కొండాలమ్మ చెరువుకింద రెండెకరాలుంది. ఒకప్పుడు వర్షాలు కురిస్తే తప్ప చెరువు నిండేది కాదు. ఇప్పుడు రెండు పంటలకు సమృద్ధిగా నీళ్లు అందుతాయనే భరోసా వచ్చింది. దశాబ్దకాలం క్రితం చె రువు నిండినట్లు గుర్తు. మళ్లీ భక్తరామదాసు ప్రాజెక్టు పుణ్యమా మళ్లీ ఇప్పుడు నిండింది.

నాలుగెకరాలు సాగుచేస్తున్నా
దొంతగాని వీరబాబు



నాకు చెరువు కింద నాలుగెకరాల పొలం ఉంది. పదేళ్లగా నీరు రాకపోవడంతో బీడుగానే ఉంది. ఖరీఫ్‌నకు చెరువునుంచి తూము ద్వారా నీరు విడుదల చేయడంతో ఇప్పుడు మళ్లీసాగుచేస్తున్నా. రెండు పంటలకు నీళ్లు సమృద్ధిగా అందే అవకాశం ఉంది. అసలు నీళ్లు వస్తాయని అనుకోలేదు.

పంటకాలువలకూ మరమ్మతులు చేశారు
కొండ నాగేశ్వరరావు



జీళ్లచెరువు కొండాలమ్మ చెరువుకు భక్తరామదాసు నీళ్లు రావడంతో జలకళ ఉట్టిపడుతుంది. పంటకు నీరు విడుదల చేయడంతో ఆనందంగా ఉంది. పంటకాలువలు శుభ్రం చేశారు. నీటివిడుదలను ఆన్‌అండ్ ఆఫ్ సిస్టంలో ఉదయం విడిచి, సాయంత్రం కట్టేస్తే ఉన్న నీళ్లు మూడుపంటలకు సమృద్ధిగా నీరందుతాయి.

ముమ్మరంగా వరినాట్లు

- నిండుకుండల్లా ‘పేట’ మండలంలోని చెరువులు..
- పొలం పనుల్లో రైతులు


నిండుకుండలా అశ్వారావుపేట మండలంలోని వెంకమ్మ చెరువు

అశ్వారావుపేట టౌన్: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. అన్నదాతలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. వరి, పత్తి సాగులో రైతులు తీరికలేకుండా ఉన్నారు. మండలంలోని వెంకమ్మ చెరువు, అనంతారం ఊర చెరువు, బండారుగుంప ప్రాజెక్టు, మొద్దులమడ చెరువు, నారాయణపురం, గుమ్మడివల్లి ప్రాంతాల్లో చెరువులు, పెదవాగుప్రాజెక్టు పూర్తిగా నిండి జలకళను సంతరించుకున్నాయి. దీంతో ఆయా ప్రాంతాల్లో రైతులు వరినాట్లను ముమ్మరం చేశారు. మండలంలో అధికంగా వెంకమ్మ చెరువు కింద వరినాట్లు వేస్తారు. దాదాపు రెండు వేల ఎకరాల ఆయకట్టు ఈ చెరువు కింద ఉన్నది. మండలంలో దాదాపు ఎనిమిది వేల ఎకరాల్లో వరి సాగయినట్టు అంచనా. నాట్లు విస్తారంగా వేస్తుండటంతో కూలీలకు డిమాండ్ పెరిగింది. ఎకరం నాటు వేసినందుకు రూ. 1800 నుంచి రూ. 2000 వరకు రైతులు చెల్లిస్తున్నారు.


వెంకమ్మ చెరువు కింద నాట్లు వేస్తున్న మహిళలు

మార్పిడితో మరోజన్మ

- దాతృత్వంతో ఆయుష్షు



మనిషి ప్రాణానికి అత్యంత ప్రధానమైనది గుండె. అది పాడైపోతే జీవం ఉండదనేది మొన్నటి మాట.. కానీ నేడు సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న రోజుల్లో వైద్యుల అద్భుత సృష్టి తోడై గుండె మార్పిడి విధానం తెరపైకి వచ్చింది. ఈ విధానంతో చాలా మంది హృదయం పాడై బాధపడుతున్న వారికి మార్పిడి విధానంతో వైద్యులు ఆయుష్షు పోస్తున్నారు. 1967 సంవత్సరంలో తొలిసారి ఈ ప్రక్రియ జరగ్గా దేశంలో ఇప్పటికే పలు ఆస్పత్రుల్లో ఈ విధానంతో గుండెమార్పిడి చేసి విజయవంతమయ్యారు.

ఆంధ్రజ్యోతి, ఖమ్మం

నేడు జాతీయ గుండెమార్పిడి దినోత్సవం

(ఆంధ్రజ్యోతి - ఖమ్మం)

మనిషి ప్రాణానికి అత్యంత ప్రధానమైనది గుండె. అది పాడైపోతే జీవం ఉండదనేది మొన్నటి మాట.. కానీ నేడు సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న రోజుల్లో వైద్యుల అద్భుత సృష్టి తోడై గుండె మార్పిడి విధానం తెరపైకి వచ్చింది. ఈ విధానంతో చాలా మంది హృదయం పాడై బాధపడుతున్న వారికి మార్పిడి విధానంతో వైద్యులు ఆయుష్షు పోస్తున్నారు. 1967 సంవత్సరంలో తొలిసారి ఈ ప్రక్రియ జరగ్గా దేశంలో ఇప్పటికే పలు ఆస్పత్రుల్లో ఈ విధానంతో గుండెమార్పిడి చేసి విజయవంతమయ్యారు.

కొత్త గుండె ఎలా..?

గుండె మార్పిడి విధానంపై అందరికీ అవగాహన పెంచడానికి ఏటా జాతీయ గుండెమార్పిడి దినోత్సవాన్ని నిర్వహిస్తారు. అందుకోసమే ఏటా ఆగస్టు 3న జాతీయ గుండెమార్పిడి దినోత్సవాన్ని నిర్వహిస్తారు. కొందరు ప్రమాదాల్లో తలకి దెబ్బ తగిలో, మెదడులో రక్తనాళాలు చిట్లో, బ్రెయిన్ డెడ్ అవుతారు. ఈ విపత్తులోకి వచ్చిన వాళ్లని సాధారణంగా వెంటిలేటర్ మీద ఉంచి కృత్రిమ శ్వాసను కలిగిస్తుంటారు. ఈ దశలో ఆ రోగి అవయవదానానికి దగ్గర బంధువులు అంగీకరిస్తే ఆ గుండెను గుండె పూర్తిగా దెబ్బతిన్న వాళ్లకు అమర్చవచ్చు. దాత గుండె ఆరోగ్యంగా ఉండాలి. స్వీకర్త గుండె పరిణామంలో సమానంగా ఉండాలి. దాత గుండెని తీయడం దగ్గర నుంచి గంటలోగా స్వీకర్తకు అమర్చి కొట్టుకొనేలా చూడాలి. ఆ గుండె రిజెక్ట్ కాకుండా రోగనిరోధక శక్తిని తగ్గించడానికి మందులు ఇస్తారు. ఇన్‌ఫెక్షన్స్ రాకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. వివిధ రక్త పరీక్షలు, ఇతర పరీక్షలు చేసి కానీ గుండె మార్పిడికి రెండు వైపులా అనుకూలమే అనే నిర్ధారణకు వస్తారు. గుండె స్థితిని తెలుసుకోవడానికి ఈఈజీ, ఈకేజీ, కార్డియాక్ వంటి పరీక్షలు చేస్తారు. ఇతరుల గుండని మార్పిడి చేస్తారు కావట్టి అది రిజెక్ట్ కాకుండా రోగ నిరోధక శక్తిని తగ్గించే మందులు జీవితాంతం వాడాలి. మొదటి ఆరు నుంచి 12 నెలలపాటు గుండె కండరాల నుంచి చిన్న ముక్కను తీసి బయాప్సీ చేస్తారు. గుండె మార్పిడి జరిగిన వారిలో 80శాతం మందికి రెండు సంవత్సరాల జీవితం పొడిగింపు అవుతుంది. రిజెక్ట్ కాకుండా ఎంత జాగ్రత్త పడితే జీవితం అంతగా పెరుగుతుంది.

తొలిసారి మార్పిడి జరిగిన క్షణాలు..

గుండె పాడైతే మరోదారే లేని రోజుల్లో గుండెను మార్పిడి చేసి వైద్యశాస్త్ర చరిత్రలో అరుదైన ఘట్టాన్ని ఆవిష్కరించారు దక్షిణాఫ్రికా వైద్యులు. ఈ చారిత్రక ఘటన జరిగింది 1967ఆగస్టు3న. డాక్టర్ క్రిస్టియన్ బెర్నార్డ్ నేతృత్వంలో వైద్యుల బృందం కేప్‌టౌన్‌లో 53యేళ్ల లూయిస్ హస్కీకి గుండె మార్పిడి చేశారు. ఈ ఆపరేషన్ విజయవంతమైంది. అయితే లూయిస్ 18రోజులే బతకడం విషాదం. ఈ శస్త్ర చికిత్స కంటే ముందు అమెరికన్ శాస్త్రవేత్తలు దీని పై చాలా పరిశోధనలు చేశారు. 1958లో ఓ కుక్కకు విజయవంతంగా గుండె మార్పిడి కూడా చేశారు. కాలిఫోర్నియాలోని స్టాన్ ఫోర్ట్ యూనివర్శిటీలో ఈ ఆపరేషన్ చేశారు. అయితే మనుషుల్లో గుండె మార్పిడి చేశారు.

ఎప్పుడు చేయాలంటే..

హృదయ స్పందనలో మార్పులు ఉన్నప్పుడు గుండె కండరాల వ్యాధితో బాధపడుతున్నప్పుడు, కంజేస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్‌కుదారి తీసినప్పుడు, పుట్టుకతో తీవ్రమై గుండె లోపాలుండే ఆపరేషన్‌తో నయం చేయలేని స్థితిలో ఉన్నవారికి తప్పని సరిగా గుండె మార్పిడి చేయాల్సి ఉంటుంది.

మన దేశంలోనూ..

2014 సెప్టెంబర్ 3న చెన్నైలో డాక్టర్లు గుండె మార్పిడి విధానాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. బెంగళూరులో యాక్సిడెంట్ అయిన మహిళను హాస్పటల్‌కు తీసుకెళ్లి ట్రీట్‌మెంట్ అందించారు. ఆమె బ్రెయిన్ డెడ్ అని నిర్ధారించిన తరువాత డాక్టర్లు చావుబతుకుల మధ్య ఉన్న మరో వ్యక్తికి గుండెను అమర్చారు. ఈ విజయవంతమైంది. తాజాగా 2016మే 20న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో గుండె మార్పిడి విధానం ద్వారా ఓ యువకుడికి ప్రాణం పోశారు.





కొత్తగూడెం మహిళకు మహారాష్ట్ర యువకుడి గుండె

కొత్తగూడెం మేదరబస్తీకి చెందిన సంకా మురళి ప్రభుత్వ టీచర్. ఆయన భార్య పద్మ గుండె జబ్బుతో బాధపడగా.. గుండెమార్పిడి ఒక్కటే పరిష్కారమని వైద్యులు చెప్పారు. కాగా దానికి రూ.16 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. అయితే అతని దగ్గర అంత నగదు లేకపోవడంతో ఆస్తి అమ్మి గుండె మార్పిడి చేయించాలని నిర్ణయించుకున్నాడు. అనంతరం జీవన్‌దాన్‌లో రిజిస్టర్ చేసుకుని గుండె కోసం వేచిచూశారు. కాగా 2015 మార్చి 30న యశోద ఆసుపత్రిలో పద్మకు మహారాష్ట్ర యువకుని గుండెను అమర్చారు. గుండెను సేకరించిన వైద్యుల బృందానికి హైద్రాబాద్ ఆసుపత్రికి చేరుకునే సమయంలో హైద్రాబాద్ ట్రాఫిక్ పోలీసులు సహకారం అందించడంతో ఆపరేషన్‌ను విజయవంతం చేశారు వైద్యులు. అలా ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 250 గుండె మార్పిడి శస్త్రచికిత్సలు జరగ్గా తెలుగురాష్ట్రాల్లో 20 వరకు జరిగాయి.

● గుండె మార్పిడి అవసరాన్ని గుర్తిస్తారు?

రోగి గుండె జబ్బుతో ఆసుపత్రిలో చేరిన తర్వాత వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. 60 శాతం కంటే తక్కువ బలహీనంగా గుండె ఉన్నప్పుడు ఆ రోగికి గుండె మార్పిడి చేయాలని సూచిస్తారు. గుండె రక్తాన్ని పంప్ చేసే శక్తిని ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటారు.

● ఎంత వరకు ఖర్చు అవుతుంది?

సాధారణంగా గుండె మార్పిడికి రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఖర్చవుతుంది. ఇది అందరూ భరించలేని ఖర్చు.

● మార్పిడి తర్వాత ఎంతకాలం జీవిస్తారు?

గుండె మార్పిడి తర్వాత ఆ వ్యక్తి జీవితకాలం 15 నుంచి 20 సంవత్సరాల వరకు ఉంటుంది. వారి జీవితం గతంలో కంటే భిన్నంగా ఉంటుంది. మందులు వాడుతుండాలి.

● మార్పిడికి ప్రత్యేక పరికరాలున్నాయా?

అవసరం లేదు. గుండె మార్పిడి కూడా సాధారణ ఆపరేషన్‌లాగానే జరుగుతుంది. అన్ని ఆపరేషన్లలో వినియోగించినట్టే ఇందులో కూడా కొన్ని దిగుమతి చేసుకున్న ఉపకరణలను వాడతారు.

● ఆపరేషన్‌కు ముందు వైద్యులు ఒత్తిడికి లోనవుతారా?

అలాంటిదేమీ ఉండదు. రోజువారి విధుల్లోనే గుండె మార్పిడి కూడా జరుగుతుంది. అన్ని ఆపరేషన్లలో తీసుకునే శ్రద్ధ, జాగ్రత్తలే తీసుకుంటారు. రోగికి మాత్రం కొంత ఆందోళన ఉంటుంది. కొత్త గుండె ఎలా ఉంటుంది? సరిపోతుందా లేదా..? ఆ తర్వాత పరిణామాలపై కలతపడడం జరుగుతుంటుంది. అలాంటప్పుడు వారికి నిపుణులతో కౌన్సెలింగ్ చేయిస్తారు.

● ఎంతమంది వైద్యులు అవసరం ఉంటుంది?

గుండె మార్పిడి ఆపరేషన్ కోసం మొదట దాత నుంచి గుండె సేకరించాలి. ఆ సమయంలో ఒక ప్రధాన సర్జన్, మరో సహాయక వైద్యుడు అవసరం. అలాగే గుండెను అమర్చే సమయంలో ఒక ప్రధాన సర్జన్, ఇద్దరు సహాయకులు, ఇద్దరు, ముగ్గురు నర్సులు సహాయపడదారు.

● గుండెను ఎలా తరలిస్తారు?

ప్రత్యేక సదుపాయాలు ఏమీ అవసరం లేదు. ఒక యంత్రం ఉంటుంది కానీ అది చాలా ఖరీదైనది. అందువల్ల ఇప్పటి వరకు మనదేశంలో సాధారణ ఐస్‌బాక్స్‌లో ఉంచే గుండెను తరలిస్తున్నారు. కొత్తగూడెం మహిళకు కావాల్సిన గుండెను బెంగళూరు నుంచి అలాంగే తీసుకొచ్చారు. అయితే ఐస్‌లో నాలుగు గంటల కంటే ఎక్కువ సమయం ఉండకూడదు.

దారి కనుక్కోండి



ఔనా!

బంగారం నిల్వలు ఎక్కువగా ఉన్న దేశాల్లో భారతదేశ స్థానం 11.



చెప్పగలరా?

సూదిలో ఉన్నా కానీ దూదిలో లేను
చరణంలో ఉన్నా కానీ మరణంలో లేను
నరంలో ఉన్నా కానీ వరంలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?



ప్రతి వంద మందిలో..

ప్రపంచంలో ప్రతి విషయమూ వింతే. మనుషుల రంగు నుంచి తినే తిండి దాకా అన్నింటి గురించి అందరికీ ఆసక్తే. ప్రపంచంలో ఎన్ని ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు ఉన్నాయి? ఎంతమంది కాలేజీ విద్యను అభ్యసిస్తున్నారు? కంప్యూటర్లు ఎంతమంది కలిగి ఉన్నారు?

ప్రపంచాన్ని ఓ గ్రామంగా ఊహించుకుంటే..
అందులో ఉన్నది ఓ వంద మంది అయితే..



లైంగికత

మహిళలు - 52
పురుషులు - 48




కంప్యూటర్

కంప్యూటర్ కలిగి ఉన్నవాళ్లు - 7
లేని వాళ్లు - 93



మేని ఛాయ (స్కిన్ కలర్)

తెలుపు - 30
తెలుపు రంగు కాకుండా - 70



జాతీయత

ఆసియన్లు - 61
యూరోపియన్లు - 12
ఆఫ్రికన్లు - 13
ఉత్తర/ దక్షిణ అమెరికన్లు - 13
ఆస్ట్రేలియా, పసిఫిక్ ఐలాండ్స్ వాసులు - 1



విద్య

కాలేజీ విద్య
అభ్యసిస్తున్న వారు - 1
హైస్కూలింగ్‌తో ఫుల్‌స్టాప్ పెట్టినవాళ్లు - 99




హెచ్ఐవీ (హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్)

సోకిన వాళ్లు - 1
హెచ్ఐవీ లేనివాళ్లు - 99




ఆహారం

స్థూలకాయం(ఓవర్ వెయిట్) - 15
ఎప్పుడూ సంపూర్ణంగా ఆహారం తీసుకునేవాళ్లు - 30
అసంపూర్ణ ఆహారం తీసుకునేవాళ్లు - 50
సరైన సమయానికి ఆహారం దొరకనివాళ్లు - 20
పోషకాహార లోపంతో మరణించిన వారు - 1




స్వేచ్ఛ

స్వాతంత్ర్యంగా ఉన్నోళ్లు - 52
స్వేచ్ఛగా మాట్లాడలేని వాళ్లు - 48
(చిత్రవధ, జైలు శిక్ష, మరణ శిక్ష వంటి కారణాలతో వీళ్లు సరిగా మాట్లాడలేరు)



అక్షరాస్యత

అక్షరాస్యులు - 86
నిరక్షరాస్యులు - 14



విద్యుత్

విద్యుత్ ఉన్న ప్రాంతాలు - 76
కరెంటు లేని ప్రాంతాలు - 24



నవ్వుల్ నవ్వుల్



వీరేందర్ : నేను ఏడాదికోసారి కచ్చితంగా రక్తదానం చేస్తాను రా!
మిస్టర్ మేధావి : దానికి అంత గొప్పగా చెప్పుకుంటున్నావా? నేనైతే ప్రతిరోజూ చేస్తాను ఏమనుకున్నావో!
వీరేందర్ : అలా ఎలా చేస్తావు రా?
మిస్టర్ మేధావి : నేను చేసేది దోమలకు రా!
వీరేందర్ : !!!!!!!!!!

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. గంభాభూ ....
2. లఆస్యం ....
3. మాదంప్ర ....

మీకుతెలుసా?

రోజూ మనదేశంలో తిరిగే రైళ్ల సంఖ్య దాదాపుగా 12,000




జవాబులు

చెప్పగలరా? : సూచన
జంతర్ మంతర్ : 1. భూభాగం 2. ఆలస్యం 3. ప్రమాదం

రంగులు వేయండి



బొమ్మ గీయండి



పదాలు కనుక్కోండి



ఐసీడీఎస్‌లో 'ఆన్‌లైన్' లొల్లి..

● పని తప్పించుకుంటున్న అధికారులు ● భారాన్ని అంగన్‌వాడీలపై వేస్తున్న వైనం
● వచ్చిన నిధులనూ మింగేస్తున్నారని ఆరోపణలు ● అదనపు బాధ్యతలతో కార్యకర్తలు విలవిల

ఖమ్మం కమాన్‌బజార్: కొందరు ఐసీడీఎస్ అధికారుల తీరు చూస్తుంటే.. అంతా దోపిడే అన్నచందంగా తయారైందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే చిన్నారులకు, బాలింతలకు అందించే పౌష్టికాహారంలో అవకతవకలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో.. కొత్తగా 'ఆన్‌లైన్' లొల్లి మొదలైంది. ఇప్పటికే ఎన్నో లోపాలతో నడుస్తున్న అంగన్‌వాడీ వ్యవస్థలో కొందరు అధికారుల తీరు.. అంగన్‌వాడీ కార్యకర్తలకు తలకు మించిన భారంగా మారింది. తాము చేయాల్సిన పనులను.. సిబ్బందికి పురమాయిస్తున్నారని, ఫలితంగా అంగన్‌వాడీలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

కొత్తకోణం...

అసలు ఆరోపణల మధ్య సాగుతున్న ఐసీడీఎస్ ప్రయాణంలో.. కొత్తకోణం మొదలైంది. ఆ శాఖలో జరుగుతున్న ఆన్‌లైన్ దోపిడీ చర్చనీయాంశంగా మారింది. అంగన్‌వాడీలో జరుగుతున్న దోపిడీనికి అరికట్టేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆన్‌లైన్ విధానం అభాసుపాలైంది. అంగన్‌వాడీలో ప్రతీది ఆన్‌లైన్‌లో పొందుపర్చాల్సిందే. ఇక్కడే కొందరు అధికారులు చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారని పలువురు అంగన్‌వాడీలు అంటున్నారు. ఆన్‌లైన్ చేయాల్సిన భాధ్యత అధికారులదే కానీ అంగన్‌వాడీలతో ఆన్‌లైన్ పనులు చేయిస్తున్నారని అంటున్నారు. అంగన్‌వాడీ టీచర్లు కేంద్రాలను వదిలి నెట్‌సెంటర్ల చుట్టూ తిరగాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్ విధానానికి ప్రభుత్వం నిధులుకూడా అందిస్తోంది. అవి అధికారులే దండుకుంటున్నారని పలువురు అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెట్‌సెంటర్లలో పడిగాపులు కానీ సొంత డబ్బులతో ఆన్‌లైన్ చేయాల్సి వస్తోందని.. పలువురు అంగన్‌వాడీలు బహిరంగంగానే విమర్శిస్తు న్నారు. అంగన్‌వాడీల ద్వారా అందించే సేవలను నాలుగు విభాగాల్లో ఆన్‌లైన్ చేస్తుంటారు.

● న్యూట్రిషన్ అండ్ హెల్త్ ట్రాకింగ్ సిస్టమ్ (ఎన్‌హెచ్‌టీఎస్)

ఇందులో పిల్లలు, గర్భిణులు బాలింతల నూతన రిజిస్ట్రేషన్లు పొందుపరుస్తారు. వారికి అందించే అన్నిరకాల సేవలు పొందుపరుస్తారు. ఆన్‌లైన్‌లో లబ్ధిదారుల పేరు క్లిక్ చేస్తే వారు పొందిన సేవలు, ఆరోగ్యానికి సంబంధించిన వివరాలు అనీ అందులో ఉంటాయి.

● మంత్లీ ప్రోగ్రస్ రిపోర్ట్ (ఎంపీఆర్)..

నెలలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించిన సేవలు అన్ని విభాగాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని పొందుపరుస్తారు.

● ఫుడ్ కన్సలేషన్ రిపోర్ట్ (ఎఫ్‌సీఆర్)..

ప్రతీ కేంద్రానికి సంబంధించిన ముగింపు నిలువ ఎంత అన్నది పొందుపర్చాల్సి ఉంటుంది. దీంతో ఎంత మంది పిల్లలు, గర్భిణులు, బాలింతలు ఉన్నారో లెక్కగట్టి డైరెక్టరేట్ ద్వారా తదుపరి రేషన్ వస్తుంది.

● బడ్జెట్ ఎస్టిమేషన్ మానిటరింగ్ సిస్టమ్ (బీఈఎమ్మెస్)

ఇందులో అన్నిరకాల సేవలకు సంబంధించిన బిల్లులు పొందుపరుస్తారు. పాలు, ఆకుకూరలు, సెంటర్ల అద్దెలు, ఇతర బిల్లులు ఆన్‌లైన్ చేస్తారు.

ప్రతీ కేంద్రానికి రూ.900

ఇన్ని రకాల సేవలు ఆన్‌లైన్‌లో పొందుపరిచేందుకు ఏడాదికి ప్రభుత్వం ప్రతీ కేంద్రానికి రూ.900 అందిస్తుంది. కానీ ఆన్‌లైన్ విధానానికి అంగన్‌వాడీలు సంవత్సరానికి రూ.3వేలు ఖర్చవుతుంది. ఆ ఖర్చంతా అంగన్‌వాడీలే భరిస్తున్నారు. రవాణా ఖర్చులు, భోజన ఖర్చులు అదనంగా ఉంటాయి. ప్రతీ నెల అంగన్‌వాడీలు నెట్‌సెంటర్ల చుట్టూ తిరుగుతున్నారు. జిల్లాలో 1896 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. రెండేళ్లుగా అంగన్‌వాడీలకు ఆన్‌లైన్‌డబ్బులు ఇవ్వటం లేదంటే రూ.34లక్షల మేర అధికారులు దండుకుంటున్నారనే విమర్శలు న్నాయి.

డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేసుకోవాలి...

అంగన్‌వాడీలు కేంద్రాల ద్వారా అందించిన సేవల వివరాలను వారి సూపర్‌వైజర్లకు అందచేయాలి, వారు ఆ వివరాలను ప్రాజెక్టు అధికారి వద్దకు తీసుకెళ్లి కార్యాలయంలో సదరు అధికారి సమక్షంలో ఆన్‌లైన్ చేసుకోవాలి. దీనికి ఇద్దరు డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటుచేసుకోవాలని ప్రభుత్వమే చెబుతోంది. కానీ చాలా ప్రాజెక్టుల్లో డాటా ఎంట్రీ ఆపరేటర్లే లేని పరిస్థితి ఉంది. ఖమ్మం కేంద్రంగా ఉన్న అర్బన్ ప్రాజెక్టుకు ఆపరేటర్లులేరు. దీంతో ఆన్‌లైన్ భారం అంగన్‌వాడీల మీదే పడుతోంది. కానీ డబ్బులు మాత్రం వారి చేతికి అందని పరిస్థితి ఉంది. పై అధికారులు జిల్లాకేంద్రంలో ఉన్న అర్బన్‌ప్రాజెక్టు గురించి పట్టించు కోకపోవటంపై పలు విమర్శలకు తావిస్తోంది. ప్రాజెక్టు అధికారులు కొన్ని సేవలను డాటా ఎంట్రీ ఆపరేటర్లతో కాకుండా తమ బంధువులతో చేయించి అదనపు బిల్లులు అందిస్తున్నారని పలువురు అంటున్నారు. అధికారులు చేయాల్సిన పనులును అంగన్ వాడీలు చేయటంతో కేంద్రాలపై దృష్టి సారించటంలేదని పలువురు అంటున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా డాటా ఎంట్రీ ఆపరేటర్లను ఏర్పాటు చేసుకొని అదనపు భారాన్ని తగ్గించాలని పలువురు కోరుతున్నారు.

వెబ్‌ల్యాండ్ ఆధారంగా..
వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలి

● ఖమ్మం కలెక్టర్ లోకేష్ కుమార్



సమావేశానికి హాజరైన బ్యాంకుల మేనేజర్లు, ఇన్‌సెట్‌లో కలెక్టర్

ఖమ్మంటౌన్: జిల్లాలో వెబ్‌ల్యాండ్ ఆధారంగానే వ్యవసాయ రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ డీఎస్ లోకేష్ కుమార్ బ్యాంకర్లకు సూచించారు. జిల్లాలో నకిలీ భూ పట్టాలతో జరిగిన సంఘటనలపై బుధవారం సాయంత్రం కలెక్టర్ వివిధ బ్యాంకుల నియంత్రణ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వ్యవసాయ రుణాల మంజూరుకు టైటిల్ డీడ్స్‌ను పరిగణలోకి తీసుకోరాదని బ్యాంకర్ల కు సూచించారు. సీసీఎల్‌ఏ, ఎస్‌ఎల్‌బీసీ గైడ్ లైన్స్ తప్పనిసరిగా పాటించి తాజా రుణాల మంజూరులో నిర్దేశించిన శాతానికి మించి ఇవ్వరాదన్నారు. బ్యాంకు నియంత్రణాధికారులు తమ పరిధిలోని అన్ని బ్రాంచ్‌లను తప్పని సరిగా సందర్శించి వ్యవసాయ రుణాలపై బ్యాంకర్లతో సమీక్షించాలని కోరారు. త్వరలోనే జిల్లాలోని అన్ని బ్యాంకుల బ్రాంచ్ అధికారులకు వర్క్ షాప్ నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో రెవెన్యూ, రికార్డులన్నింటినీ నవీకరణ చేస్తున్నామని రాబోయే సీజన్ నుండి ప్రభుత్వం ఎకరాకు రూ. 4వేలు రైతులకు అందించనున్న నేపథ్యంలో బ్యాంకు అధికారులు రుణాలు పొందిన రైతుల సమగ్ర నివేదికను అందుబాటులో ఉంచాలని సూచించారు. నూతన రెవెన్యూ, డాక్యుమెంటేషన్, తాజా రికార్డులను వెబ్ ల్యాండ్‌ను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇటీవల జరిగిన నకిలీ పాసు బుక్కుల సంఘటనలో బాధ్యులను అదుపు లోనికి తీసుకున్నట్లు కలెక్టర్ లోకేష్ కుమార్ తెలిపారు. సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ శిరపాణి నాయక్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, నియంత్రణ అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో చేప పిల్లల
పెంపకానికి ప్రణాళికలు

● వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి తలసాని

టౌన్: జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులు, కుంటల్లో చేప పిల్లల పెంపకానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని పశుసంవర్థక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కలెక్టర్లకు సూచించారు. గొర్రెల పంపిణీ, మత్స్యశాఖ కార్యక్రమాలపై బుధవారం సాయంత్రం మంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లబ్ధిదారులకు పంపిణీ చేసిన గొర్రెలకు టీకాలు వేయడంతో పాటు బీమా సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గొర్రెల ఆరోగ్య పరిరక్షణకు నియోజకవర్గానికి ఒక వాహనాన్ని సీఎం కేటాయిస్తారన్నారు. ప్రతీ జిల్లాలో చేపపిల్లల కొనుగోలు కమిటీల ఆధ్వర్యంలో ఈ ప్రొక్యూర్ మెంట్ విధానం టెండర్ల ప్రక్రియ ద్వారా ధరలు నిర్ణయిస్తారని అన్నారు. చేప పిల్లల నాణ్యత విషయంలో రాజీ పడమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లోకేష్‌కుమార్ మాట్లాడారు. గొర్రెల పంపిణీ పథకం కింద జిల్లాలో 866 యూనిట్లు గ్రౌండ్ చేశామన్నారు. వాటికి బీమా సౌకర్యం కల్పించడంతో పాటు టీకాలు వేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. చేప పిల్లల పెంపకానికి సంబంధించి జిల్లాలో 2017-18 సంవత్సరానికి 3.78 కోట్ల చేప పిల్లల పంపిణీకి టెండర్ల ప్రక్రియ పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పశు సంవర్థక శాఖ జేడీ నర్సింహులు, మత్స్య శాఖ జిల్లా అధికారి హనుమంతరావు పాల్గొన్నారు.

విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు

● ఐటీఐ పరీక్షల విజిలెన్స్ అధికారి వేల్పుల విజేత



ఖమ్మం ఎడ్యుకేషన్: ఐటీఐ పరీక్షలు జిల్లాలో మూడు కేంద్రాల్లో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 13 కేంద్రాల్లో జరుగుతున్నాయని జిల్లా ఉపాధి కల్పనాధికారి, ఐటీఐ పరీక్షల విజిలెన్స్ అధికారిణి వేల్పుల విజేత అన్నారు. బుధవారం ఆమె నగరంలోని ప్రభుత్వ ఐటీఐలో విలేకరులతో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ఐటీఐ పరీక్షలు గత నెల 31వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయని అన్నారు. మూడు రోజులు సప్లిమెంటరీ పరీక్షలు జరిగాయన్నారు. రేపటి నుంచి రెగ్యులర్ విద్యార్థుల కోసం పరీక్షలు జరుగుతాయని అన్నారు. జిల్లా నుంచి రెండు వేల మంది విద్యార్థులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి 4150 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని ఆమె తెలిపారు. గురువారం నుంచి జరుగనున్న పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థులకు ఇబ్బందులకు గురి చేస్తే తీవ్ర చర్యలుంటాయని ఆమె అన్నారు. విషయాన్ని కలెక్టర్, డైరెక్టర్ ఎంప్లాయిమెంట్ దృష్టికి తీసుకెళ్లి కళాశాల గుర్తింపు సైతం రద్దు చేయిస్తామని హెచ్చరించారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ లేకుండా, జిల్లా ప్రతిష్టని పెంచేలా ఈ పరీక్షలను నిర్వహించాలని ఆమె కోరారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

● అథ్లెటిక్స్ పోటీల ప్రారంభోత్సవంలో భద్రాద్రి జిల్లా అధికారి వెంకటరంగయ్య



అథ్లెటిక్స్ విజేతలతో ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ సభ్యులు

కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటరు: క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయని యువజన క్రీడల సర్వీసులశాఖ జిల్లా అధికారి వెంకటరంగయ్య పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సింగరేణి ప్రకాశం మైదానంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తోందన్నారు. అనంతరం క్రీడల ముగింపు సమావేశంలో విజేతలకు పతకాలతోపాటు ప్రశంసాపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ అశోక్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు జీవీకే. మనోహర్, కార్యదర్శి కె. మహీధర్, అథ్లెటిక్స్ కోచ్‌లు ఎండి. గౌస్, వి. సునీల్, బి. హన్మంతరావు, ఆర్.రాజేందర్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయురాలు సావిత్రి, కృష్ణకుమారి, ఉమ్మడి జిల్లా క్రీడాకారులు పాల్గొన్నారు.

విజేతలు వీరే..


అండర్ 20 బాలుర షాట్‌పుట్ విభాగంలో బి. పవన్ (ప్రథమ), కె. జగదీష్ (ద్వితీయ), అండర్ -18 బాలుర విభాగంలో ఆర్. రమేష్ (ప్రథమ), సాయి గణేష్ (ద్వితీయ), అండర్ -16 బాలుర విభాగంలో పి. వేణు (ప్రథమ), దుర్గా ప్రసాద్ (ద్వితీయ), అండర్- 14 బాలుర విభాగంలో బి. శ్రీకాంత్ (ప్రథమ), బి. రవీందర్ (ద్వితీయ), అండర్ 20, బాలుర విభాగంలో 800మీటర్ల పరుగులో కే. అన్వేష్ (ప్రథమ), ఆర్. కోటేష్ (ద్వితీయ), అండర్ -18 బాలుర విభాగంలో కె. నవీన్ (ప్రథమ), ఎం. నందాకిషోర్ (ద్వితీయ), అండర్-16 బాలురవిభాగంలో వి.రాజు(ప్రథమ), వై. వెంకటకృష్ణ (ద్వితీయ), అండర్-20 బాలికల 800మీటర్ల పరుగుపందెంలో వై. శ్రావణి (ప్రథమ),ఎస్. స్వరూప (ద్వితీయ), అండర్- 16విభాగంలో ఎస్.సంధ్య (ప్రథమ), శ్రీలత (ద్వితీయ), అండర్ -12 బాలుర విభాగంలో లాంగ్‌జంప్‌లో ప్రవీణ్ (ప్రథమ), సాయికిరణ్ (ద్వితీయ), అండర్- 12 బాలికల లాంగ్ జంప్ విభాగంలో పి.ప్రణీత(ప్రథమ), నందిని (ద్వితీయ) బహుమతులు సాధించారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

చింతకాని: మండలపరిధిలోని చింతకాని రైల్వేస్టేషన్ సమీపంలో బుధవారం రాత్రి ఓ గుర్తుతెలియని వ్యక్తి రైలు కిందపడి మృతిచెందాడు. రైల్వే పోలీసుల కథనం మేరకు.... చనిపోయిన వ్యక్తి స్థానికుడై ఉంటాడని అనుమానం వ్యక్తంచేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పందుల స్వైరవిహారం

- పట్టణంలో ఎక్కడి చెత్త అక్కడే
- పారిశుధ్యలోపంతో దుర్వాసన



పేరుకుపోయిన చెత్త, మధిర నగర పంచాయతీలో పందుల స్వైరవిహారం

మధిర టౌన్: మధిర పట్టణంలో ఏ వార్డులో, ఏవీధిలో చూసినా పందులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. గతంలో నగర పంచాయతీ ఆధ్వర్యంలో పందుల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు. ఏడాదిగా పందుల నిర్మూలనపై అధికారులు దృష్టిపెట్టకపోవడంతో వీటి సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది. పట్టణంలో ఏవీధిలో చూసినా పందులు గుంపులుగా సంచరిస్తున్నాయి. పట్టణంలో రోడ్లపై చెత్తవేస్తుండటంతో పందులు ఆచెత్తలో పొర్లాడుతున్నాయి. దీంతో దుర్గంధం వస్తున్నది. ఇప్పటికైనా నగరపంచాయతీ అధికారులు స్పందించి రోడ్లపై చెత్తవేయకుండా అలాగే పందుల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



కూలిన నల్లవాగు వంతెన గోడ

- పట్టించుకోని అధికారులు



మధిర-మల్లారం రహదారిలో ప్రమాదకరంగా ఉన్న నల్లవాగు వంతెన రెయిలింగ్

మధిర రూరల్: మధిర-జాలిముడి ప్రధాన రహదారిలో రొంపిమళ్ల వద్దగల నల్లవాగుపై నిర్మించిన బ్రిడ్జి గోడ నాలుగు సంవత్సరాల క్రితం కూలిపోయింది. అప్పటినుంచి ఇప్పటివరకు అధికారులెవరూ పట్టించుకోవడంలేదు. ఈరహదారిలో నిత్యం పెద్దసంఖ్యలో వాహనదారులు ప్రయాణిస్తుంటారు. నాలుగు సంవత్సరాల క్రితం బస్సు అదుపుతప్పి గోడను ఢీకొట్టడంతో సైడ్‌భాగమంతా కూలిపోయి ప్రమాదకరంగా మారింది. ఈరహదారిలో ఉన్న పలు గ్రామాల ప్రజలు గోడను నిర్మించాలని పలుమార్లు ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా స్పందన లేదు. ముఖ్యంగా రాత్రుళ్లు తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి బ్రిడ్జి గోడ నిర్మించి ప్రమాదాలు జరుగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

అర్హులైన వారికి నేరుగా కార్పొరేషన్ రుణాలివ్వాలి



ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పిస్తున్న కేవీపీఎస్ నాయకులు

బోనకల్: ఎస్సీ కార్పొరేషన్ రుణాలను లాటరీ విధానం ద్వారా కాకుండా నేరుగా అర్హులైన వారికి అందేలా చూడాలని బుధవారం కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కొమ్ము శ్రీనివాసరావు ఎంపీడీవో విద్యాలతకు వినతిపత్రాన్ని అందజేశారు. గతేడాది హామీ ఉన్నప్పటికీ అర్హులైన కొందరికి ఎస్సీ కార్పొరేషన్ నుంచి లోన్లు అందలేదని, వారికి మండలంలో ఈసారి ప్రాధాన్యత ఇవ్వాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. భూ కొనుగోలు పథకం ద్వారా ఎకరానికి రూ.8లక్షల రుణాలను మంజూరుచేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సత్యానందం, బంక శ్రీను, ఏసుపోగు బాబు తదితరులున్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో వినతి

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందజేస్తున్న రుణాలలో వికలాంగులకు ప్రత్యేక రిజర్వేషన్లు ఇచ్చి రుణాలను కేటాయించాలని బీజేవైఎం మండలాధ్యక్షుడు జరపల బాలకృష్ణ వినతిపత్రాన్ని ఎంపీడీవోకు అందజేశారు.

ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



వెంకటరెడ్డి, శ్రీకాంత్, సూర్యనారాయణ

మధిర రూరల్: మధిర డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. మధిరలో సృజన చైతన్య స్కూల్లో జరిగిన అసోసియేషన్ జనరల్‌బాడీ సమావేశంలో 2017-18 విద్యాసంవత్సరానికి కమిటీని ఎంపిక చేశారు. డివిజన్ అధ్యక్షుడిగా వెదురు వెంకటరెడ్డి, కార్యదర్శిగా గుర్రం శ్రీకాంత్, కోశాధికారిగా బి.సూర్యనారాయణను ఎంపిక చేశారు.

ఔషధ మొక్కల పెంపకంతో జ్ఞాపకశక్తి పెంపొందుతుంది

బోనకల్: ఔషధ మొక్కలను పెంచడంద్వారా జ్ఞాపకశక్తి పెంపొందుతుందని ఆయుర్వేద వైద్యాధికారి కటకం శ్రీనివాసరావు తెలిపారు. బోనకల్ ఉన్నత పాఠశాలలో బుధవారం జ్ఞాపకశక్తిపెంచే ఔషధ మొక్కలను ఆయన పంపిణీచేశారు. అనంతరం పీహెచ్‌సీ వైద్యాధికారి సురేష్ వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు జకోటియా, శ్రీనివాసరావు, ఎంఈవో ఇందిరాజ్యోతి పాల్గొన్నార



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న వైద్యాధికారి

మొక్కలను సంరక్షించాలి: ఎంపీడీవో

మధిర రూరల్: నాటిన మొక్కలను సంరక్షించాలని ఎంపీడీవో ఆల్బర్ట్, ఎంపీపీ వేమిరెడ్డి వెంకట్రావమ్మ కోరారు. బుధవారం మధిర మండలం ఖమ్మంపాడు గ్రామంలో హరితహారంలో భాగంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, టీఆర్ఎస్ నాయకులు మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మూడ్ ప్రియాంక, తహసీల్దార్ మంగీలాల్, ఈవోఆర్డీ రాంబాబు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొండపాటి వెంకటేశ్వరరావు, యూపీఎస్ స్కూల్ హెచ్ఎం ఆవుల రాంబాబు, సర్పంచ్ ముvvా వెంకయ్యబాబు, ఎంపీటీసీ సభ్యురాలు బంకా ఏసుమణి, వార్డుమెంబర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు పుచ్చకాయల సీతరామయ్య, పిడికిటి సాంబశివరావు, కుర్రా అప్పారావు, దిరిశాల రాము, ఎం.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అనంతసాగర్‌లో పండ్ల మొక్కల పంపిణీ

చింతకాని: మండలపరిధిలోని అనంతసాగర్ గ్రామంలో మూడోవిడత హరితహారంలో భాగంగా సాక్షరభారత్ ఆధ్వర్యంలో వీసీవోలు గ్రామస్థులకు బుధవారం మొక్కలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సాక్షరభారత్ గ్రామకోఆర్డినేటర్లు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బోనకల్‌లో: పచ్చదనం పెంపుదలే హరితహారం లక్ష్యమని జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత అన్నారు. మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం హరితహారంలో భాగంగా ఆమె మొక్కలను నాటారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. అనంతరం రావినూతల ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి.సుదర్శన్‌రావు, ఇవోఆర్డీ గీతాశ్రీ, ఏపీవో అప్పారావు, జడ్పీటీసీ సభ్యుడు బాణోతు కొండ, టీఆర్ఎస్ నాయకులు బందం శ్రీను, ప్రదీప్, బ్రహ్మయ్య, డేవిడ్, మురళి పాల్గొన్నారు.



మధిరలో మొక్కలు నాటుతున్న అధికారులు, బోనకల్‌లో మొక్కలను నాటుతున్న జడ్పీ చైర్‌పర్సన్

దీక్షలు ప్రారంభం

ఖమ్మం బైపాస్‌రోడ్డు: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నగరంలోని ధర్నాచౌక్ వద్ద బుధవారం నుంచి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ ఇరుగు పిచ్చయ్య మాదిగ మాట్లాడారు.

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

మధిర	9985411342
మధిర టౌన్	9491890567
మధిర రూరల్	9963852263
బోనకల్	9701255161
ఎర్రుపాలెం	9492104750
వైరా	9866316711
చింతకాని	9492104828
ముదిగొండ	9866492332

సినిమాలు

మధిర

• శాంతి	ఫిదా
• శ్రీలక్ష్మీ శ్రీనివాస	గౌతమ్‌నంద
• వాసవి	మాయామాల్

శాస్త్రవేత్త భార్గవకు ఘననివాళి

వైరా: ప్రఖ్యాత శాస్త్రవేత్త పీఎం.భార్గవ మృతికి వైరాలోని మధు విద్యాసంస్థల్లో బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సంతాప సభలో జన విజ్ఞాన వేదిక బాధ్యుడు, చైతన్య విద్యాసంస్థల కార్యదర్శి మల్లెంపాటి వీరభద్రరావు మాట్లాడుతూ జాతి గర్వించదగిన గొప్ప శాస్త్రవేత్త భార్గవ అని కొనియాడారు. చైతన్య విద్యాసంస్థల కరస్పాండెంట్ మల్లెంపాటి రంజిత్, ఉపాధ్యక్షుడు ప్రసాద్, ఇన్‌చార్జి అనిల్ పాల్గొన్నారు.

సినిమాలు

వైరా- వాసవీ
గౌతమ్‌నందా
ఏన్కూరు- లక్ష్మీనరసింహా
గౌతమ్‌నందా

పోడు నరుకుతున్న ఏడుగురి పై కేసు

కొణిజర్ల: మండలంలోని మల్లుపల్లి బీట్ పరిధి రామనర్సయ్యనగర్ సమీపంలో కొత్తగా పోడు నరుకుతున్న ఏడుగురిపై కేసునమోదు చేసి వారిని అరెస్ట్ చేసినట్లు కొణిజర్ల సెక్షన్ అధికారి ముత్యాలరావు బుధవారం తెలిపారు. పోడునరుకుతున్న రామనర్సయ్యనగర్‌కు చెందిన గుగులోతు శివ, గండికోట బాబు, గుగులోతు శంకర్, ఒర్సు యల్లయ్య, ఆంగోతు బాషా, రవి, అన్నవరానికి చెందిన చిలకల పిచ్చయ్య పై కేసునమోదు చేసి వారిని అరెస్ట్ చేసి కోర్టుకు హజరుపరిచామన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్‌లు అమర్‌సింగ్, రాంబాబులు ఉన్నారు.

హరితహారంలో మొదటిస్థానమే లక్ష్యం

● తహసీల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటిన కలెక్టర్ లోకేష్‌కుమార్, జేసీ వినయ్‌కృష్ణారెడ్డి, ఆర్డీవో పూర్ణచంద్ర

కారేపల్లి: హరితహారంలో జిల్లాను మొదటిస్థానంలో నిలిపేందుకు ప్రతీ ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని కలెక్టర్ లోకేష్‌కుమార్ అన్నారు.బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో కలెక్టర్, జేసీ, ఖమ్మం ఆర్డీవోతో కలిసి మొక్కలు నాటారు. జిల్లా వ్యాప్తంగా కోటి 85 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు కలెక్టర్ వివరించారు. ఇప్పటి వరకు ఇప్పటికి జిల్లాలో కోటి 23 లక్షలు మొక్కలను ఇప్పటికే నాటామన్నారు. రాష్ట్రంలో మహబూబునగర్ ప్రథమ స్థానంలో నిలవగా జిల్లా రెండోస్థానంలో ఉందన్నారు. త్వరలోనే జిల్లా మొదటిస్థానంలో నిలుపుతామన్నారు.

పట్టాదారు,అనుభవదారు ఒకరేకావాలి

భూమిపట్టాదారు, అనుభవదారు ఒక్కరే అయి ఉండాలని కలెక్టర్ లోకేష్‌కుమార్, జేసీ వినయ్‌కృష్ణరెడ్డి అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో సాదాబైనామాకు సంబందించిన రిక్డార్డులను పరిశీలించారు. వీఆర్‌వోలతో మాట్లాడుతూ రెండు రోజుల్లో రైతుల వద్దకు వెళ్లి పూర్తివివరాలు సేకరించాలన్నారు. సిబ్బంది పనితీరుపై ఆయన సంతృప్తివ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఖమ్మం ఆర్‌డీవో పూర్ణచంద్, డీటీ రామకృష్ణ, ఆర్‌ఐ ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.




కారేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటుతున్న కలెకర్, జేసీ

విత్తన దుకాణాల్లో తనిఖీలు

కారేపల్లి: మండలం కేంద్రంలో పలు విత్తన దుకాణలలో బుధవారం అధికారులు తనిఖీలు నిర్వహించారు. దుకాణలలో స్టాక్ రిజిస్టర్లతో పాటు ఎరువులకు సంబందించిన గోదాంలను పరిశీలించారు. ఈసందర్భంగా ఎడిఏ వాణి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు దుకాణలను పరిశీలిస్తామన్నారు. కారేపల్లిలోని అన్ని దుకాణలలో తనిఖీలు నిర్వహించామన్నారు. షాపులలో సేకరించిన శాంపిల్స్‌ను జిల్లా వ్యవసాయకార్యాలయానికి అందచేస్తామన్నారు.ఈకార్యక్రమంలో ఏవో ఉమమాహేశ్వరరెడ్డి, ఏఈవో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరులో వర్షం



వర్షం కురుస్తున్న దృశ్యం

ఏన్కూరు: ఏన్కూరు మండలంలో రెండురోజులుగా ఉదయంపూట వర్షం కురిస్తోంది. 15రోజులుగా వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు ఈ వర్షపుజల్లులు ఊరట కల్గిస్తున్నాయి. పత్తిపొలాలకు ప్రాణం పోస్తున్నాయి.

ఎస్‌బీఐలో పాస్‌పుస్తకాల పరిశీలన

ఏన్కూరు: కలెక్టర్ ఆదేశాలతో బుధవారం రెవెన్యూ, పోలీసు అధికారులు ఎస్‌బీఐలో పాస్‌పుస్తకాల పరిశీలన చేశారు. సత్తుపల్లిలోని బ్యాంకుల్లో నకిలీ పాస్‌పుస్తకాలు, పోర్జరీ డాక్యుమెంట్లతో రుణాలు పొందిన వ్యవహారం బయటపడటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. కలెక్టర్ ఆదేశాలతో ఆయా మండలాల్లోని బ్యాంకుల్లో రెవెన్యూ, పోలీసు అధికారులు పాస్‌పుస్తకాల పరిశీలన చేపట్టారు. ఈనేపథ్యంలో ఏన్కూరు ఎస్‌బీఐలో ఎవరైనా నకిలీ పాస్‌పుస్తకాలతో రుణాలు పొందారా అనే విషయంపై పరిశీలన చేశారు. అయితే పరిశీలన చేసినవి సక్రమంగానే ఉన్నాయని అధికారులు తెలిపారు. తహసీల్దార్ అరుణ, ఎస్‌ఐ నాగరాజు ఈపాస్‌పుస్తకాల పరిశీలన చేశారు. బ్యాంకు మేనేజర్ వంశీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్రమంగా ఎవరైనా రుణాలు పొంది ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు కోరారు.



ఎస్‌బీఐలో తనిఖీచేస్తున్న అధికారులు

నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కారేపల్లి: మండలం పరిధిలోని గిద్దవారిగూడెం పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై గ్రామానికి చెందిన కొందరు కారేపల్లిలో బుధవారం కలెక్టర్ లోకేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. పంచాయతీకి మంజూరైనా టీఎఫ్‌సీ, ఎస్‌ఎఫ్‌సీ, నిధులు దుర్వినియోగం జరిగినాయనే విషయంపై గతంలోనే కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా వారు కలెక్టర్ దృష్టికి తీసుకొవచ్చారు.కలెక్టర్ మాట్లాడుతూ విషయాన్ని డీపీవోకు తెలియచేశానని మరోమారు డీపీవో దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈకార్యక్రమంలో బాలు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్థులు

చికిత్స పొందుతూ మహిళ మృతి

వైరా: ఖమ్మం జిల్లా వైరా మండలంలోని సోమవరం గ్రామం వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బుద్దా పద్మ(35) మృతి చెందారు. సోమవరం గ్రామానికి చెందిన పద్మ మంగళవారం రాత్రి భర్తనాగయ్యతో కలిసి ఆటోలో ఇంటికి వెళ్తుండగా ఎదురుగా వచ్చిన ఓ వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో పద్మ, నాగయ్యతోపాటు మరో ఇద్దరు గాయపడ్డారు. ఖమ్మం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ అదేరాత్రి మృతిచెందింది. ఎస్‌ఐ ఆంజనేయులు కేసు నమోదు చేశారు.

అమ్మపాలు అమృతంతో సమానం

అంగన్‌వాడీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న తల్లిపాల వారోత్సవాలు




వైరా, ఏన్కూరులో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

వైరా: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గరికపాడులో తల్లిపాల వారోత్సవ ర్యాలీ చేశారు. వైరా ఎంపీపీ సమత, జడ్పీటీసీ సభ్యురాలు ఉమాదేవి, ఎంపీడీవో బి.మల్లీశ్వరి, సర్పంచ్ రామకరుణాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎస్.హన్మంతరావు, పాల్గొన్నారు. వైరాలో తల్లిపాల వారోత్సవాలను ఒకట్రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించారు. మధిర ఐసీడీఎస్ సీడీపీవో మెహరున్నీసాబేగం, సర్పంచ్ బాణోతు వాలి,తదితరులు పాల్గొన్నారు. పాలడుగులో ఐసీడీఎస్ ఏసీడీపీవో కె.సంధ్యాకుమారి, సూపర్‌వైజర్ పి.మాలతి,తదితరులు పాల్గొన్నారు. అన్ని గ్రామాల్లో ర్యాలీలు, తల్లులతో సమావేశాలు నిర్వహించారు.

ఏన్కూరు: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని పలువురు అధికారులు అన్నారు. బుధవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఏన్కూరులో ఐసీడీఎస్ అధికారులు, మండలస్థాయి అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఏన్కూరులో ర్యాలీ నిర్వహించారు. అమ్మపాలు అమృతంలాంటివని, పోత పాలు వద్దు....తల్లిపాలే ముద్దు అంటూ నినాదాలు చేశారు. జడ్పీటీసీ కోపేల శ్యామల, తహసీల్దార్ అరుణ, సీడీపీవో విజయలక్ష్మీ, ఎంఈవో శాంతి, సూపర్‌వైజర్ శాంతాకుమారి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఈ వంతెనపై ఆదమరిస్తే అంతే..

● ప్రమాదకరంగా ఎన్నెస్పీ బ్రిడ్జి ● మరోకటి నిర్మించాలని వినతి

ఏన్కూరు: మండల పరిధిలోని రాయమాదారం సమీపంలో సాగర్‌కాల్వపై ఉన్న వంతెనపై ప్రయాణం చేయాలన్నా, వాహనాలు వెళ్లాలన్నా ప్రాణం గుప్పిట్లో పెట్టుకొని వెళ్లాల్సిందే. పైగా ఇది ఇరుకైన వంతెన కూడా. ఈ ఇరుకైన వంతెనకు ఒకపక్క సాగర్‌కాల్వ ఉండగా మరోపక్క పెద్ద లోయలాంటి ప్రదేశం ఉంది. ఆదమరిచి ఈ వంతెనపై వెళితే ఇక అంతే సంగతులు. ఈ వంతెన పైనుంచే గ్రామస్తులు, రైతులు వెళ్తుంటారు. అయితే వంతెన ప్రమాదకరంగా ఉండటం, ఇరుకుగా ఉండటంతో రైతులు తమ పొలాలకు ఎడ్లబండిపై కాని, ట్రాక్టర్లపైకాని వెళ్లాలంటే సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం ఉన్న తిమ్మారావుపేట నుంచి కాని లేదా మూలగూడెం నుంచి కాని చుట్టూ తిరిగిరావాల్సిందే. వర్షాకాలంలో రైతుల అవస్థలు వర్ణనాతీతం. ఈ వంతెన గురించి గతంలో సాగర్‌కాల్వపై పర్యటించిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, హరీష్ రావుల దృష్టికి రైతులు తీసుకువెళ్లారు. ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకువెళ్లారు. ప్రభుత్వం స్పందించి ఈ వంతెనకు సమీపంలోనే మరో నూతన బ్రిడ్జి మంజూరు చేసి నిర్మాణ పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.




వంతెనకు ఒకవైపు లోయలాగా కన్పిస్తున్న దృశ్యం, వంతెనకు మరోవైపు కాలువ ఉన్న దృశ్యం

‘ఫోర్బ్స్’ ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. ‘మ్యాన్ బుకర్ ప్రైజ్-2017’ ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రీ ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన ‘మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో’ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?



ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్

5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా ‘ఆన్ గో’ అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే ‘మహానాయక్ సమ్మాన్-2017’ అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. ‘ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021’కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో ‘రామన్ మెగసెసె’ అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటా(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?



ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ

24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామ పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రిక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న ‘సిమోర్గ్’ అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయయు డి) ఇయాంగ్

36. ‘ఫోర్బ్స్’ ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?



ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం ‘గ్రీన్ రైల్వే’గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్ట్‌లెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. ‘హంబంటోటా’ పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

		13) ఎ	20) బి	27) సి	34) సి
1) సి	7) సి	14) డి	21) సి	28) సి	35) ఎ
2) డి	8) ఎ	15) బి	22) డి	29) బి	36) బి
3) బి	9) డి	16) డి	23) డి	30) డి	37) బి
4) సి	10) ఎ	17) బి	24) బి	31) బి	38) డి
5) డి	11) సి	18) సి	25) బి	32) ఎ	39) సి
6) సి	12) డి	19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

సింగరేణి కాలరీస్

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్- **బదిలీ వర్కర్ కేటగిరీ 1 (అండర్ గ్రౌండ్)** పోస్టుల భర్తీకోసం షెడ్యూల్డ్ తెగలకు చెందిన పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులను తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకించారు.
మొత్తం ఖాళీలు: 665
అర్హత: పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: పదోతరగతి స్థాయిలో నిర్వహించే రాత పరీక్ష ద్వారా
మాధ్యమం: తెలుగు
వేతనం: రోజుకి రూ.604.33
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 7 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
చిరునామా: జి. ఎం(పర్సనల్), ద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రిక్రూట్‌మెంట్ సెల్, కొత్తగూడెం కాలరీస్ - 507101, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా, తెలంగాణ.
వెబ్‌సైట్: www.scclmines.com

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలెక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in


జిటిబిహెచ్


న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్ల మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in

What is the ratio between the speed..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these

2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these

3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these

4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these

5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these


6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these

7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700

8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these

9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these

10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.
(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7) = 30$ II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$

12. I. $6a^2 - 32a + 42 = 0$
II. $6b^2 + 25b + 21 = 0$

13. I. $5a^{15}\left(a^{-12}\right) = 640$ II. $\frac{1}{24}b^{13} = \frac{1}{192}b^{15}$

14. I. $20a^2 - 108a + 144 = 0$
II. $25b^2 - 90b + 72 = 0$

15. I. $9a^2 + 81a + 162 = 0$
II. $7b^2 - 7b - 84 = 0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$= \frac{245}{3.5} = 70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travalled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km

2. (1) Required ratio
$= \frac{180}{2.5} : \frac{405}{4.5} = 72 : 90 = 4 : 5$

3. (2) Speed of Train L $= \frac{245}{3.5}$
$= 70$ km/hr
Speed of Train M $= \frac{180}{2.5}$
$= 72$ km/hr
Speed of Train N $= \frac{285}{5}$
$= 57$ km/hr
Speed of Train O $= \frac{405}{4.5}$
$= 90$ km/hr
Speed of Train P $= \frac{315}{3}$
$= 105$ km/hr
Required % $= \left(\frac{57}{105} \times 100\right)$%
$= 54.28\% \approx 54\%$

4. (2) Speed of Train M on Monday
$= 72$ km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
$= 70$ km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $= \left(\frac{54}{89} \times 100\right)$%
$= 64.28\% \approx 64\%$

5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9 \times 100} = 450$ km
Required Speed
$= \frac{450}{4} = 112.5$ km/hr

6. (1) By Alligation method

Mobile + 25% Laptop – 15%

+5%

[5–(–15)] = 20% [25 –5)] = 20%

Required ratio = 1 : 1

C.P of mobile $= \frac{78000}{2} \times 1$
= ₹ 39,000

7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
$= 10 \times 12 : 6 \times 12 : 9 \times 6$
$= 20 : 12 : 9$
Required difference $= \frac{12300}{41} \times 3$
= ₹ 900

8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d = \frac{2 \times 30 \times 4 \times 10}{45 \times 8}$
$= 6\frac{2}{3}$ day

9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x \times 7 \times 3}{100} + \frac{5 \times 9 \times 6}{100} + \frac{5 \times 10 \times 6}{100}$
$= 4050$
$\Rightarrow 0.21x + 0.54x + 0.60x = 4050$
$\Rightarrow x = \frac{4050}{1.35}$ = ₹ 3,000

10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
Required correct average
$= \frac{4000 - (83 - 53)}{100} = \frac{3970}{100} = 39.7$

(11-15):

11. (3) I. $a(a+7) = 30$
$\Rightarrow a^2 + 7a - 30 = 0$
$\Rightarrow a^2 + 10a - 3a - 30 = 0$
$\Rightarrow a(a+10) - 3(a+10) = 0$
$\Rightarrow (a-3)(a+10) = 0$
$\Rightarrow a = 3, -10$
II. $b = \left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$
$\Rightarrow b = \frac{20}{6} = \frac{10}{3}$
Clearly, $a < b$

12. (1) I. $6a^2 - 32a + 42 = 0$
$\Rightarrow 6a^2 - 18a - 14a + 42 = 0$
$\Rightarrow 6a(a-3) - 14(a-3) = 0$
$\Rightarrow (6a-14)(a-3) = 0$
$\Rightarrow a = \frac{14}{6}, 3$
II. $6b^2 + 25b + 21 = 0$
$\Rightarrow 6b^2 + 18b + 7b + 21 = 0$
$\Rightarrow 6b(b+3) + 7(b+3) = 0$
$\Rightarrow (6b+7)(b+3) = 0$
$\Rightarrow b = \frac{-7}{6}, -3$ clearly $a > b$

13. (4) I. $5a^{15}(a^{-12}) = 640$
$\Rightarrow a^{15} \times a^{-12} = \frac{640}{5}$
$\Rightarrow a^3 = 128 \Rightarrow a = 4\sqrt{2}$
II. $\frac{1}{24}b^{13} = \frac{1}{142}b^{15}$
$\Rightarrow \frac{b^{15}}{b^{13}} = \frac{192}{24} \Rightarrow b^2 = 8$
$\Rightarrow b = +2\sqrt{2}, -2\sqrt{2}$
Clearly, $a > b$

14. (2) I. $20a^2 - 108a + 144 = 0$
$\Rightarrow 5a^2 - 27a + 36 = 0$
$\Rightarrow 5a^2 - 15a - 12a + 36 = 0$
$\Rightarrow 5a(a-3) - 12(a-3) = 0$
$\Rightarrow (5a-12)(a-3) = 0$
$\Rightarrow a = \frac{12}{5}, 3$
II. $25b^2 - 90b + 72 = 0$
$\Rightarrow 25b^2 - 60b - 30b + 72 = 0$
$\Rightarrow 5b(5b-12) - 6(5b-12) = 0$
$\Rightarrow (5b-6)(5b-12) = 0$
$\Rightarrow b = \frac{6}{5}, \frac{12}{5}$
Clearly = $a \geq b$

15. (4) I. $9a^2 + 81a + 162 = 0$
$\Rightarrow 9a^2 + 54a + 27a + 162 = 0$
$\Rightarrow 9a(a+6) + 27(a+b) = 0$
$\Rightarrow (9a+27)(a+6) = 0$
$\Rightarrow a = -\frac{27}{9}, -6 = -3, -6$
II. $7b^2 - 7b - 84 = 0$
$\Rightarrow b^2 - b - 12 = 0$
$\Rightarrow b^2 - 4b + 3b - 12 = 0$
$\Rightarrow b(b-4) + 3(b-4) = 0$
$\Rightarrow (b+3)(b-4) = 0$
$\Rightarrow b = -3, 4$
Clearly, $a \leq b$

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: పీజీ డిప్లొమా(క్లౌడ్ కంప్యూటింగ్/ ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ)
కాల వ్యవధి: 24 వారాలు
కోర్సుల ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
కోర్సు: జాబ్ ఓరియంటెడ్ అడ్వాన్స్‌డ్ డిప్లొమా
విభాగం: బిగ్ డేటా అనలిటిక్స్
కాల వ్యవధి: 16 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 18 నుంచి
విభాగాలు: ఇన్ఫర్మేషన్ సిస్టం సెక్యూరిటీ లెవెల్ 1/ ఆండ్రాయిడ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్/ జావా ఎంటర్‌ప్రైజ్ ఎడిషన్
కాల వ్యవధి: 12 వారాలు
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 11 నుంచి
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

కాకతీయ విశ్వవిద్యాలయం

వరంగల్‌లోని కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్యా కేంద్రం- **డిగ్రీ కోర్సుల్లో** ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సులు: బీఏ/ బీకాం(జనరల్/ కంప్యూటర్స్)
అర్హత: ఇంటర్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు డైరెక్ట్ అడ్మిషన్ ఉంటుంది. ఎటువంటి విద్యార్హత లేని అభ్యర్థులు యూనివర్సిటీ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరుకావాల్సి ఉంటుంది.
వయసు: 18 ఏళ్లు నిండి ఉండాలి
యూనివర్సిటీ ప్రవేశ పరీక్ష: సెప్టెంబరు 10
దరఖాస్తు ఫీజు: రూ.200
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి దగ్గరలోని స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
దరఖాస్తు చేరడానికి ఆఖరు తేదీ: సెప్టెంబరు 1
వెబ్‌సైట్: www.sdlceku.co.in

ఐఐఎఫ్‌టి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్‌టి)- ఎంబీఏ (ఇంటర్నేషనల్ బిజినెస్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
క్యాంపస్‌లు: న్యూఢిల్లీ, కోల్‌కతా, కాకినాడ (ఆంధ్రప్రదేశ్)
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో మూడేళ్ల డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. ఆఖరు ఏడాది చదువుతున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
ఎంపిక: రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, రైటింగ్ స్కిల్ అసెస్‌మెంట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. విదేశీ అభ్యర్థులకు జిమ్యాట్ స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా ప్రవేశం కల్పిస్తారు.
రాత పరీక్ష: నవంబరు 26న
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
విదేశీ విద్యార్థులు జిమ్యాట్ స్కోరు సబ్మిట్ చేసేందుకు ఆఖరు తేదీ: ఫిబ్రవరి 15
వెబ్‌సైట్: www.iift.edu

ఉద్యోగాలు

ఎన్ఐఇపిఐడి

నెల్లూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటెలెక్చ్యువల్ డిజెబిలిటీస్(ఎన్ఐఇపిఐడి)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్స్(మెడికల్ పిఎంఆర్/ స్పెషల్ ఎడ్యుకేషన్), ప్రోస్థటిస్ట్& ఆర్థోటిస్ట్, ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఓరియంటేషన్& మొబైల్ ఇన్‌స్ట్రక్టర్
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.niepid.nic.in

భద్రాద్రిలో పవిత్రోత్సవాలకు అంకురార్పణ

నేటినుంచి నిత్యకల్యాణాల నిలిపివేత


తీర్థ బిందెను తీసుకొస్తున్న దృశ్యం

భద్రాచలం: భద్రాచలంలోని శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయంలో సోమవారం పవిత్రోత్సవాలకు అంకురార్పణ గావించారు. సాయంత్రం పవిత్రగోదా వరి నదీ జలాలనుంచి తీసుకొచ్చిన తీర్థబిందెతో పవిత్రోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈసమ యంలో ఆచార్య, బ్రహ్మ, రుత్విక్కులకు, వేదపారా యణ దారులకు దేవస్థానం సూపరింటెండెంట్ నరసింహరాజు ద్వారా దీక్షా వస్త్రాలను అందజే శారు. గురువారం అష్టోత్తర శత కలశావాహన, అగ్నిప్రతిష్ఠాపన, సాయంకాలం పవిత్రాదివాసం నిర్వహించనున్నారు. శుక్రవారం బేడా మండపంలో శ్రీ సీతారామచంద్రస్వామివారికి అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహించనున్నారు. మధ్యా హ్నం 12గంటలకు పవిత్రారోపణ గావించనున్నారు.5,6న నిత్యహోమాలు, వేద పారాయణం నిర్వహించనున్నారు. 7న చంద్రగ్రహణం అవడంతో ఉదయ మే పూర్ణాహుతి, పవిత్రాల ఉద్వాసన, మహా కుంభప్రోక్షణ గావించనున్నారు. ఇదిలా ఉండగాపవిత్రోత్సవాలను పురస్కరించుకొని 3నుంచి 7 వరకు ఆలయంలో నిర్వహించే నిత్య కల్యాణాలను నిలిపివేయనున్నారు. కార్యక్రమాల్లో దేవస్థానం ప్రధాన అర్చకులు పొడిచేటి జగన్నాధా చార్యులు, ముఖ్యఅర్చకులు అమరవాది మురళీకృష్ణ మా చార్యులు, అమరవాది శ్రీనివాస రామానుజం, అమరవాది మధుసూదనాచార్యులు పాల్గొన్నారు.

రేపు అమ్మవారికి కుంకుమార్చన

శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించు కొని భద్రాచలం రామాలయంలోని లక్ష్మీ తాయారు అమ్మవారికి కుంకుమార్చనను నిర్వహించనున్నారు. ఉదయం ప్రత్యేక స్నపనం నిర్వహించనుండగా, మధ్యాహ్నం కుంకుమార్చన నిర్వహించనున్నారు.

రామయ్యకు ఘనంగా నిత్య కల్యాణం

స్వామి వారికి నిత్య కల్యాణ మండపంలో నిత్య కల్యాణంబుధవారం సంప్రదాయబద్ధంగా నిర్వహిం చారు. అంతకుముందు స్వామి వారిని నిత్య కల్యాణ మండప వేదిక వద్దకు తీసుకురాగా సహస్ర నామార్చన తొలుత నిర్వహించారు. అనంతరం నిత్యకల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీత ధారణ, యోక్త్రబంధనం, కన్యాదానం, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, బ్రహ్మముడి, తలంబ్రాలు, వేద ఆశీర్వచనం నిర్వహించారు. ఖమ్మం పట్టణానికి చెందిన కె.సీతారామయ్య, రంగమ్మ దంపతులు స్వామివారి అన్నదానానికి రూ.లక్ష విరాళం అందజేశారు.


పవిత్రాలతో వస్తున్న దృశ్యం

జమలాపురంలోనూ ప్రారంభం

ఎర్రుపాలెం:మండలంలోని జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం పవిత్రోత్సవాలను ఘనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమణమూర్తి మాట్లాడుతూ తొలిరోజు ఆగమశాస్త్ర ప్రకారం వార్షిక పవిత్రోత్స వాల్లో గణపతి పూజ కలశ స్థాపన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, పవిత్రాది వాసం, అనుష్ఠానం, హోమాలు రెండోరోజు హోమాలు, అను ష్ఠానం, దేవతామూర్తులకు పవిత్రాల సమర్పణ, మహా నివేదన, బలిహరణ, నీరాజన మంత్ర పుష్పపూజలు, శుక్రవారం అష్టోత్తర కలశాభిషేకం పవిత్రాల విసర్జన పూర్ణాహుతి పదకొండు గంటలకు శ్రావణ శుక్రవారం వరలక్ష్మీవ్రతం సామూహిక కుంకు మార్చనలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఉప్పల శివరాం ప్రసాద్ ప్రధానఅర్చకుడు శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.

స్పందించారు.. పూలు తెచ్చారు...

స్వామివారి పూజలో మరిన్ని పుష్పాలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

భద్రాచలం: భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామికి బుధవారం నిర్వహించిన వివిధ పూజా కార్యక్రమా లకు పుష్పాలవినియోగం పెరిగింది. 'ఆంధ్రజ్యోతి'లో 'పూజకు పూలేవి' అనే శీర్షికన బుధవారం కథనం వెలువడింది. ఇందుకు స్పందించిన దేవస్థానం అధి కారులు మూల వరులకు, నిత్యకల్యాణ మూర్తులకు, ఉత్సవమూర్తులకు నిర్వహించే పూజల్లో ఇటీవల కాలంలో కంటే అధికంగా పుష్పాలను వినియోగించారు. ప్రధానంగా చామంతు లను అధికంగా విని యోగించారు. 'ఆంధ్రజ్యోతి'లో వెలువడిన కథనంపై భద్రాద్రిలో సర్వత్రా చర్చ నెలకొంది. దేవస్థానం అధికారులు పొదుపు మంత్రం పేరుతో రామయ్య పూజా కార్యక్రమాలకు నిర్వహించే కుసుమాల్లోనూ కోత విధించడం పట్ల భక్తులు తీవ్ర అసహనం, ఆగ్రహం వ్యక్తంచేశారు. కాగా దేవస్థానం ఉద్యోగ వర్గాల్లో సైతం ఈ కథనం ఎంతో చర్చకు దారి తీసింది. పలువురు వైదిక సిబ్బంది, ఉద్యోగులు సైతం 'ఆంధ్రజ్యోతి' కథనం వాస్తవమేనని ఇది గతకొన్ని నెలలుగా సాగుతున్నదేనని పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ స్వామి వారి సేవకు పూల వినియోగం పెరగడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు.





గ్రీష్మ తాపం.. వృక్షానికి కష్టకాలం

ఒక్క చెట్టును బతికిస్తే.. వెయ్యి మొక్కలు నాటిన ఫలితముంటుందన్న పోలీస్ శాఖ స్ఫూర్తికి ప్రతికూల వాతావరణం ప్రతి బంధకంగా మారింది. ఖమ్మంలోని ఏసీపీ నూతన కార్యాలయ స్థలంలో రెండు నెలల క్రితం ఒక చెట్టును వేర్లతో సహా పెకలించి వేరొక స్థలంలో నాటిన విషయం విదితమే. భవన నిర్మాణానికి అడ్డొస్తున్న చెట్టును నరికివేయడం ఇష్టం లేక దానిని పెకిలించి మరోచోట నాటారు. గత నెలలో కురిసిన వర్షాలకు ఆ చెట్టు కొంత చిగురించి పచ్చదనం సంతరించుకుంది. కొద్ది రోజులక్రితం ఆ స్థలంలో నిర్వహించిన హరితహారం సందర్భంగా పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ప్రత్యేకంగా పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. ఇక ఆ చెట్టు బతికినట్టే అని భావించారు. కానీ గత కొద్దిరోజులుగా వానలు ముఖం చాటేయడంతోపాటు వాతావరణం వేసవిని తలపిస్తుండటంతో చెట్టు క్రమేపి వాడి పోతోంది..


-ఖమ్మం అర్బన్

చిత్రం : రవి, ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్

విద్యుత్ కార్మికుల విలీనానికి కోర్టు స్టే

- ఐదు వేల కుటుంబాల్లో చీకట్లు
- నియామక పత్రాలు అందినా ఫలితం లేదు
- 20 ఏళ్ల నిరీక్షణకు మళ్లీ పరీక్ష

ఖమ్మంకమాన్‌బజార్: విద్యుత్‌సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల విలీనానికి కోర్టు స్టే విధించింది. విలీనమై మూడురోజులు గడిచిందో లేదో ఐదువేల కుటుంబాల్లో చీకట్లు కమ్ముకున్నాయి. 20 ఏళ్లుగా శ్రమదోపిడీకి గురై ఎన్నో పోరాటాలు నిర్వహించి ఎన్నో ప్రాణాలను పణంగా పెట్టినా దక్కని ఫలితం తెలంగాణ ఏర్పడిన తర్వాత ఫలించిన కల మూన్నాళ్ల ముచ్చటగానే మిగులుతుందా.. అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెగ్యులరైజ్ మీద కొంతమంది కోర్టును ఆశ్రయించగా నాలుగు వారాలపాటు కోర్టు స్టే ఇచ్చినట్టు తెలిసింది. అయితే ప్రభుత్వం రెగ్యులరైజ్ కాదని కాంట్రాక్టు వ్యవస్థ నుంచి కాకుండా సంస్థలో కార్మికులను విలీనం చేసి వేతనాలు అందించే విధంగా మాత్రమే చర్యలు చేపట్టినట్టు తెలుస్తోంది. విలీనం అయినప్పటికి పూర్తిస్థాయిలో స్కేల్ రాకున్నా దళారుల దోపిడి నుంచి విముక్తి అయ్యామనే ఆనందం కార్మికుల్లో ఉంది. కానీ స్టే వార్తతో జిల్లాలో 5వేల కార్మికులు ఏం జరుగుతుందోనన్న ఆయో మయంతో ఉన్నారు. జిల్లాలో ఇప్పటికే విలీనానికి సంబం ధించి నియామకపత్రాలు సైతం తీసుకున్నారు. ఐక్యంగా పోరాటాలు నిర్వహించి భవి ష్యత్‌లో రెగ్యులరైజ్ చేయించు కోవాలనే తలంపుతో ఉన్న కార్మికులకు ఆదిలోనే హంసపాదు ఎదురైందని పలువురు అంటున్నారు. రాజకీయాలు ఆధిపత్యంకోసం కార్మికుల పొట్టలు కొట్టవద్దని పలువురు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అన్ని రాజకీయ పక్షాలు కార్మికుల పక్షాన పోరాడి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని పలువురు కోరుతున్నారు.



కార్మికుల పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధిలేదు

1104 యూనియన్ జిల్లా కార్యదర్శి తక్కెళ్లపల్లిశేషగిరిరావు

కార్మికుల పట్ల కాంగ్రెస్‌పార్టీకి చిత్తశుద్ధిలేదు. కార్మికులు ఇబ్బందులు పడుతున్నా వారికి కనిపించడంలేదు. కార్మికుల పక్షాన ఉంటున్నామంటూనే విలీనంపై కోర్టులో పిల్‌వేయడం పట్ల వారి నిజస్వరూపం బయటపడింది. ఎవరెన్నీ కుతంత్రాలు చేసినాఐక్య పోరాటాలద్వారా కార్మికుల హక్కులను కాపాడుకుంటాం

రెగ్యులరైజ్ అయ్యే వరకు పోరాటం

సీఐటీయూ ఎన్పీడీసీఎల్ కార్యదర్శి ఎం.ప్రసాద్



కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేసేవరకు పోరాటాలు నిర్వహిస్తాం. ఎన్నో పోరాటాల ఫలితంగా సంస్థ కార్మికులను విలీనానికి అంగీకరించింది. దీనిని కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకించి కోర్టుకు ఎక్కడం నీచమైన చర్య. దీనిని రాష్ట్ర కార్మికులంతా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నాం.

'గ్యాస్ సబ్సిడీ కొనసాగించాలి'

అర్బన్: గ్యాస్ సబ్సిడీని ప్రభుత్వం యధాతధంగా కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహ్మద్ సలాం డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని ఎన్నెస్పీ రోడ్డులో నిర్వహించిన పార్టీ టూటౌన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు మహిళల ఓట్లతో గద్దెనెక్కిన ప్రధాని మోదీ ఇప్పుడు గ్యాస్ ధరలు పెంచటం ద్వారా మహిళా వ్యతిరేకిగా మారారన్నారు. గ్యాస్ ధరలను పెంచే ఆలోచన మానుకోక పోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు.

సినిమాలు

● ఆదిత్య	బాహుబలి -2
● వినోద	ఫిదా
● సుందర్‌మ్యాక్స్	వాసుకి
● నర్తకి	డీజే(దువ్వాడ జగన్నాథమ్)
● తిరుమల	గౌతమ్‌నందా
● కిన్నెరసాని	దండుపాళ్యం 2
● శ్రీనివాస	నిన్నుకోరి

బస్సుల వేళలు



ఖమ్మం నుంచి హైదరాబాద్

● **ఇంద్ర**

● ఉదయం : 5.00, 6.00, 10.30, 1.00 (బీహెచ్‌ఈఎల్)
● మధ్యాహ్నం : 12.00, 1.00, 2.30 (బెంగళూరు)
● సాయంత్రం : 4.30, 6.00
● రాత్రి : 11.30, 12.30

● **సూపర్ లగ్జరీ**

● ఉదయం 4.00, 6.00, 9.30, 10.30, 11.30, 12.30, 1.00, 1.30, 1.45, 2.15, 2.30, 4.00, 4.15, 4.30, 5.15, 6.10
● విచారణ : 9959225979

-సాంస్కృతికం

ప్రధాన ఆసుపత్రి

ఆర్ఎంవో	8008553182
సూపరింటెండెంట్	8008553185

పోలీస్ సమాచారం

●డీఎస్పీ	9440795303
● వన్‌టౌన్	
ల్యాండ్	228333
సీఐ	9440795317
● టు టౌన్	
ల్యాండ్	224302
సీఐ	9440904888
● త్రీ టౌన్	
ల్యాండ్	223190
సీఐ	9440795339
● అర్బన్	
ల్యాండ్	223663
సీఐ	9440795309

కోటీ80 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

● **చెరువు శిఖం భూములను ఆక్రమిస్తే సహించం: కలెక్టర్ లోకేష్‌కుమార్**



మొక్కకు నీరు పోస్తున్న కలెక్టర్ లోకేష్‌కుమార్

కామేపల్లి: జిల్లాలో కోటి యానభై లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నామని కలెక్టర్ లోకేష్‌కుమార్ తెలిపారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. తొలుత రెవెన్యూ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. సాదాబైనామలో వచ్చిన ప్రతీ దరఖాస్తుపై పూర్తివివరాలు అందించాలన్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా కోటి ఇరవైమూడు లక్షల మొక్కలు నాటామని అన్నారు. ప్రతీ ఒక్కరు మొక్కలను బాధ్యతతో నాటి సంరక్షించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యసిబ్బంది స్థానికంగా ఉండి సేవలందించాలన్నారు. మండలంలోని కొండారెడ్డి చెరువుకు హద్దులు గుర్తిస్తామన్నారు. శిఖం భూములను ఆక్రమిస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ వినయ్ కృష్ణారెడ్డి, ఆర్డీవో పూర్ణచంద్రరావు, తహసీల్దార్ రమణి, డీటీ నరసింహారావు, ఆర్ఐలు వల్లపు వెంకన్న, యాకుబ్‌పాషా, వీఆర్వోలు పాల్గొన్నారు.

వీవీ పాలెంలోని ఫ్యాన్సీ దుకాణంలో చోరీ

రఘునాథపాలెం: మండలంలోని వీవీ పాలెంలోని ఓ ఫ్యాన్సీ, వస్త్ర దుకాణంలో బుధవారం షాపు చోరీ జరిగింది. దుకాణదారురాలిపై గుర్తు తెలియని వ్యక్తులు మత్తు స్ప్రే చల్లి దుస్తులు ఎత్తుకెళ్లారు. బాధితురాలు జ్యోతి కథనం ప్రకారం... నగరంలోని ఖానాపురానికి చెందిన జ్యోతి భర్త మండలంలోని వీవీపాలెంలో కార్పెంటర్‌గా పని చేస్తున్నాడు. ఖాళీగా ఉంటున్న జ్యోతి ఇటీవల వీవీపాలెంలో ఓ షాపు అద్దెకు తీసుకుని ఫ్యాన్సీ, వస్త్ర దుకాణాన్ని ప్రారంభించింది. బుధవారం ఆమె దుకాణానికి ఇద్దరు మహిళలు వచ్చారు. వారు దుస్తులు చూస్తుండగా ఓ మహిళ, పురుషుడు వచ్చారు. ఈ క్రమంలో దుస్తులు చూపిస్తున్న జ్యోతిపై వారి వెంట ఉన్న పురుషుడు మత్తు స్ప్రే చల్లాడు. ఆమె స్పృహ కోల్పోగానే షాపులోని రూ. 30వేల విలువైన దుస్తులు ఎత్తుకెళ్లారు. తేరుకున్న జ్యోతి ఫోన్‌లో భర్తకు సమాచారం అందించి రఘునాథపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జ్వరంతో మహిళ మృతి

● **వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువుల ఆరోపణ**

టౌన్: నగరంలోని పలు ప్రైవేటు వైద్యశాలలో వైద్యుల నిర్లక్ష్యంతో నిండుప్రాణాలు పోతున్నాయని ఇటీవల జరిగిన సంఘటనలు నిరూపిస్తున్నాయి. తాజాగా నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో మంగళవారం అర్ధరాత్రి ఒక మహిళ జ్వరంతో మృతి చెందింది. సూర్యాపేట జిల్లా మోతే మండలం కరక్కాయలగూడేనికి చెందిన షేక్ మైబూబీ(55) జ్వరంతో బాధపడుతూ మూడు రోజుల క్రితం నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వచ్చింది. ఇన్ని రోజులు చికిత్స అందించిన ఆసుపత్రి డాక్టర్లు మంగళవారం అర్ధరాత్రి కుటుంబ సభ్యులకు తెలియజేయకుండా అంబులెన్స్‌లో నగరంలోని మరో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు వివరించింది. తమకు తెలియకుండా మరో ఆసుపత్రికి ఎందుకు తరలించారని బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు చికిత్సకు తీసుకున్న డబ్బులు ఇచ్చేందుకు వైద్యులు అంగీకరించినట్లు సమాచారం. మృతురాలి కుమారుడి వివాహం శుక్రవారం జరగాల్సి ఉంది. కానీ ఆమె మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

టీజేఎస్‌ఎఫ్ సభ్యత్వ నమోదు ప్రారంభం



సభ్యత్వం అందిస్తున్న రాష్ట్ర కన్వీనర్

ఎడ్యుకేషన్: తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య (టీజేఎస్‌ఎఫ్) జిల్లా సభ్యత్వ నమోదును నగరంలో బుధవారం ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ పసుల చరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థి సంఘాలన్నింటిలో తమ సంఘం ప్రత్యేకమైందన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాల పెంపునకు తమ సంఘం కృషి చేస్తుందన్నారు. జిల్లాలో సభ్యత్వాలను చేర్చడంలో విద్యార్థులంతా భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో జాగృతి జిల్లా కన్వీనర్ సుందర్, టీజేఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ అరవింద్‌రెడ్డి, టీజేవైఎఫ్ జిల్లా కన్వీనర్ నాగేంద్రకుమార్, మహిళా జిల్లా కన్వీనర్ కరుణ, జిల్లా కో కన్వీనర్లు శ్రీను, తన్నీరు శోభారాణి పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో నలుగురు దొంగలు

● **రూ. 3.50 లక్షల వెండి బంగారు నగల స్వాధీనం**



దొంగల వివరాలు వెల్లడిస్తున్న సీఐ రాజిరెడ్డి

అర్బన్: నగరంలో చోరీలకు పాల్పడుతున్న నలుగురు దొంగలను టుటౌన్ సీఐ రాజారెడ్డి బుధవారం అదుపులోకి తీసుకున్నారు. నగరంలో పగటి, రాత్రి దొంగతనాలకు పాల్పడుతున్న వారిని పట్టుకునేందుకు నిఘా అధికం చేయాలని పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్ ఇటీవల సూచించటంతో పోలీసులు నగరంలో నిఘాను పెంచారు. అందులో భాగంగా టుటౌన్ ఎస్ఐ సర్వయ్య, క్రైం పార్టీ సిబ్బందితో కలిసి బైపాస్ రోడ్డులోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో పాత నేరస్థులు డోన్‌వాన్ దుర్గా ప్రసాద్, ఎస్‌కే నాగుల మీర, డుంగ్రోత్ వినోద్, డోన్వాన్ ప్రేమ్‌కుమార్ ఆటోలో వెళ్తూ కనిపించారు. వారి వద్ద రూ. 3.50లక్షల విలువైన నగలు లభించడంతో స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించారు. తాము గత మే నెల 17వ తేదీన త్రీటౌన్‌లోని ఒక ఇంటిలో, 21వ తేదీన రాపర్తి నగర్‌లోని ఒక ఇంటిలో, వెండి, బంగారు నగలను ఎత్తుకెళ్లామని అంగీకరించారు.. తస్కరించిన ఆభరణాల్లో కొన్నింటిని విక్రయించామని, ఆ నగదు విలాసాలకు ఖర్చు చేస్తామని, మిగిలిన నగలను కూడా అమ్మి సొమ్ముచేసుకునేందుకు వెళ్తున్నామని అంగీకరించార. వారి నుంచి నగలతో పాటు ఒక సెల్ ఫోన్, ఆటోనుస్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు.

'తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం'



అవగాహన కల్పిస్తున్న అధికారులు

రఘునాథపాలెం: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సామ్రాజ్యం తెలిపారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని జింకలతండా, బద్యాతండా, బావోజితండా తదితర గ్రామాలలో తల్లులకు అవగాహన కల్పించారు. బిడ్డపుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగించాలన్నారు. తల్లిపాలు బిడ్డకుపట్టకపోతే తల్లులే ఆరోగ్యపరమైన ఇబ్బందులు పడతారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు బాలకుమారి, దని, విజయలక్ష్మి, సరోజ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఉపేందర్‌రెడ్డి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ పరీక్షలకు 21 మంది హాజరు

చర్చికాంపౌండ్: నగరంలో బుధవారం జరిగిన ఐటీఐ పరీక్షలకు 21 మంది విద్యార్థులు హాజరయ్యారు. మొత్తం మూడు కేంద్రాల్లో 80 మంది విద్యార్థులకు 21 మంది హాజరుకాగా 59 గైర్హాజరయ్యారు. ఐటీఐ పరీక్షల విజిలెన్స్ అధికారి వేల్పుల విజేత పరీక్షా కేంద్రాలను తనిఖీచేశారు.

సమాజంలో విద్యార్థుల పాత్ర కీలకం

● ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్

మయూరి సెంటర్: సమాజ చైతన్యానికి విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమని, అందుకు తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను తెలుసుకుని నేటివిద్యార్థులకు తెలియచేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యేపువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. బుధవారం నగరంలోని 27వడివిజన్‌లో రేవతీసెంటర్‌లోని అంబేద్కర్ కమ్యూనిటీహాల్‌లో జరిగిన కవితా కాలేజీ విద్యార్థుల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం సాధించుకున్న తీరు ప్రతీ విద్యార్థి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మేయర్ పాపాలాల్, డిప్యూటీమేయర్ బత్తుల మురళీ, తెరాస నగర అధ్యక్షుడు కమర్తపు మురళీ, వెంకటేష్ గౌడ్, బాజీబాబా, దిలీప్, వినయ్‌కుమార్, ఇందిర, వెంకటరమణ, దయాకరరావు పాల్గొన్నారు.

8వ డివిజన్‌లో హరితహారం

నగరంలో 8వ డివిజన్ శ్రీనగర్ కాలనీలో హరితహారంలో భాగంగా బుధవారం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్, మేయర్ డాక్టర్ పాపాలాల్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలన్నారు. అనంతరం నగరంలో అన్ని డివిజన్లలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్‌బాల్స్, గంబూషియా చేపలను వదిలారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కూరాకుల వలరాజు, అర్బన్ మలేరియా అధికారి రాంబాబు, మృత్యుంజా, ఎస్ఐ హెచ్‌ఏ బాబు పాల్గొన్నారు.





సభ్యత్వం అందజేస్తున్న ఎమ్మెల్యే అజయ్, మొక్కలు నాటుతున్న దృశ్యం

● 'గ్యాస్ ధర పెంపు నిర్ణయం ఉపసంహరించుకోవాలి'

అర్బన్: గ్యాస్ ధర పెంపు నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం త్రీటౌన్ కార్యదర్శి బండారు యాకయ్య బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పేద మధ్య తరగతి వర్గాలకు ఇచ్చే రాయితీల నుంచి వైదొలిగే కుట్రలో భాగంగా ప్రభుత్వం నెలకు రూ. 4 చొప్పున గ్యాస్ ధర పెంచేందుకు నిర్ణయించిందని పేర్కొన్నారు. ఇప్పటికే జీఎస్టీ భారాన్ని మోస్తున్న ప్రజలపై గ్యాస్ ధర అదనపు భారం అవుతుందని, గ్యాస్ రాయితీని యధాతధంగా అమలు చేయక పోతే సీపీఎం ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని పేర్కొన్నారు.

● నేడు విద్యుత్‌సరఫరాలో అంతరాయం

కమాన్‌బజార్: ఇండస్ట్రీయల్ ఏరియా సబ్‌స్టేషన్ పరిధిలోలైన్ల మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం తొమ్మిది గంటలనుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ బాలాజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇండస్ట్రీయిల్ ఏరియా, బాలప్పేట, జయనగర్, బల్లేపల్లి, పాండురంగాపురం వాసుల సహకరించాలని కోరారు. డెయిరీఫీడర్ పరిధిలో మమత హాస్పిటల్‌రోడ్ ప్రాంతంలో ఉదయం తొమ్మిది గంటలనుంచి మద్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏడీఈ నాగార్జున పేర్కొన్నారు.

కేజీబీవీని పరిశీలించిన
రాష్ట్ర పరిశీలకుడు



కేజీబీవీని పరిశీలిస్తున్న పరిశీలకుడు

ఎడ్యుకేషన్: నగరంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)ని కేజీబీవీల రాష్ట్ర పరిశీలకుడు బాలయ్య బుధవారం పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఆమన వెంట డీఈవో విజయలక్ష్మీబాయి ఉన్నారు.

'యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి'

స్పోర్ట్స్: రాష్ట్రంలోని యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలని తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర నాయకుడు ఆలూరి బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నగరంలోని అమ్మ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో యువజన సంఘాలు పటిష్ఠంగా పనిచేస్తున్నాయన్నారు. ప్రభుత్వం యువజన సంఘాలకు రాష్ట్ర బడ్జెట్ నిధులు పెంచాలని కోరారు. ఈ సందర్భంగా యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు జక్కుల వెంకటరమణ, బ్రహ్మానందరెడ్డిని శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన సంఘం సమితి అధ్యక్షుడు చంద్రశేఖర్, జాగృతి యువత మండలి అధ్యక్షురాలు కళ్యాణి పాల్గొన్నారు.



బ్రహ్మానందరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

● సీపీఎస్ రద్దు చేయాలని.. నిరసన



నిరసన తెలుపుతున్న దృశ్యం...

చర్చికాంపౌండ్: సీపీఎస్‌ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరుతూ బుధవారం డీఈవో కార్యాలయం ఎదుట ఉద్యోగులు నల్లబ్యాడ్జిలతో నిరసన వ్యక్తం చేశారు. అందులో భాగంగా డీఈవో కార్యాలయ సంఘ నాయకుడు ఎండీ. సాజిద్‌ఖాన్ మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దుచేసే వరకు పోరాటం ఆగదన్నారు. రాష్ట్రప్రభుత్వం తప్పకుండా సీపీఎస్‌ను రద్దుచేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది జ్యోతి, సంధ్యారాణి, తారబాయి, శశికుమారి, శ్రీదేవి, స్వర్ణలత, కిరణ్, అబ్దుల్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దీక్షలు ప్రారంభం



దీక్షలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బైపాస్‌రోడ్డు: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నగరంలోని ధర్నాచౌక్ వద్ద బుధవారం నుంచి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ ఇరుగు పిచ్చయ్య మాదిగ మాట్లాడారు. పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలని జాతీయ కమిటీ పిలుపుమేరకు ఈ దీక్షలు చేపట్టామన్నారు. అధికారంలోకి రాగానే 100 రోజుల్లో వరీకరణ చేస్తామని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తూరుగంటి అంజయ్య మాదిగ, రాము, బొడ్డు శ్రీను, రాములు, వెంకన్న, భాస్కర్, విలాసరావు, నాగేశ్వరరావు, హరికృష్ణ, నాగరాజు, నర్సింహారావు, ఉపేందర్ పాల్గొన్నారు

'కార్మికులకు జూన్ నెల వేతనాలు ఇవ్వాలి'

మయూరి సెంటర్: నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు జూన్ నెల వేతనాలు ఇవ్వాలని మునిసిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మందా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని గిరిప్రసాద్ భవనంలో కృష్ణ అధ్యక్షతన జరిగిన నగర సమితి సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలక సంస్థలో ఎవరికి వారే అన్న చందంగా ఉంటూ కార్మికుల వేతనాలు విడుదల చేయడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రెండు నెలలుగా వేతనాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమావేశంలో నర్సయ్య, వెంకన్న, బుచ్చయ్య, సురేష్, హుస్సేన్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

విత్తన బంతులతో అడవుల అభివృద్ధి

రఘునాథపాలెం: విత్తన బంతులతోనే అడవులు అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో ఏలూరి శ్రీనివాసరావు, తహసీల్దార్ తిరుమలాచారి, ఎస్ఐ గోపి అన్నారు. బుధవారం మండలపరిషత్, అటవీశాఖ, రెవెన్యూ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో మండలంలో ఎస్ఎన్ మూర్తి పాలిటెక్నిక్ కళాశాలలో శ్రీచైతన్య విద్యార్థులు విత్తన బంతులను తయారు చేశారు. 80వేల విత్తన బంతులను తయారు చేయనున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ


నోట్ పుస్తకాలతో విద్యార్థులు

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపుడి ప్రభుత్వ ఉనర్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం నగరానికి చెందిన అంకుర్ బుక్‌బ్యాంక్ నిర్వాహకులు నోట్ పుస్తకాలు అందించారు. బుక్‌బ్యాంక్ కన్వీనర్ టి.లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు పేద విద్యార్థులకు తమ వంతు సహాయం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేగ యల్లమ్మ, హెచ్ఎం విజయలక్ష్మి, బండారు రమేష్, మందడపు శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ నాయకుడు రమేష్, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

రైల్వే సమాచారం



మామిళ్లగూడెం: న్యూఢిల్లీ, కన్యాకుమారి, చెన్నై మార్గాలకు అనుసంధానంగా ఉన్న ఖమ్మం రైల్వేస్టేషన్ నుంచి ప్రతీరోజు సుమారు 120 రైళ్ల రాకపోకలు సాగిస్తున్నాయి. వాటి రాకపోకల వివరాలకు 08742- 224541 ఫోన్ నంబరు ద్వారా, ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.

ఖమ్మం నుంచి విజయవాడ వైపు(వీక్లీ)

రైలునెం	పేరు	నుంచి వరకు	సమయం
12778	కాకినాడ	సికింద్రాబాద్-కాకినాడ	00:08 (మంగళ, గురు, శని)
16863	మన్నారుగుడి	భగత్‌కోటి-చెన్నై	00:20(శని)
16360	ఎర్నాకుళం	పట్నా-ఎర్నాకుళం	00:35(గురు)
22632	అనురావత్	భగత్‌కోటి-చెన్నై	00:53(మంగళ)
17214	నర్సాపూర్	నాగర్‌సోల్-నర్సాపూర్	03:00(ఆది, మంగళ)
22351	పాటలీపుత్ర	పాటలీపుత్ర-యశ్వంత్‌పూర్	04:20 (ఆది)
12670	గంగాకావేరి	చాప్రా- చెన్నై	04:20(బుధ, శుక్ర)
18502	గాంధీధామ్	గాంధీధామ్-విశాఖ	04:31(మంగళ)
22664	జోధ్‌పూర్	జోధ్‌పూర్-చెన్నై	07:28(బుధ)
18112	టాటానగర్	యశ్వంత్‌పూర్-టాటానగర్	08:54(సోమ)
17205	షిర్డీ	షిర్డీ-కాకినాడ	13:05(సోమ, బుధ, శుక్ర)
17207	షిరీ	షిర్డీ -విజయవాడ	13:05(గురు)
18504	విశాఖ	షిర్డీ-విశాఖ	13:05(శని)
12511	రప్తీసాగర్	గోరఖ్‌పూర్-త్రివేండ్రం	13:35(సోమ, శుక్ర, శని)
22647	కోర్బా	కోర్బా-త్రివేండ్రం	13:35(ఆది, గురు)
12521	బరౌని	బరౌని-ఎర్నాకుళం	13:35(బుధ)
22646	అహల్యనగరి	ఇండోర్-త్రివేండ్రం	13:35(మంగళ)
77253	ప్యాసింజర్	మహబూబాద్-విజయవాడ	13:48(బుధ, శని)
16318	హిమసాగర్	జమ్ముతావి-కన్యాకుమారి	17:08
16094	లక్నో	లక్నో-చెన్నై	20:18(గురు, శుక్ర)
16032	అండమాన్	జమ్ముతావి-చెన్నై	20:18(ఆది, సోమ, గురు)
16688	నవయుగ	జమ్ముతావి-మంగుళూరు	20:18(శని)
12784	సికింద్రాబాద్	సికింద్రాబాద్-విశాఖ	21:44
12762	కరీంనగర్	కరీంనగర్-తిరుపతి	23:09(ఆది, గురువారం)

ఖమ్మం నుంచి వరంగల్ వైపు(వీక్లీ)

రైలునెం	పేరు	నుంచి వరకు	సమయం
22352	పాటలీపుత్ర	యశ్వంత్‌పూర్-పాటలీపుత్ర	00:20(మంగళ)
18501	గాంధీధామ్	విశాఖ-హైదరాబాద్	01:29(శుక్ర)
12669	గంగాకావేరి	చెన్నై-చాప్రా	01:43(మంగళ,ఆది)
12775	కాకినాడ	కాకినాడ-సికింద్రాబాద్	02:19(సోమ, బుధ,శుక్ర)
16864	భగత్‌కోటి	చెన్నై-భగత్‌కోటి	04:11(మంగళ)
22631	అనురత్	చెన్నై-డీకెన్	05:15(శుక్ర)
12761	కరీంనగర్	తిరుపతి-కరీంనగర్	06:08(గురు, ఆది)
22646	త్రివేండ్రం	త్రివేండ్రం,ఇండోర్	07:30(ఆదివారం)
12522	బరౌని	ఎర్నాకుళం-బరౌని	07:30(శని)
16326	అహల్యనగర్	త్రివేండ్రం-ఇండోర్	07:30(ఆదివారం)
12512	రప్తిసాగర్	త్రివేండ్రం-గోరఖ్‌పూర్	07:30 (సోమ, బుధ, గురు)
22648	కోర్బా	త్రివేండ్రం-కోర్బా	07:30(మంగళ, శుక్ర)
12512	రప్తీసాగర్	త్రివేండ్రం- గోరఖ్‌పూర్	07:30(సోమ,బుధ,గురు)
17206	కాకినాడషిర్డీ	కాకినాడ-షిర్డీ	11:40(సోమ, బుధ, శని)
17208	విజయవాడషిర్డీ	విజయవాడ-షిర్డీ	11:40(మంగళ)
77254	పెద్దపల్లిప్యాసింజర్	విజయవాడ-పెద్దపల్లి	12:00(మంగళ, శుక్ర)
17213	నర్సాపూర్	నర్సాపూర్-నాగర్‌సోల్	15:10 (సోమ, మంగళ, బుధ,గురు, శుక్ర)
16031	అండమాన్	చెన్నై-జమ్ముతావి	16:04(ఆది,బుధ, గురు)
16093	లక్నో	చెన్నై-లక్నో	16:04(మంగళ, శని)
18503	విశాఖ	విశాఖ-షిర్డీ	16:30(గురు)
18111	టాటానగర్	టాటానగర్-యశ్వంత్‌పూర్	16:54(శుక్ర)
16687	నవయుగ	మంగుళూరు-జమ్ముతావి	17:30(మంగళ)
16317	హిమసాగర్	కన్యాకుమారి-జమ్ముతావి	17:30(శని)
12125	జోద్‌పూర్	చెన్నై-జోద్‌పూర్	23:30(ప్రతిరోజు)

'బొమ్మ'లో ఘనంగా గ్రాడ్యుయేషన్‌డే

పట్టాలు అందుకున్న విద్యార్థులు ● 12 మంది టాపర్స్‌కు గోల్డ్ మెడళ్ల ప్రదానం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జేఎన్‌టీయూ హెచ్ ప్రొఫెసర్ ఈశ్వరప్రసాద్, విద్యార్థుల ఆనందం

ఎడ్యుకేషన్: నగరంలోని బొమ్మ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్‌లో బుధవారం గ్రాడ్యుయేషన్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కేరింతలతో కళాశాల ప్రాంగణం మార్మోగింది. 2016-17 విద్యాసంవత్సరంలో ఇంజనీరింగ్, ఎంబీఏ, ఫార్మసీ, ఎంటెక్, ఎం ఫార్మసీ కోర్సుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్‌టీయు హెచ్ సుల్తాన్‌పూర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కే. ఈశ్వరప్రసాద్ పాల్గొని మాట్లాడారు. తొలుత జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రాడ్యుయేషన్‌డే వంటి కార్యక్రమాలు విశ్వ విద్యాలయాల్లో మాత్రమే జరుగుతుంటాయని, కళాశాలలో కూడా నిర్వహించడం అభినందనీయమన్నారు. కోర్సుల్లోని విభాగాల వారీగా 12 మంది టాపర్స్‌కు గోల్డ్‌మెడల్స్ అందించారు. 160 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. బొమ్మ విద్యాసంస్థల ఛైర్మన్ బొమ్మా రాజేశ్వరరావు మాట్లాడుతూ కళాశాల స్థాపించి 11 సంవత్సరాలు పూర్తైందన్నారు. ఎంతోమంది విదేశాల్లో స్థిరపడ్డారన్నారు. బొమ్మ రాజేశ్వరరావు ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో టాపర్స్‌కు ప్రతీ ఏడాది స్వర్ణ పతకాలు అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ఛైర్మన్ బొమ్మ సత్యప్రసాద్, కార్యదర్శి ఉదారు శ్రీధర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజయ్య, చంద్రశేఖర్, మురళీకృష్ణ, రవి పాల్గొన్నారు.

సురభి న్యూరో ఆస్పత్రిలో ఐసీయూ ప్రారంభం


భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్

టౌన్: నగరంలోని వైరారోడ్డులో గల సురభి న్యూరో ఆసుపత్రిలో బుధవారం ఇంటెన్సివ్ కేర్ యూనిట్(ఐసీయూ)ను ప్రారంభించారు. ఇంటెన్సివ్ కేర్ యూనిట్ భవనాన్ని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌ను (ఐసీయూ) ఎమ్మెల్యే బాలసాని లక్ష్మీనారాయణ ప్రారంభించారు. వైద్యుల గదులను మేయర్ డాక్టర్ పాపాలాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ నగరం మెడికల్ హబ్‌గా మారుతోందన్నారు. సామాన్య ప్రజలకు సైతం ఐసీయూను అందుబాటులోకి తెచ్చినందుకు సురభి ఆస్పత్రి యజమాన్యాన్ని అభినందించారు. ఆస్పత్రి వైద్యులు డాక్టర్ డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫిట్స్, పక్షవాతం, దీర్ఘకాలిక నరాల వ్యాధులకు ఐసీయూ సౌకర్యంతోపాటు ప్రత్యేక ఆక్సిజన్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బత్తుల మురళీప్రసాద్, ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ పి. సంధ్యారాణి, డాక్టర్ శ్రీనివాసరావు, న్యూరో క్యూరో అధ్యక్షుడు డాక్టర్ రామారావు, వైద్యులు గౌతమ్, బి. వెంకటేశ్వరరావు, శివరామకృష్ణ, ఎంపీ క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ దయాకర్‌రెడ్డి, బీరెడ్డి నాగచంద్రారెడ్డి, కర్నాటి వీరభద్రం, పవన్, నవీన్, శ్రీనివాసరెడ్డి, సత్యం పాల్గొన్నారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

రకం	కిలో ధర
టమోటా	48
వంకాయ	34
బెండకాయ	26
పచ్చిమిర్చి	40
కాకరకాయ	30
బీరకాయ	22
సొరకాయ	20
దొండకాయ	20
పొట్లకాయ	24
దోసకాయ	30
చిక్కుడు	44
గోరుచిక్కుడు	40
క్యాబేజీ	20
ములక్కాయ(1)	3
ఆలుగడ్డ	14
చామగడ్డ	34
క్యారెట్	50
బీట్‌రూట్	34
ముల్లంగి	40
కంద	60
బీన్స్	54
క్యాప్సికం	50
బచ్చలకూర(1కట్ట)	3
పాలకూర(1కట్ట)	3
తోటకూర(1కట్ట)	2.5
గోంగూర(1కట్ట)	2
కొత్తిమీర(1కట్ట)	10
ఉల్లిగడ్డలు	20

- ఖమ్మం స్పోర్ట్స్

మంత్రి ఈటలను కలిసిన రజక సంఘంనాయకులు


మంత్రి ఈటలతో జిల్లా నాయకులు

మయూరిసెంటర్: రాష్ట్ర ప్రభుత్వం రజకుల సంక్షేమానికి రూ.250కోట్లు నిధులు కేటాయించడంతో రజక సంఘం జిల్లా నాయకులు మంగళవారం ఆర్థికశాఖమంత్రి ఈటల రాజేందర్, బీసీ శాఖ మంత్రి జోగురామన్నను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాదులోని రవీంద్రభారతిలో రజకులతో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వెళ్లిన జిల్లా రజక సంఘంనాయకులు మంత్రులను కలిశారు. ఈ సందర్భంగా రజకసంఘం జిల్లాఅధ్యక్షుడు పాగర్తి సుధాకర్, పాలేరు డివిజన్ ఉపాధ్యక్షుడు కుమ్మరికుంట్ల వీరభద్రం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రజకుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. భవిష్యత్‌లో రజకులకు ఎన్నో సంక్షేమథకాలు మంజూరుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అన్నారపు రాములు, కమ్మరపు బ్రహ్మయ్య, నర్సింహారావులు పాల్గొన్నారు.

దాడి ఘటనలో మహిళపై కేసు

కూసుమంచి: మండలంలోని తుమ్మలతండాలో ఇరు కుటుంబాల మధ్య జరిగిన ఘర్షణలో ఓమహిళపై కేసునమోదు చేశారు. ఓచిన్నారి ఆడుకుంటుండగా జరిగిన వివాదంలో తేజావత్ విజయ ఇంటిపక్కన ఉన్న బాణోతు ఇందిర, ఆమె అత్త అనసూర్యపై దాడి చేసి గాయపర్చింది. ఈమేరకు విజయపై కేసునమోదు చేశారు.

జాగృతి నియోజకవర్గ కన్వీనర్‌గా హరిత

నేలకొండపల్లి: జాగృతి పాలేరు నియోజకవర్గ కన్వీనర్‌గా జాల హరిత నియమితులయ్యారు. ఈమేరకు జాగృతి రాష్ట అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ప్రధాన కార్యదర్శి నవీనాచారి ఉత్తర్వులు జారీ చేశారు. నియోజకవర్గ కన్వీనర్‌గా ఎన్నికైన హరిత మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఉంచినందుకు కష్టపడి పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. లంగాణా జాగృతిని నియోజకవర్గంలో ఒక బలమైన శక్తిగా తయారుచేస్తానని హరిత తెలిపారు.



హరిత

సీసీ రోడ్డునిర్మాణ పనులు ప్రారంభం

కూసుమంచి: మండలంలోని లోక్యాతండాలో ఈజీఎస్ ద్వారా మంజూరయిన సీసీ రోడ్డు పనులను సర్పంచ్ పులుసు ఉమారాణి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లేష్ గ్రామపెద్దలు పాల్గొన్నారు.



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

108 ఆంబులెన్స్‌లో ప్రసవం

నేలకొండపల్లి: నొప్పులతో బాధపడుతున్న ముజ్జుగూడెంకు చెందిన మహిళను అంబులెన్సులో వైద్యశాలకు తరలిస్తుండగా, అంబులెన్సులోనే ప్రసవించింది. ముజ్జుగూడేనికి చెందిన బొడ్డు మౌనిక పురుటి నొప్పులతో బాధపడుతుండగా ప్రసవం కోసం అంబులెన్సులో నేలకొండపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా, 108 అంబులెన్సులోనే ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ, బిడ్డా క్షేమంగా ఉన్నటు, తదుపరి చికిత్స కోసం ప్రభుత్వ వైద్యశాలలో చేర్పినట్లు 108 సిబ్బంది ఇయంటి, ప్రణీత్ పైలట్ అజీముద్దీన్ తెలిపారు.



అదనపు కట్నం కోసం వేధింపులు

●పోలీసులను ఆశ్రయించిన వివాహిత ● భర్త సహా ఆరుగురుపై కేసు

కూసుమంచి: అదనపు కట్నం కోసం శారీరకంగా, మానసికంగా వేధిస్తు కొట్టి ఇంట్లో నుంచి వెళ్లగొట్టారని ఓ వివాహిత పోలీసులను ఆశ్రయించింది. పోలీసుల కధనం ప్రకారం జూలూరుపాడు మండలం భీమ్లా తండకు చెందిన సునితకు కూసుమంచి మండలం గోరీలపాడుతండా శివారు ఈరామాన్‌తండాకు చెందిన భూక్య కృష్ణతో 2014లో వివాహం జరిగింది. ఒక బాబు ఉండగా ప్రస్తుతం ఆమె గర్భవతి. వివాహ సమయంలో మాట్లాడుకున్న కట్నకానుకలు చెల్లించామని ఫిర్యాదు చేసింది. ఈక్రమంలో కొంతకాలంగా అదనపు కట్నం కోసం తన భర్త కృష్ణ తన తల్లితండ్రులతో కలిసి మద్యం సేవించి వచ్చి శారీరరకంగా, మానసికంగా వేధిస్తున్నాడని తెలిపింది. కొట్టి ఇంట్లో నుంచి వెళ్లగొట్టారని తెలిపింది. సునిత ఫిర్యాదు మేరకు భర్త కృష్ణ, అత్త, మామ, మరిది, తోటికోడలు, ఆడపడుచుపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

● జడ్పీచైర్‌పర్సన్ కవిత

తిరుమలాయపాలెం: తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని తల్లిపాలతో విశిష్టమైన ఔషధాలున్నాయని జడ్పీచైర్‌పర్సన్ గడిపల్లి కవిత అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం తిరుమలాయపాలెంలో స్త్రీశిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణులు, బాలింతులకు తల్లిపాల గురించి వివరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని, కోరారు. బిడ్డ పుట్టిన అరగంటలోపే ముర్రుపాలు తాగించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో పోషక పదర్థాలను తీసుకెళ్లాలన్నారు ఈకార్యక్రమంలో ఎంపీడీవో వెంకటపతిరాజు, సీడీపీవో ఉషారాణి ఎంపీటీసీ అనసూర్య, ఈవోఆర్‌డీ భవాని, కార్యదర్శి బాలాజీ, సూపర్‌వైజర్లు రత్నకుమారి, పద్మావతి, కార్యకర్తలు ఎం.గీత, మంగతాయమ్మ, జయమ్మ, రేణుక, కేతమ్మ, పద్మ, మల్సూరమ్మ పాల్గొన్నారు.

నేలకొండపల్లి: పిల్లలకు తల్లిపాలే శ్రేష్టమని, తల్లిపాలు అమృతంతో సమానమని ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన గర్భిణులు, అంగన్‌వాడీల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ప్రసవం అయిన మహిళలు పిల్లలకు ముర్రుపాలను పట్టించాలన్నారు. ముర్రుపాలు పుట్టిన శిశువుకు ఎంతో బలవర్ధకమన్నారు. సీడీపీవో ఉషారాణి, వైద్యాధికారి డాక్టర్ రాజేష్, ఏసీడీపీఓ కనకదుర్గ, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.





తిరుమలాయపాలెంలో మాట్లాడుతున్న జడ్పీచైర్‌పర్సన్ కవిత, నేలకొండపల్లిలో మాట్లాడుతున్న ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి

నిధులు, విధులపై సర్పంచ్‌లకు శిక్షణ



శిక్షణలో పాల్గొన్న కూసుమంచి మండల సర్పంచ్‌లు

కూసుమంచి: హైదరాబాద్‌లోని రాజేందర్‌నగర్‌లో టీఎస్‌ఐపాడ్‌లో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి మండలంలోని సర్పంచ్‌లు తరలివెళ్లారు. గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ సర్పంచ్‌లకు విధులు, నిధులపై అవగాహన కల్పించేందుకు మూడురోజులపాటు శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం సంకల్పించింది. ఈక్రమంలో మండలంలోని కొత్తూరు, నర్సింహులగూడెం, జీళ్లచెరువు, కోక్యాతండ, మల్లాయిగూడెం సర్పంచ్‌లు బాణోతు శ్రీనివాస్, వాంకుడోతు విజయ, కందుల ఎల్లమ్మ, తేజావత్ మోహన్, భూక్య నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా గ్రామాల్లో చేపట్టాల్సి అభివృద్ధి పనులు, వాటి ప్రణాలికలు పై మొదటిరోజున అవగాహన కల్పించినట్లు తెలిపారు.

గోళ్లపాడులో గుట్కాల పట్టివేత

ఖమ్మంరూరల్: మండలంలోని గోళ్లపాడు గ్రామంలో రాము లనే వ్యక్తి కిరణాషాపులో విక్రయిస్తున్న 50గుట్కాప్యాకెట్లను పట్టుకున్నట్టు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. పట్టుకున్న గుట్కాల విలువ సుమారు వెయ్యిరూపాయలు ఉంటుందని తెలిపారు.

కూసుమంచి సమాచారం

తహసీల్దార్	97013 46958
ఎంపీడీవో	94409 06916
సీఐ	94409 04879
ఎస్ఐ	94409 04884
ఎక్సైజ్ సీఐ	94409 02672
ఎంఈవో	94412 74719
ఏవో	88866 14227
ఏడీఈ ట్రాన్స్‌కో	94408 11530
ఏఈ ట్రాన్స్‌కో	94408 11544
ఏఈ పీఆర్	98492 54242
ఈవోపీఆర్‌డీ	94906 10820
డీఈ ఆర్‌డబ్ల్యూఎస్	98483 34435

ప్రభుత్వ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం

ఖమ్మంరూరల్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ఆర్థిక విధారాలకు వ్యతిరేకంగా ఆందోనలు, పోరాటాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరారవు కోరారు. బుధవారం మండలంలోని వరంగల్ క్రాస్‌రోడ్డులోని తమ్మినేని సుబ్బయ్యభవనంలో మండల కమిటీసభ్యులు, శాఖకార్యదర్శులు, ప్రజాసంఘాల బాద్యులతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పొన్నం మాట్లాడుతు ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలగాడితో ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీనిర్వహించే ఆందోళనలలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో నంద్రప్రసాద్, తుమ్మలశ్రీను, సంగయ్య, మోహన్‌రావు, వెంకయ్య, సత్యనారాయణ, కృష్ణ, రజిని వెంకటరెడ్డి, నాగేశ్వరావరు , నాగరాజు, సుదర్శనరెడ్డి, లింగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి పొన్నం

వ్యక్తిగతమరుగుదొడ్లు నిర్మించుకోవాలి

● ఎంపీడీవో విద్యాచందన

కూసుమంచి: గ్రామాల్లో ప్రతిఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ఎంపీడీవో విద్యాచందన తెలిపారు. బుధవారం మండలంలోని రాజుపేట, తాళ్లగడ్డ తండాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు ప్రారంభించారు. ప్రభుత్వం రు.12వేలు మంజూరు చేస్తుంన్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా హరితహారంలో భాగంగా ప్రతిఇంట్లో కనీసం పదిమొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ కందాళ సురేందర్‌రెడ్డి ఈజీఎస్ ఏపీఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి సమాచారం

తహసీల్దార్	97013 46961
ఎంపీడీవో	94409 06919
ఎస్ఐ	94409 04255
ఎక్సైజ్ సీఐ	94409 02672
ఏవో	88866 14221
ఎంఈవో	96403 16189
ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్	81422 29945
ఏఈ, పీఆర్	98484 80907
ఈవో పీఆర్‌డీ	99591 23364
ట్రాన్స్‌కో, ఏఈ	94408 11511
పశువైద్యాధికారి, రాజేశ్వరపురం	94418 96377
పశువైద్యాధికారి, చెర్వుమాధారం	99638 31898